RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



21 మార్చ్ 2025 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:249

# దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న మీ కల ఇవాళ నిజం కాబోతుంది

కొలువుల పండుగ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిల్డ్ నౌ అప్లికేషన్ ఆవిష్కరించారు.

రవీంద్ర భారతిలో పంచాయతీ రాజ్ & రూరల్ డెవలప్మెంట్, పురపాలక శాఖల్లో వివిధ పోస్టులకు ఎంపికైన 922 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హాజరైన మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఎం దాన కిషోర్, కమిషనర్ దాక్టర్ ఇలంబరితి, డీటీసీపీ దేవేందర్ రెడ్డి,ఉన్నతాధికారులు








**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ

దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న మీ కల ఇవాళ నిజం కాబోతుంది

ఇవాళ నియామక పత్రాలు అందుకోబోతున్న 922 మందికి, వారి కుటుంబ సభ్యులకు అభినందనలు

చిన్నదైనా, పెద్దదైనా మొదటి అవకాశం జీవిత కాలం గుర్తుంటుంది

ఇది మీ జీవితకాలం గుర్తుండిపోతుందని నేను భావిస్తున్నా

ఈ కారుణ్య నియామకాలు మీ హక్కు

మీ కుటుంబ సభ్యుల నుంచి వారసత్వంగా మీకు రావాల్సిన ఉద్యోగాలు ఇవి

గత పాలకులు పదేళ్లుగా ఈ నియామకాలను పట్టించుకోలేదంటే.. ఎంత నిర్లక్ష్యం వహించిందో ఆలోచించండి..

అలాంటి నిర్లక్ష్యం ప్రజా ప్రభుత్వంలో ఉండకూడదనే ఈ నియామకాలు పూర్తి చేస్తున్నాం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే జీవితాలు బాగుపడతాయని నిరుద్యోగ యువత పోరాడింది

రాష్ట్రం ఏర్పడినా తెలంగాణ కోసం అమరులైనవారి ఆశయాలు నెరవేరలేదు

మేం అధికారంలో రాగానే 57, 924 ప్రభుత్వ ఉద్యోగాలను ప్రజా ప్రభుత్వంలో భర్తీ చేశాం

కానీ తామే నోటిఫికేషన్లు వేశామని, మేం చేసింది ఏం లేదని కొందరు మాట్లాడుతున్నారు

పదేళ్లు పరీక్షలు నిర్వహించకపోతే నిరుద్యోగుల జీవితాలు ఆగమైన పరిస్థితి మీకు కనిపించలేదా?

పది నెలల్లో మేం చేసిన పని పదేళ్లలో మీరెందుకు చేయలేకపోయారు?

కేవలం పది నెలల్లో 57, 924 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిన రాష్ట్రం దేశంలో ఎక్కడా లేదు

గ్రూప్ 1, 2, 3 లలో 2వేల పైచిలుకు ఉద్యోగాలకు మరి కొన్ని రోజుల్లో నియామక పత్రాలు అందించబోతున్నాం

హైదరాబాద్ నగరంలో భవన నిర్మాణ అనుమతుల్లో అక్రమాలు అరికట్టేందుకే బిల్డ్ నౌ పోర్టల్ ను తీసుకొచ్చాం

ఎంతటివారైనా సరే ఆన్లైన్ లో అనుమతులు తీసుకోవాల్సిందే

ప్రజలకు పారదర్శక పరిపాలన అందించడమే మా ఉద్దేశం.. అదే

గుడ్ గవర్నెన్స్.. ఇది తెలంగాణ మోడల్

ప్రజలు మాపై కోపంగా ఉన్నారని కొందరు మాట్లాడుతున్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగ నియామకపత్రాలు అందిస్తున్నందుకు నాపై కోపంగా ఉన్నారా?

అదానీ, అంబానీలతో పోటీ పడేలా ఆడబిడ్డలకు సోలార్ ఉత్పత్తి చేసే అవకాశం కల్పించినందుకు నాపై కోపం ఉంటుందా?

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినందుకా?

పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నందుకా?

ఎందుకు మాపై కోపంగా ఉంటారు?

రేవంత్ రెడ్డికి పట్టు రాలేదని మాట్లాడుతున్నారు

మేం గడీలలో పెరగకపోవచ్చు కానీ నల్లమల అడవుల్లో పేదలను చూస్తూ పెరిగాం%ొ

అందుకే మాకు మానవత్వం ఉంది.. మీకు మానవత్వం లేదు

ముఖ్యమంత్రికి విజ్ఞత ఉండాలి

మేం విజ్ఞతను ప్రదర్శిస్తున్నాం

మిస్ వరల్డ్ పోటీలపై కూడా కొందరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు

పర్యాటక రంగానికి ఇది ఒక అద్భుతమైన అవకాశం

వివిధ దేశాల నుంచి వచ్చే ప్రతినిధులు తెలంగాణలో ప్రసిద్ధి చెందిన పర్యాటక ప్రాంతాలను సందర్శించబోతున్నారు

72 వ మిస్ యూనివర్స్ పోటీలతో ప్రపంచం తెలంగాణ వైపు చూడబోతుంది

భవిష్యత్ లో వందల కోట్ల ఆదాయం రాబోతుంది.

పట్టుదలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పం మాది

## మంత్రులకు పాలాభిషేకం

– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

– వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 20, ( ప్రజాబలం )** అందోల్ నియోజకవర్గం లోని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు, నియోజకవర్గంలోని వివిధ మండల గ్రామాల ప్రజలు, ఎస్సీ వర్గీకరణ బిల్లు, బీసీలకు రిజర్వేషన్ 42% ఆమోదించినందుకు, నియోజకవర్గంలోని, పుల్కల్, వట్టిపల్లి, మునిపల్లి చౌరస్తా, అల్లాదుర్గ్, టేక్మాల్, ఇలా వివిధ మండలాల గ్రామాల ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహ , చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ సంతోషాన్ని వెల్లుబుచ్చారు, వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడానికి అహర్నిశలు కృషిచేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహకు,కృతజ్ఞతలు తెలిపారు, ఇందులో భాగంగానే పుల్కల్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద పుల్కల్ మండల పార్టీ అధ్యక్షుడు దుర్గారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దుర్గారెడ్డి తో పాటు, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, బోయిన శ్రీనివాస్, గోవర్ధన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్, ( ఎన్ ఎస్ యు ఐ ) మండల అధ్యక్షుడు ఇమ్రాన్, నాయకులు గణపతి, రామకృష్ణారెడ్డి, జహీద్, సాయిలు, దుర్గయ్య, బాలయ్య,మాణిక్యం, యాదగిరి, లక్ష్మణ్,శ్రీనివాస్ రెడ్డి,అమీన్, ఫక్రుద్దీన్, అంజయ్య, సత్తార్ పటేల్, తదితరులు పాల్గొన్నారు...

## అంబర్పేట్ ఎమ్మార్వో మీరాబాయి ని కలిసి వినతి పత్రం ఇచ్చిన శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్.





**అంబర్ పేట్ ప్రజాబలం ప్రతినిధి మార్చి 20:** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని యువ వికాసం పథకాన్ని ప్రారంభించారు. దీనికి క్యాస్ట్ సర్టిఫికెట్ మరియు ఇన్కమ్ సర్టిఫికెట్లు జత చేయాల్సి ఉంది అందుకుగాను ఎవరైతే ఈ యువ వికాసం పథకాన్ని గురించి ఇన్కమ్ మరియు క్యాస్ట్ సర్టిఫికెట్లను కోరుతూ అప్లై చేస్తారో వారికి ఒకరోజు సమయంలో వాటిని సాంక్షన్ చేయాల్సిందిగా కోరుతూ అంబర్పేట్ ఎమ్మారో మీరాబాయిని కలిసి వినతి పత్రాన్ని టిపిసిసి సెక్రటరీ శంభుల శ్రీకాంత్ గౌడ్ లతో కలిసి అందించిన బాగ్ అంబర్పేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్. ఎమ్మార్వో మీరాబాయి వెంటనే స్పందించి ఎవరైతే ఆన్లైన్ లో అప్లై చేస్తారో వారు ఆ ఫైల్ ని తనకి స్వయంగా ఇస్తే ఒక్కరోజు సమయంలో సాంక్షన్ చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ముందుగా ఎమ్మార్వో మీరాబాయి కి ధన్యవాదాలు తెలియజేశారు. నిరుద్యోగ యువత కు ఈ యొక్క యువవికాసం పథకంలో 50 వేల నుండి 4 లక్షల వరకు లోన్ ఇవ్వడం జరుగుతుంది. దీనిలో 60 శాతం నుండి 80 శాతం వరకు ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది కాబట్టి ఈ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగపరచుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. దీనిలో ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ వర్గాలు అప్లై చేసుకునే వీలుంది సామాన్య ప్రజలు కూడా అభివృద్ధి చెందాలని లక్ష్యంతో ముందుకు సాగుతుంది మా కాంగ్రెస్ ప్రభుత్వం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజ్ కిరణ్ మహేందర్ అనిల్ శ్యామ్ శివ తదితరులు పాల్గొన్నారు



# ప్రజాబలం

## 21 మార్చ్ 2025 శుక్రవారం


## పెట్టుబడిదారీ వ్యవస్థకు ట్రంప్ చికిత్స!

ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్ష పదవి చేపట్టాక, అమెరికా నాయకత్వంలో నడుస్తున్న ప్రపంచ పెట్టుబడిదారీ విధానం మొత్తంగా వ్యవస్థీకృత మార్పులకు లోనవుతోంది. దీనికి చోదకశక్తి అంతర్గతంగానే పని చేస్తోంది. గతంలో రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు 'మహా మాంద్యం' ఏర్పడినప్పుడు 'న్యూ డీల్'ను ప్రకటించారు. 1970 దశకంలో ద్రవ్యోల్బణం అదుపు తప్పినప్పుడు నయా ఉదారవాద విధానాలను ప్రకటించారు. ఇప్పుడు మళ్ళీ పెట్టుబడిదారీ వ్యవస్థ మరో తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. దానికి స్పందనగా ట్రంప్ నాయకత్వంలో ఈ మార్పులు జరుగుతున్నాయి. ఆర్థిక రంగంలో ట్రంప్ ప్రభుత్వం ప్రధానంగా ప్రవేశ పెడుతున్న మార్పులు అయిదు విధాలుగా ఉన్నాయి. వాటిలో మొదటిది: అధిక దిగుమతి సుంకాలను విధించడం. బైటకు తరలిపోయిన పరిశ్రమలను తిరిగి అమెరికాకు రప్పించడానికి, తద్వారా అక్కడ ఉత్పత్తిని, ఉపాధి అవకాశాలను పెంచడానికి ఈ సుంకాల పెంపు చేపట్టినట్టు చెప్పి సమర్థించుకుంటున్నారు. దేశ భద్రతకు సైతం ఈ విధానం అవసరం అంటూ చెప్తున్నారు. అయితే, ఈ విషయంలో లోతుగా, ముందుచూపుతో వ్యవహరిస్తున్నట్టు తోచదు. ఈ విధానం అమలు విషయంలో ఊగిసలాటలు కూడా కనిపిస్తున్నాయి. చౌకగా కార్మికుల శ్రమను కొల్లగొట్టగల దేశాలకు తరలిపోయిన సరుకుల ఉత్పత్తి పరిశ్రమలు ఏ మేరకు వెనక్కి వస్తాయన్నది ప్రశ్నార్థకమే. కెనడా, మెక్సికో దేశాలపై 25 శాతం దిగుమతి సుంకం విధించారు. తర్వాత వెనక్కి తగ్గారు. కొంత జాగు తర్వాత తిరిగి సుంకం విధించారు. చైనాపై విధించే సుంకాలను పెంచారు. కార్లు, ఇతర వాహనాలు, స్టీల్, అల్యూమినియం తదితర ఉత్పత్తుల మీద కూడా సుంకాలను ప్రకటించారు. దానికి ప్రతిస్పందనగా అమెరికాతో వాణిజ్యం నడిపే దేశాలు కూడా అమెరికా దిగుమతులపై సుంకాలను ప్రకటిస్తున్నాయి.

రెండవ మార్పు: బడా పెట్టుబడిదారులు అమెరికన్ రాజ్య వ్యవస్థను స్వాధీనం చేసుకోవడం. ఇంతవరకూ సెక్యూరిటీస్ ఎక్స్చేంజ్ కమిషన్, ఫెడరల్ ట్రేడ్ కమిషన్ వంటి నియంత్రణ సంస్థలు స్వతంత్ర సంస్థలుగా ఉన్నాయి. గతంలో ఎస్ఇసి క్రిప్టో కరెన్సీ లావాదేవీలకు పగ్గాలు వేయడానికి ప్రయత్నించింది. అమెజాన్, మెటా వంటి గుత్త సోషల్ మీడియా ప్లాట్‌ఫాం సంస్థలను అదుపు చేయడానికి ఎఫ్‌టిసి ప్రయత్నించింది. ఇప్పుడు ఈ స్వతంత్ర సంస్థలను అమెరికన్ అధ్యక్షుడి శ్వేతసౌధానికి జవాబుదారీగా వ్యవహరించేలా వాటి ప్రతిపత్తిని మార్చివేశారు. బడా పెట్టుబడులు యథేచ్ఛగా దోచుకోడానికి అవకాశం కల్పించారు. ఇప్పుడు అమెరికా లోని అగ్రశ్రేణి బడా వ్యాపారవేత్తలందరూ ట్రంప్ వెనుక మోహరించి వున్నారు. ట్రంప్ కు చెందిన విధాన రూపకల్పన వేదికలలో సైతం వారు ప్రవేశించారు. వారందరిలోకీ చెప్పుకోదగ్గవాడు ఎలన్ మస్క్. ఎక్స్ అనే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌కు, టెస్లా అనే వాహన తయారీ సంస్థకు అతడు అధిపతి. ఇప్పుడు ఎలన్ మస్క్ నేతృత్వంలో ప్రభుత్వ సామర్థ్యాన్ని పెంచే ఒక శాఖను ఏర్పరిచాడు ట్రంప్. అదే డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ. దీనికి 50 బిలియన్ల డాలర్లు కేటాయించాడు. ప్రభుత్వానికి చెందిన ఏ విభాగమైనా ఈ డిఒజిఇ కి జవాబుదారీగా ఉండాలని ఆదేశించారు. మూడవ మార్పు: అమెరికాతో వాణిజ్య పరంగా, దౌత్య పరంగా సంబంధాలు నెరపే దేశాల నుండి తమకు కావలసిన వ్యూహాత్మకమైన భూభాగాలను, సహజ వనరులను, ఇతర సదుపాయాలను ట్రంప్ డిమాండ్ చేస్తున్నాడు. గ్రీన్‌లాండ్, పనామా కాలువ, గాజా భూభాగం తనకే స్వంతం అని ప్రకటించాడు. అదే సమయంలో ఆ యా మిత్ర దేశాలకు అందిస్తూ వచ్చిన ఆర్థిక, సైనిక సహాయాలకు కోత పెడుతున్నాడు. నాలుగవది: ఉక్రెయిన్‌లో గాని, గ్రీన్‌లాండ్‌లో గాని, ఇతర దేశాలలో గాని ఉన్న కీలకమైన ఖనిజాలను తమకు కేటాయించాలని బెదిరిస్తున్నాడు. తర్వాత అవసరమైతే బలప్రయోగానికి కూడా వెనుకాడేలా లేడు. ఐదవది: ప్రపంచ రాజకీయాలన్నీ అమెరికా చుట్టూ మాత్రమే తిరిగేలా చేయడానికి రష్యాతో మళ్ళీ సత్సంబంధాలను నెలకొల్పుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. యూరప్ దేశాలతో సంబంధాలలో కూడా మార్పులు చేస్తున్నాడు. రష్యాతో సంబంధాలు మెరుగుపడితే ఆ దేశంలో లభించే ముడిసరుకులను అమెరికా పొందగలుగుతుంది. అమెరికాతో యూరప్ దేశాలు వ్యాపార సంబంధాలను కొనసాగిస్తాయి కాని వాటి రక్షణ బాధ్యత నుండి అమెరికా వైదొలగుతుంది. ట్రంప్‌ను పెద్ద మెజారిటీతో గెలిపించిన శ్వేత కార్మికులకు ఏదో ఒరగబోతోందన్న అభిప్రాయాన్ని కలిగించడం. అమెరికాకు మళ్ళీ పరిశ్రమలు తిరిగి వచ్చేస్తే వాటిలో తమకు ఉపాధి లభిస్తుందన్న ఆశలు వారిలో కలిగించడం. ముఖ్యంగా అత్యంత సంపన్నుల ప్రయోజనాల కన్నా ట్రంప్ తమ ప్రయోజనాలను కాపాడేందుకే అధిక ప్రాధాన్యతనిస్తున్నాడన్న భ్రమలు వారిలో కలిగించడం ఒక లక్ష్యం. బలహీనపడుతున్న అమెరికన్ ఆధిపత్యాన్ని తిరిగి బలంగా నెలకొల్పాలన్నది మరో లక్ష్యం. 1970 దశకం తర్వాత అమలు చేసిన నయా ఉదారవాద విధానాలు ద్రవ్య పెట్టుబడిపై నియంత్రణలను ఎత్తివేశాయి. రుణాల మీద ఆధారపడిన ఆర్థిక వృద్ధి వైపు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో ప్రభుత్వం పాత్ర మారిపోయింది. అట్టడుగు తరగతుల సంక్షేమం కోసం నిలబడి, అందుకోసం సంపన్నులను నియంత్రించే విధానాలకు బదులు దానికి రివర్స్‌గా దిగువ తరగతుల నుండి సంపదను కొల్లగొట్టి సంపన్నుల వద్ద సంపద మరింతగా కేంద్రీకరించబడేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. అయితే ఈ విధంగా సంపదను నిరవధికంగా కేంద్రీకరించడం అనేది ఎంతోకాలం పాటు కొనసాగించడం అసాధ్యం. ఈ విషయాన్ని 2008లో బద్దలైన సంక్షోభం తేటతెల్లం చేసింది. 1960 దశకం నుండి రెండు దశాబ్దాలపాటు పెట్టుబడిదారీ విధానానికి 'స్వర్ణయుగం' నడిచింది. ఆర్థిక వృద్ధి, కనీస స్థాయిలో ద్రవ్యోల్బణం, ఎక్కువ మోతాదులో ఉపాధి కల్పన, సంక్షేమ రాజ్యం అన్నీ ఆ కాలంలో సాధ్యపడ్డాయి. కాని నయా ఉదారవాద విధానాల అమలు ఫలితంగా అవన్నీ అదృశ్యమయ్యాయి. అందుచేత పెట్టుబడిదారీ దోపిడీ విధానాలను సమర్థించుకోవడం రాజకీయంగా పాత పద్ధతులలో సాధ్యపడడం లేదు.

'అమెరికాను మళ్ళీ గొప్ప దేశంగా చేద్దాం' (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్) అని ట్రంప్ ఇచ్చిన నినాదం అతగాడి వెనుక ఉన్న అమెరికన్ పెట్టుబడిదారుల కోసమే. తక్కిన వారందరినీ, తన మిత్ర దేశాలతో సహా బలిచేసి, అమెరికాను మాత్రమే అగ్రస్థానంలో నిలపాలన్నదే ఆ నినాదం లక్ష్యం. అందుకోసమే ట్రంప్, అతని సహచరులు అమెరికన్ రాజ్య వ్యవస్థను చేజిక్కించుకుని అతి కొద్దిగా ఉన్న 'సూపర్ రిచ్'కి మరింత సంపదను కట్టబెట్టే పనిలో ఉన్నారు. తక్కిన ప్రపంచం నుండి వనరులను చేజిక్కించుకుని తద్వారా అతి కొద్దిమంది సూపర్ రిచ్ వద్ద సంపదలను మరింతగా కేంద్రీకరించి, ఈ క్రమంలో అమెరికాలో ఉన్న కార్మిక వర్గానికి కొంత వరకూ విదిలిస్తే సరిపోతుందన్న దృష్టితో వాళ్ళు ఉన్నారు. ఈ పరిస్థితి సామ్రాజ్యవాద దేశాల మధ్య నెలకొన్న సంబంధాలలో మార్పుకు దారితీస్తోంది. గతంలో రెండు సార్లు ప్రపంచయుద్ధాలకు దారి తీసిన విధంగా సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాలు ఈ సారి పరిణమించకపోవచ్చు. ఆ సామ్రాజ్యవాద దేశాలలో ఒక ఆధిపత్య దేశం తన స్వార్థం కోసం తక్కిన సామ్రాజ్యవాద మిత్రులను సైతం తొక్కిపెట్టడానికి తయారౌతోంది. అందుకోసం తన మాజీ శత్రువులతో సైతం చేతులు కలిపేందుకు సిద్ధపడుతోంది. తక్కిన ప్రపంచాన్ని మొత్తంగా తన వలసగా మార్చుకుని తద్వారా తన దేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థను కాపాడుకోవచ్చునని అమెరికన్ పాలకవర్గం భావిస్తున్నట్టు ఉంది. కాని ఇది ఒక వికృతమైన ప్రయత్నంగా తయారై విఫలం కాక తప్పదు. ఒక దురహంకారి నాయకత్వంలో అమెరికన్ శత కోటీశ్వరుల గుంపు సాగించే దోపిడీ ఎల్లకాలమూ కొనసాగిపోతుందనే భ్రమలో ఉన్నారు. కాని ఈ భ్రమ పటాపంచలు కాక తప్పదు.

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను జాప్యం లేకుండా చూడాలి
### జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత




**జగిత్యాల్, ప్రజాబలం ప్రతినిధి** ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను జాప్యం లేకుండా త్వరగా పరిష్కరించి, బాధితులకు సత్వర న్యాయం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కేంద్రంలోని ఐడివోసి లోజిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లెవెల్ విజిలెన్స్ అండ్ మానిటరింట్ కమిటి మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను జాప్యము లేకుండా త్వరగా పరిష్కరించి, బాధితులకు సత్వర న్యాయం అందించాలనిజిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసుల నమోదు, ఆయా కేసుల పరిష్కారానికి అధికారులు తీసుకున్నచర్యలు, బాధితులకు అందించవలసిన లబ్ది పై కమిటీ సభ్యులతో చర్చించారు. ముఖ్యంగా జిల్లాలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులు వివిధ స్థాయిలలో పెండింగ్లో ఉన్నాయని వాటి పరిష్కారానికి అధికారులుప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రతి సంవత్సరం అట్రాసిటి కేసులు పెరుగుతున్నాయని, ఇట్టి కేసులపై అవగాహన సదస్సులు నిర్వహించిన చో కొంతవరకు కేసులు పెరగకుండా కట్టడి చేయవచ్చని తెలిపారు.కమిటి సభ్యులు ఎస్సీ,ఎస్టీ లకు సంబందించిన భూములను వేరే ఇతర కులాలకు చెందినవారు కబ్జాచేయకుండా చూడాలని, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులను త్వరితరంగా పరిష్కంచాలని కోరారు. ప్రతినెల జరిగే పౌర హక్కుల దినోత్సవంలో సంబంధిత ఆర్డీవో, తహశీల్దారు,ఎస్సై, మండల స్థాయి అధికారులు తప్పకుండ హాజరు కావాలని సూచించారు.ఈ సమావేశంలో ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి కె.రాజ్ కుమార్, జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్,జగిత్యాల,కోరుట్ల,మెట్ పల్లి ఆర్డీవోలు మధుసూదన్,జీవాకర్, శ్రీనివాస్, జగిత్యాల,మెట్ పల్లి డీఎస్పీ రఘు చందర్, రాములు, జడ్పీ సీఈవో,డీఆర్డీవో, కలెక్టరేట్ ఏవో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కమిటి సభ్యులు, పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో ఆనంద దినోత్సవం.



**జగిత్యాల ప్రజాబలం ప్రతినిధి** తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆనంద దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు 70 వ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు.అనంతరం సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ మనిషి జీవిత పరమార్థం ఆనందంగా జీవించడమేనన్నారు.సీనియర్ సిటీజేన్లు నిన్నటి గురించి చింతించడం ,రేపటి గురించి ఆలోచించడం మానివేసి నేటిని ఆస్వాదించడమే ఆనందానికి అసలైన మార్గమని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,పెన్షనర్ల జిల్లా సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,సీనియర్ సిటీజేన్స్ జిల్లా కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,కార్యదర్శి దుబ్బేశం,మెట్ పల్లి కోశాధికారి వి.ప్రభాకర్ రావు,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, మహిళా నేతలు రాధ,జలజ,నాయకులు సత్యనారాయణ,దేవేందర్ రావు,నారాయణ,మారుతీ రావు,సామ సత్యమ్ రావు, గడ్డమీది మారుతి,తదితరులు పాల్గొన్నారు.

## ఆవు లేని ఇల్లు ప్రియమైన వారు లేని ఇల్లు లాంటిది
## గోప్రేమికురాలు ,ప్రచారక్ శ్రద్ధే గోపాల్ సరస్వతీజీ



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి మార్చి 20** ఆవు లేని ఇల్లు ప్రియమైన వారు లేని ఇల్లు లాంటిదని గోప్రేమికురాలు ,ప్రచారక్ శ్రద్ధే గోపాల్ సరస్వతీజీ అన్నారు. మన జీవితంలో పవిత్రమైన గోవు యొక్క ఔచిత్యాన్ని గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆమె నడుము కట్టుకొని తన ప్రచారాన్ని సాగిస్తున్నారు. ఈ సందర్భంగా సరస్వతీజీ మాట్లాడుతూ బ్రిటీషర్లు భారతదేశంపై దండెత్తడానికి ముందు భారతదేశం 80 కోట్ల ఆవుల సంతతి కి నిలయంగా ఉండేది, ఇప్పుడు వాటి జనాభా 9 కోట్లకు తగ్గిందన్నారు. ఇప్పుడు ప్రతి భారతీయుడు గోవులను కసాయిల నుండి రక్షించబడటమే కాకుండా వాటి జనాభా కూడా పెరుగేటట్లు చూడాలి, అని సాధ్వి అన్నారు.ధ్యాన్ ఫౌండేషన్ భారతదేశం అంతటా 47 గోశాలలను నిర్వహిస్తోంది మరియు 70,000 ఆవులకు ఆశ్రయం కల్పిస్తోంది. సరిహద్దు ట్రాఫికింగ్ నుండి ఆవులను రక్షించడానికి ఇది సరిహద్దు భద్రతా దళంతో కలిసి పనిచేస్తుంది. ఆవు విశ్వవ్యాప్త మాత అని, భారతదేశం యొక్క అత్యంత పవిత్రమైన జంతువు అని, ఆవు యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తూ భారతదేశం అంతటా పర్యటిస్తున్న గౌ ప్రేమి మరియు ప్రచారక్‌గా మారిన ఎయా ఔత్సాహికురాలు శ్రద్ధే గోపాల్ సరస్వతిజీ దీదీజీ చెప్పారు.గౌ మాత గురించిన మన ప్రాచీన గ్రంథాల నుండి అరుదైన వాస్తవాల సేకరణ, ఐదు రోజుల ఆధ్యాత్మిక చర్చ మరియు కథల కథనం, గౌ కృపా కథకు అనే కార్యక్రమానికి సంబంధించి ఆమె నగరంలో ఉంది. మన గ్రంథాల ద్వారా మరియు వాటి నుండి రుజువులు మరియు సాక్ష్యాలతో కూడిన ఎక్కువ విషయాలను మీరు బహుశా ఎన్నడూ వినలేదు. వీటిని 'గౌ కథలు'గా చెబుతారు. ఆమె హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్ (సంకీర్తన్ భవన్), రోడ్ నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్‌లో ఈ విషయం పై ఐదురోజుల పాటు ప్రవచనాలు నిర్వహిస్తున్నారు . మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన 29 ఏళ్ల సాధ్వి ఆధ్యాత్మిక మరియు స్వచ్ఛంద స్వచ్ఛంద సంస్థ అయిన ధ్యాన్ ఫౌండేషన్ (ఆఈ) ఆహ్వానం మేరకు ఐదు రోజుల పర్యటన కోసం నగరానికి తన తొలి పర్యటనకు వచ్చింది. శంషాబాద్‌లోని గోలూరు రోడ్డులోని పెద్దషాపూర్‌లోని ధ్యాన్ ఫౌండేషన్‌లో గత ఐదేళ్లుగా ధ్యాన్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న గౌశాలను ఆమె సందర్శించారు, ఇది 3000+ రక్షించబడిన, వదిలివేయబడిన, అనారోగ్యంతో ఉన్న గాల్వనైజ్‌లకు నిలయం.

## శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమం లో వైభవం గా అధ్యాత్మిక ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు

**బాసర ప్రజాబలం ప్రతినిధి మార్చి 20** ;శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపములో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము( కోటి పార్థివలింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము ) మాసోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమములు, అధ్యాత్మిక ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవం గా జరిగినవి. ముందుగా దీపారాధన,కలశస్థాపన, పుణ్యాహవచనము ,లక్ష్మీ గణపతి, వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య, కోటి పార్థివ లింగ సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకము , కుంకుమార్చన ,గణపతి, నవగ్రహ ,రుద్ర ,సరస్వతి హోమములు, భూదాన సంకల్ప పూజ, మరియు అన్నదానము ఘనంగా జరిగింది..సాంస్కృతిక కార్యక్రమములో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందిన , 1 సంభాషణ సంస్కృత మాస పత్రిక సంపాదకులు, సంస్కృత ఉపన్యాసకులు డా రాజేంద్ర ప్రసాద్ కు ఉత్తమ ఆధ్యాత్మిక సేవ పురస్కారం మరియు నాట్య గురువులు హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ కృష్ణవేణి కళా నిలయం అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు , నాట్య గురువులు కాంచన, శ్రీ నాట్యం డ్యాన్స్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు నాట్య గురువులు విజయలక్ష్మి లకు ఉత్తమ సాంస్కృ తిక నాట్య సేవా పురస్కారము శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీనిర్మల సంధ్య అంబికానాథ శర్మ దంపతులు అందజేసినారు. ఉత్తమ ఆధ్యాత్మిక భక్తి సేవ పురస్కార గ్రహీత డా రాజేంద్ర ప్రసాద్ సభలో మాట్లాడుతూ బాసర సరస్వతి క్షేత్రము లో ఈ పురస్కారం తీసుకోవడము ఆనందము గా మరియు గర్వము గా ఉన్నదని మరియు బాసర సరస్వతి దేవాలయం సన్నిధి లో వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రతి నెల మాసోత్సవము భాగము గా పూజ కార్యక్రమములు, సంగీత, సాహిత్య,నృత్య, ధార్మిక , ఆధ్యా త్మిక కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని ప్రశంసించారు. ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథ శర్మ సభలో మాట్లాడుతూ ఏప్రిల్ 20 వతేదీ న బాసర సరస్వతి క్షేత్రము లో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్ర మ మాసోత్సవం సందర్భమూ గా భరత నాట్య, కూచిపుడి నాట్య ప్రదర్శనలు నిర్వహించనున్నా మని ఆసక్తి గల నాట్య గురువులు 9948332032 ఈ నెల 25 లోపు సంప్రదించి మీ సంస్థ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. నాట్య గురువుల శిష్యులు చేసిన నాట్యము చూపురులను ఆకుట్టుకుంది. మరియు బొల్లాప్రగడ శశిశర్మ అష్టావధానం నిర్వహించారు .నిర్మల్ పట్టణ వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారవేత్త నూకల దయాకర్ మాధవి దంపతులు, నిజమాబాద్ పట్టణ వాసులు వ్యాపార వేత్త దొంతుల చంద్రశేఖర్, ధనలక్ష్మి దంపతులు కోమటి కొండాపురం వాస్తువులు పల్లికొండ శ్రీనివాస్ స్వప్న దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

ఏలూరు మత్తు పదార్థాల నివారణే లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు.

గురువారం ఏలూరు కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో నార్కోటిక్ కో-ఆర్డినేషన్ సమావేశంలో ఎస్పీ కెపిఎస్ కిషోర్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధికారి కె. రత్నప్రసాద్ తో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పాల్గొన్నారు. డ్రగ్స్ నివారణ, సహాయం కొరకు టోల్ ఫ్రీ నెం..1972 విస్తృత ప్రచారానికి సంబంధించి ప్రచురించిన స్టిక్కర్లను, కరపత్రాలను, ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గంజాయి నిర్మూలనకు వచ్చే విద్యా సంవత్సరం నాటికి యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్(ఈగిల్ క్లబ్బులు) అన్ని విద్యా సంస్థల్లో ఏర్పాటు చేయాలన్నారు. ఒక ఉపాధ్యాయుని కో-ఆర్డినేటర్ గా , మంచి ఉత్సాహం చూపే పిల్లలను క్లబ్ సభ్యులుగా నియమించాలని సూచించారు. ప్రతి విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలన్నారు. డ్రగ్స్ నివారణ, ఫిర్యాదులు చేసేందుకు మరియు సహాయం కొరకు నెం..1972 టోల్ ఫ్రీ నెంబరుకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. డివిజన్, మండల స్థాయిలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు నిర్వహించే కార్యక్రమాల వివరాలను సంబంధిత ఆర్డిఓ, తహశీల్దార్లు సమాచారం అందించాలన్నారు. సమావేశంలో డి-అడిక్షన్, నిషాముక్తి భారత్ అభియాన్, డి-అడిక్షన్ సెంటర్ల నిర్వహణలపై కూడా సమీక్షించారు.

జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్ మాట్లాడుతూ విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసే ఈగిల్ క్లబ్బుల అన్నింటికి కలిపి వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలకు సమీపంలో ఉండే బడ్డీల్లో సిగిరెట్లు, తదితరాల అమ్మకాలను గుర్తించిన, మద్యం సేవించి పబ్లిక్ ప్రదేశాల్లో ప్రజా భద్రతకు భంగం కలిగిస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు. ప్రజా భద్రతను దృష్టిలో పెట్టుకుని పాఠశాలకు 100 మీటర్ల పరిధిలో ఏవైనా మద్యం దుకాణాలు ఉంటే సమాచారం అందించాలన్నారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లాలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణపై విద్యా సంస్థలతోపాటు పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మాదకద్రవ్య దుర్వినియోగ బాధితులకు చట్టపరమైన సేవలు, మాదకద్రవ్య ముప్పు నిర్మూలనకు సంబంధించి త్వరలో ముసాయిదా వెలువడనున్నదని తెలిపారు.

సమావేశంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనరు బి. శ్రీలత, డిఎఫ్ఓ శుభమ్, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనరు కె.వి.ఎన్. ప్రభుకుమార్, జిల్లా మద్య నిషేద అబార్కి అధికారి ఎ. ఆవులయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పాండురంగారావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్, జెడ్పి సిఇఓ భీమేశ్వరరావు, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, డిఐఇవో ప్రభాకరరావు, ఆర్ఐఓ యోహాన్, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ అధికారి రామ్ కుమార్, కమిటీ సభ్యులు మల్లిపూడి కనకదుర్గాదేవి పాల్గొన్నారు.

# కళారూపాలు అంతరించిపోతున్నాయా!

సినిమాలు, టి.వి.లు లేని రోజుల్లో వృత్తికళాకారుల ప్రదర్శనలకు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. అలిసిపోయిన పల్లె ప్రజలకు జానపదుల ప్రదర్శనలు సేదతీర్చేవి. గ్రామాల్లో జానపద కళాకారులు వివిధ రకాలైన ప్రదర్శనలు ఇచ్చేవారు. ముందు తరాలవి శ్రమైక జీవన విధానం. కష్టజీవులే ఎక్కువ మంది. రోజంతా కాయకష్టం చేసి ఇళ్లకు చేరిన వారి అలసట తీర్చి వారికి సాంత్వన చేకూర్చే కళా రూపాలే జనపదాలు. అలాంటి వాటిలో తోలు బొమ్మలాట ప్రధానమైనది. తోలు బొమ్మలాట ఒక జానపద కళారూపం. తాను స్వయంగా అనుకరించలేని జానపదుడు కావ్యాల్లోనూ, పురాణాల్లోను వర్ణింపబడిన పాత్రల ఆహార్య విశేషాలను స్వయంగా సృష్టించుకున్నాడు. తన భాషతో ఆ మూగ చిత్రాలకు ప్రాణం పోశాడు. రకరకాల విన్యాసాలను వాటి చేత చేయించాడు. తాను స్వయంగా వెనుకనుండి ఈ పాత్రలను కదిలించాడు. కదులుతున్న ఆ జీవంలేని బొమ్మలతో జీవ నిబద్ధమైన ఒక దృశ్యాన్ని ప్రదర్శించడంలోనే జానపదుడి కళాత్మకత దాగి ఉంది. సుసంపన్నమైన హిందూ ఇతిహాసాలను తెర మీదకి తెచ్చిన ఒక గొప్ప ప్రక్రియ తోలు బొమ్మలాట. ఒక సామూహిక సంగీత, నాట్య ప్రదర్శన కళారూపమైన తోలు బొమ్మలాట, జానపదుని మొదటి రంగస్థల ప్రదర్శన కళారూపాన్ని గుర్తించవచ్చు. పూర్వం రాజాస్థానాల లోని పండితులు తమ ప్రభువులను సంతోష పెట్టడానికి బొమ్మలను తయారు చేసి మానవులుగా నటింపచేస్తే సృజనాత్మకంగా ఉంటుందని భావించి తోలు బొమ్మలను తయారుచేసి, తెల్లటి పంచెను తెరగా అమర్చి, దానిపైన దీపం కాంతిలో బొమ్మల నీడలను పడేటట్లు చేసి బొమ్మలాటను ప్రదర్శించేవారు. ఈ విధంగా తోలు బొమ్మలాట పుట్టిందని, ఈ ఆట పండితుల చేత మెరుగులు దిద్దుకున్నదని, చెప్పడానికి అమర కోశం లోని శ్లోకాలను నిదర్శనంగా పేర్కొనవచ్చు. మహా భారతంలో తోలు బొమ్మలాట ప్రస్తావన ఉంది. భగవద్గీతలో సత్త్వ, తమో, రజోగుణాలు మూడు దారాలని, అవి పరమాత్ముని చేత మానవ జీవన గమనంలో లాగబడు తుంటాయని చెప్పబడింది. మానవుడు బొమ్మ అయితే అతనికున్న సూత్రాలు ఈ మూడు గుణాలు. ఆడించేవాడు జగన్నాటక సూత్రధారి అన్న అర్థంలో ఉన్న ఈ భాగం తోలు బొమ్మలాటలకు సంబంధించిన ప్రస్తావన. భారతీయ జానపద ప్రదర్శన కళల్లో అతి ప్రాచీనమైన దృశ్యరూపకానికి చెందినది తోలు బొమ్మలాట. క్రీ.పూ 3 వ శతాబ్దం నాటికే తెలుగు దేశంలో తోలు బొమ్మలాట ప్రచారంలో ఉన్నట్లు తెలుస్తోంది. చరిత్రకారుల ప్రకారం తోలు బొమ్మలు క్రీ.పూ 2500 సం.నకు పూర్వం, పురాతన నాగరికత అయిన హరప్పా, మొహంజోదారో కొన్ని వేల కిలోమీటర్ల వరకూ వ్యాపించినట్లు చెపుతారు. క్రీ.పూ 3 వ శతాబ్దానికి చెందిన అశోకుని శిలాశాసనాల్లో జంబూ ద్వీపానికి బొమ్మలాట ప్రదర్శన రంగంగా ఆపాదించారు. పతంజలి మహాభాష్యంలో తన కాలపు వినోద సాధనాలను వివరిస్తూ మూడు ప్రధానమైన వాహికలను వివరిస్తూ వాటిలో బొమ్మలాట ఒక ప్రధనమైన వాహిక అని వివరించారు. తేరి గాథ అను బౌద్ధ గ్రంథంలో బొమ్మలాటకు సంబంధించిన ప్రస్తావన ఉంది. వాత్స్యాయనుని కామసూత్రాల్లో బొమ్మలలోని రకాలు, బొమ్మలాటల్లోని తేడాలు చర్చింప బడినాయి. కన్యలను ఆకర్షించడానికి బొమ్మలాటల ప్రదర్శన అవసరమని వాత్స్యాయనుని వివరణ. నాటకానికి, తరువాత పరోక్షంగా తోలుబొమ్మలాట సినిమాకు మూలమైంది. కదలికలోని ఆనందం కనుక్కున్న మనిషి ఆలోచనలో నుండి పుట్టిందే బొమ్మలాట. స్థిరత్వం నుండి చలనం వైపుకు పయనించడంలో భాగంగా ప్రాచీన మానవుడు బొమ్మలాటను సృష్టించుకున్నాడు. కథ చెప్పడం మొదలైన తరువాత ఆ కథలోని పాత్రలు తెరమీద కనిపిస్తే, నటిస్తే చూడాలన్న జనపదుడి తపనలో నుండి బొమ్మలాట పుట్టింది. బొమ్మలతో ఆడుకోవడం అతి ప్రాచీన కళ. కొయ్యబొమ్మ లాటలు, కట్టెబొమ్మ లాటలు, తొడుగు బొమ్మలాటలు, తళ్ళబొమ్మ లాటలు, బుట్టబొమ్మ లాటలు, తోలుబొమ్మ లాటలు అని బొమ్మలాటలు అనేకము ఉన్నాయి. రంగస్థలంపై పొడవాటి గుంజలపై తెల్లటి వస్త్రాన్ని లేదా పంచెను ముందు భాగంలో గట్టిగా లాగి కడతారు. తెర భూమి నుండి నిలువుగా ఉండకుండా కొంచెం ఏటవాలుగా కడతారు. ఈ విధంగా కట్టడం వల్ల బొమ్మలను ఆడించే టప్పుడు బొమ్మలకు కాళ్ళు అడ్డుతగలకుండా ఉంటుంది. తోలు బొమ్మల ప్రతిబింబాలు సరిగ్గా తెరపైపడడానికి తెరలోపలి నుండి పూర్వం కాగడాలు ఉపయోగించేవారు. విద్యుత్ సౌకర్యం అభివృద్ధి చెందిన తర్వాత ఎక్కువ కాంతిని ఇచ్చే విద్యుత్ బల్బులను వాడుతున్నారు. ప్రదర్శన సంబంధమైన కదలికలకు అనుగుణంగా ప్రధాన గాయకుడు పాడుతూ వుంటే, మిగిలిన వారు వంతలుగా పాడుతారు. వంతల్లో స్త్రీలు ప్రధానంగా ఉంటారు. రాగంతీయడం, ముక్తాయింపు, సంభాషణ ధోరణిలో స్త్రీగొంతు ముఖ్యపాత్ర వహిస్తుంది. స్త్రీ పాత్రలకు స్త్రీలే పాడతారు. తోలు బొమ్మలాటలో సామాజిక స్థితిగతులకు దర్పణంగా నిలిపి, పాత్రల ద్వారా సమాజంలో ఉండే దురాచారాలను, మూఢ నమ్మకాలను ఎండగడతారు.ఇందులో సామెతలు, లోకోక్తులు, పొడుపు కథలు, నీతికథలు మొదలైనవి చోటు చేసుకుంటాయి. అదేవిధంగా అభినయాలకు స్వభావానుగుణంగా తేల్చడానికి వాద్యానికి సంబంధించి హార్మోనియం, తాళాలు, తొక్కుడుబిళ్ల, మద్దెల, డప్పు, గజ్జెలు వంటివి ప్రధాన భూమికను నిర్వహిస్తాయి. తోలు బొమ్మల ప్రదర్శనలో రామాయణం, భారతం లకు సంబంధించిన కథా వస్తువులు ఉంటాయి. లంకా దహనం, సతీసులోచన, యయాతి, అంగద రాయబారం, మైరావణ వధ, విరాటపర్వం, పద్మవ్యూహం, ఉత్తర గోగ్రహణం వంటి కథలతో తోలుబొమ్మలను ప్రదర్శిస్తారు. తోలుబొమ్మలు ఆంధ్ర రాష్ట్రంలో ప్రాచీన ఓడరేవులైన కళింగపట్నం, భీమునిపట్నం, కోరంగి, మచిలీపట్నం, వాడరేవు, కొత్తపట్నాల నుంచి విదేశాలకు భారతీయులతో పాటు వెళ్ళాయి. పర్షియా, టర్కీల మీదుగా గ్రీసు దేశంలో ప్రవేశించిన తోలుబొమ్మలు, గ్రీసులో నూతన రూపం సంతరించుకుని ఉత్తరాఫ్రికా లోని ముస్లిం దేశాలకు, 17వ శతాబ్దంలో ఇటలీకి, అక్కడినుండి ఫ్రాన్స్ లోని వెర్సయిల్స్, పారిస్, పేలేరాయల్ నగరాలకు వ్యాపించాయి. తోలు బొమ్మలు కాలానుగుణంగా ఆయాదేశాల్లో భిన్నరూపాలు ధరించినప్పటికీ, భారతదేశం వీటికి మాతృక అని చెపుతారు. తోలుబొమ్మల ఆటలు క్రమేపీ కనుమరుగు కాక తప్పని స్థితి నెలకొంది. తోలు బొమ్మల కళారూపం అంతరించిపోవడానికి గల కారణం నాటకాల ప్రభావం ఉధృతంగా ఉండడం, పద్యనాటకాల ప్రాధాన్యత పెరగడం, నాటకాలలో శాస్త్రీయతకు, సాంకేతిక పరిజ్ఞానానికి ఉన్నతస్థానం లభించడం, సినిమాలు ప్రజలను సమ్మోహితులను చేయడం, తెరపై ప్రేక్షకులకు కావలసినవి అందించడం, అదేవిధంగా ఇంట్లోనే జనరంజకం అన్న నేపథ్యంలో విస్తృతంగా ఛానల్స్ వచ్చి ప్రపంచ తీరు తెన్నులను మార్చడం వంటి ఎన్నో కారణాలు తోలుబొమ్మలు లాంటి కళారూపాల మనుగడకు సవాలుగా నిలిచాయి. ఇలాంటి విషమ పరిస్థితుల్లో, మన ప్రాచీన కళారూపాల ఆనవాళ్ళు అని చెప్పడానికి వాటిని బ్రతికించుకోవలసిన అవసరం ఎంతైనా అవసరం.

# ఎవరికీ పట్టని అటవీ సంరక్షణ!

ప్రపంచ అటవీ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 21 న నిర్వహించబడుతుంది. 2012 లో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ప్రకటించినప్పటి నుండి, ప్రపంచ దేశాలు అన్ని రకాల చెట్లు అడవుల ప్రాముఖ్యతపై అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. 2012, నవంబరు 28న యునెస్కో వారిచే తీర్మానించబడిన ప్రపంచ అటవీ దినోత్సవం, 2013 మార్చి 21న తొలిసారిగా నిర్వహించ బడింది. మానవుల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక మరియు పర్యావరణ అభివృద్ధికి అడవులు ఎంతో అవసరమని తెల్పడం ప్రపంచ అటవీ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. ప్రస్తుత, ముందు తరాల వారికి అడవుల ప్రాముఖ్యత, ప్రయోజనాలను తెలియ జేయడం కోసం ఈ దినోత్సవం రోజున వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు. మానవాళి మనుగడకు అడవులు సోపానాలు. మన జీవావరణ సంపదలు. ఇవి అనేక జీవరాసులకు ఆవాసాలు. పర్యావరణ సమతుల్యానికి పట్టు కొమ్మలు. నదీనదాలకు వర్షాధారాలు. అడవులు మూలికా ఔషధాలకు నిలయాలు. జీవకోటికి ప్రాణ వాయువును అందించడం లోనూ, భూమి కోతను నివారించి భూసారాన్ని పరిరక్షించడం లోనూ ఇవి కీలకపాత్ర పోషిస్తాయి. అందుకే వృక్షో రక్షిత రక్షితః అన్నారు. వృక్షాలను మనం రక్షిస్తే, అవి మనల్ని రక్షిస్తాయి. అడవులలో పలు రకాలు ఉన్నాయి... రిజర్వ్ అడవులు: ఇవి ప్రభుత్వం పరిరక్షణలో వుంటాయి. మానవుల, పశువుల సంచారానికి మరియు కలప కొరకు చెట్లను నరకడం ఈ అడవులలో నిషేధం. భారత దేశంలో ఈ అడవులు 40.1 మిలియన్ హెక్టార్లు అనగా 53% వరకు విస్తరించి వున్నాయి. రక్షిత అడవులు: ఇవి ప్రభుత్వం పరిరక్షణలో వున్నప్పటికీ మానవులు, పశువులు సంచారానికి అనుమతి వుంది. అయితే ఈ అడవులకు ఎటువంటి నష్టాన్ని కలుగ చేయకూడదు. భారత దేశంలో ఈ అడవులు 21.5 మిలియన్ హెక్టార్లు అనగా 29% వరకు విస్తరించి వున్నాయి. కేటాయించని అడవులు: ఇవి చెట్లు నరకడానికి, మరియు పశు వుల సంచారానికి ఎటువంటి నియమ నిర్బంధాలు లేవు. భారత దేశంలో ఈ అడవులు 13.1 మిలియన్ హెక్టార్లు అనగా 18% మేరకు విస్తరించి వున్నాయి. అడవులు ప్రపంచంలో 4.057 మిలియన్ హెక్టార్ల భూభాగంలో విస్తరించి వున్నాయి. ప్రపంచ అటవీ విస్తీర్ణత లో భారత దేశంలో అటవీ విస్తీర్ణత 1.85% వుంది. అంటే 2% కూడా లేదు. తలసరి అటవీ విస్తీర్ణత 0.05 హెక్టార్లు మాత్రమే వుంది. 2003 ఇండియన్ సెట్ ఫారెస్టు రిపోర్టు ప్రకారం 69.79 మిలియన్ హెక్టార్ల అడవులు భారత దేశ భూభాగంలో విస్తరించి వున్నాయి. ఇది దేశ భౌగోళిక విస్తరణలో 21.23%గా వుంది. ఈ నివేదిక 2013 ప్రకారం అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 34.572 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అడవులు విస్తరించి ఉన్నాయి. రాష్ట్ర భూభాగంలో 22.64% కలిగి వున్నాయి. దేశ అటవీ విస్తీర్ణత ప్రకారం ఆంధ్ర రాష్ట్రం 9వ స్థానాన్ని కలిగి వుంది. ఇక తెలంగాణ రాష్ట్రంలో 29.242 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అడవులు విస్తరించి ఉండేవి. రాష్ట్ర భూభాగంలో 25.46% మేరకు విస్తరించి ఉండేవి. కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఖమ్మం జిల్లాలోని 327 ముంపు గ్రామాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపడం వల్ల రాష్ట్ర అడవుల విస్తీర్ణం 26,903.70 చ.కి.మీ.కు తగ్గింది.

ఇది రాష్ట్ర వైశాల్యంలో 23.99 శాతం. దేశ అటవీ విస్తీర్ణతలో 4.22% వరకు విస్తరించి, తెలంగాణ 12వ స్థానాన్ని కలిగి వుంది. ఈ సర్వే ప్రకారం భారత దేశంలో అడవులు ఎక్కువగా వున్న రాష్ట్రలలో మధ్య ప్రదేశ్ మ్నొదటి స్థానాన్ని రెండవ స్థానాన్ని అరుణాచల ప్రదేశ్ మూడవ స్థానాన్ని ఛత్తీస్ గడ్ రాష్ట్రాలు వరుస స్థానాల్లో వున్నాయి. అత్యధిక అడవులు కలిగిన కేంద్ర పాలిత ప్రాంతాల్లో మ్నొదటి స్థానంలో నికోబార్ రెండవ స్థానంలో దాద్రా నగర్ హవేలి వున్నాయి. భారత దేశంలో అత్యధిక శాతం అడవులు కలిగిన రాష్ట్రాలు మిజోరం మ్నొదటి స్థానంలో అరుణాచల ప్రదేశ్ రెండవ స్థానంలో వున్నాయి. దేశంలో అత్య అల్ప శాతం అడవులు కలిగిన రాష్ట్రలు వరుసగా హర్యానా మ్నొదటి స్థానంలో పంజాబ్ రెండో స్థానంలో బీహార్ మూడో స్థానంలో వున్నాయి. అత్యఅల్ప శాతం అడవులు కలిగిన కేంద్ర పాలిత ప్రాంతాలు వరుసగా పుదుచ్చేరి మ్నొదటి స్థానంలో ఢిల్లీ రెండవ స్థానంలో వున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఏటా లక్షా డబ్బై వేల ఎకరాల అడవులు అంతరిస్తున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. చెట్లును నరికివేసి వాటి నుంచి వచ్చే కలపను ఇంధనంగా వాడటం, పశువుల పచ్చిక బయళ్ళగా మార్చడం, వంట చెరకు, గృహ నిర్మాణాలు, గృహోపకరణాలకు ఉపయోగించడం, పెరుగుతున్న ప్రపంచ జనాభా అవసరాలను తీర్చడానికి జనావాసాలుగా మార్చడం వంటి చర్యలను అటవీ నిర్మూలనకు కారణాలు. అలాగే అడవుల్లో సంభవిస్తున్న అగ్ని ప్రమాదాలతో విలువైన జాతుల అటవీ సంపదకు నష్టం వాటిల్లుతోంది. భారీ వృక్షాలు, అడవి జంతువులతో పాటు ఆయుర్వేద గుణాలున్న విలువైన మూలికా వృక్షాలు, మొక్కలకు చేటు కలుగుతోంది. సమస్త జీవకోటికి ప్రత్యక్షంగా, పరోక్షంగా అడవులే ఆధారం. అయితే, ప్రస్తుతం అంతరించి పోతున్న అడవులు జీవ వైవిధ్యానికి గొడ్డలి పెట్టుగా మారాయి. ఒకవైపు అక్రమార్కుల చేతిలో పడి అడవులు చిక్కిపోతుంటే, మరోవైపు మానవ తప్పిదాలు అటవీ సంపదకు చేటు చేస్తున్నాయి.

వేసవిలో ఏటా అగ్ని ప్రమాదాలకు వృక్ష సంపద ఆహుతవుతోంది. పెరుగుతున్న జనాభా తమ అవసరాలకు మించి అడవులను నరికివేస్తున్న వైనం. దీంతో ఉష్ణోగ్రతలు పెరిగి జల, వాయు కాలుష్యాలు అధికమై సమస్త జీవరాసుల మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదముంది. అటవీ నిర్మూలన జరిగిన ప్రదేశాల్లో భూమి కోతకు గురవుతుంది. బంజరు భూమిగా రూపాంతరం చెందుతుంది. వైల్డ్ లైఫ్ యాక్ట్ ప్రకారం భూభాగంలో 33 శాతం అడవులు ఉండాలి. ప్రస్తుతం 24.12 శాతం మాత్రమే ఉన్నాయి. ఇది చాలా విచారించదగ్గ విషయం. అంతరించి పోతున్న వాటిని కాపాడు కోవలసిన బాధ్యత అందరిపైనా ఉంది. అడవుల రక్షణ బాధ్యత అందరిది.

# కళాప్రపూర్ణుడు నటరాజ రామకృష్ణ

నాట్యాన్నే జీవిత సర్వస్వంగా చేసుకొని కళకే అంకితమై, బ్రహ్మచారిగానే ఉండిపోయి, ఆరు దశాబ్దాలుగా కళామతల్లికి విశేష సేవలందించి, ప్రాచీన సాంప్రదాయ నాట్య కళా రీతులను దశదిశలా వ్యాపింప జేసిన కళాదిగ్గజం రామకృష్ణ. కాకతీయుల కాలంలో కనుమరుగయిన తెలంగాణ నృత్య విశేషం 'పేరిణి' శివతాండవ నృత్యాన్ని పునరుజ్జీవింప చేసి, అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చిన నాట్యగురువు ఆయన. తెలుగు వారి ప్రాచీన నాట్యకళా రీతులకు తిరిగి జీవంపోసి... ఆరు దశాబ్దాలుగా నాట్య కళా రీతులను దేశ విదేశాలలో ప్రదర్శింప చేసిన మహా నాట్యాచార్యుడు, భరత కళాప్రపూర్ణ, పద్మశ్రీ డాక్టర్ నటరాజ రామకృష్ణ. నటరాజ రామకృష్ణ ఇండోనేషియా లోని బాలి ద్వీపంలో భారత్ నుంచి వెళ్ళిన కుటుంబంలో మార్చి 21, 1923న జన్మించారు. చిన్న వయస్సు లోనే తల్లి మరణించగా, ఆ తర్వాత కుటుంబం భారతదేశానికి తిరిగి వచ్చింది. చిన్నవయస్సు నుంచే రామకృష్ణ సాంప్రదాయ నృత్యాలపై మక్కువ చూపించారు. ఆయన తనలోని కళాతృష్ణ అన్వేషణలో మీనాక్షి సుందరం పిళ్ళై, వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి, శ్రీమతి నాయుడుపేట రాజమ్మ, పెండెల సత్యభామ లాంటి మహామహులైన ఉద్దండ కళా గురువులను కలుసుకొని వారి నుండి ఎన్నో నాట్యరీతుల్ని నేర్చుకున్నారు. కాకతీయుల కాలం నాటి నృత్యం పేరిణి శివ తాండవంను రామకృష్ణ వెలుగు లోకి తెచ్చారు. నవ జనార్ధన పారిజాతం అనే నాట్య ప్రక్రియను సృష్టించారు. ఆంధ్రనాట్యం, పేరిణి నృత్యాల పురోగతికై 'నటరాజ రామకృష్ణ ఆంధ్రనాట్యం' సంస్థను నెలకొల్పారు. హైదరాబాదు లోని తారామతి, ప్రేమావతి మందిరాలను బాగు చేయించారు. భరతనాట్యం, కూచిపూడి లాంటి భారతీయ నృత్య సంప్రదాయాలను ఆకళింపు చేసుకొని తెలుగువారి సంస్కృతికి దర్పణమైన ఆంధ్ర నాట్యాన్ని పునరుద్ధరించి ప్రపంచ వ్యాప్తంగా బహుళ ప్రచారం చేసిన కళాకారుడిగా రామకృష్ణ పేరుపొందారు. దేవదాసీల నృత్య రీతులను నటరాజ రామకృష్ణ ఆంధ్రనాట్యం పేరుతో సుస్థితం చేశారు. 15 సం.ల వయస్సులోనే నాట్యగ్రంథాలు వ్రాయడం మొదలుపెట్టి మొత్తం 41 గ్రంథాలు పూర్తిచేశారు. ప్రధానంగా 10వ శతాబ్దంలోని కాకతీయ సామ్రాజ్య కాలంలో, మగవారు నాట్యం చేసే పేరిణి శివతాండవ నృత్యాన్ని పునర్జీవింప చేసి, ఎందరికో శిక్షణ ఇచ్చి, ప్రాచీన నాట్య కళను తిరిగి వందలాది ప్రదర్శనలు ఇప్పించి నాట్య కళకు ఎనలేని సేవలు అందించిన కళాతపస్వి రామకృష్ణ. వేంకటేశ్వర కల్యాణం, కుమార సంభవం, మేఘ సందేశం వంటి నాట్య ప్రదర్శనలు ఆయనకు ఎంతో పేరు తెచ్చాయి. ఉజ్జయినిలో ప్రదర్శింప బడిన కుమార సంభవానికి స్వర్ణకలశం లభించింది. నటరాజ రామకృష్ణ వ్రాసిన 40కి పైగా పుస్తకాలలో ఆరింటికి భారత ప్రభుత్వ పురస్కారం లభించింది. వాటిలో దాక్షిణాత్యుల నాట్యకళాచరిత్ర, ఆంధ్రులు %-% నాట్యకళారీతులు వంటివి ప్రసిద్ధ గ్రంథాలు. దక్షిణ భారత నృత్య రీతుల, నర్తన బాల, డ్యాన్సింగ్ బెల్స్ పుస్తకాలకు కేంద్ర, రాష్ట్ర పురస్కారాలు కూడా లభించాయి. డ్యాన్సింగ్ బెల్స్ ఇంగ్లీష్ రచన స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆయన సమ్మతితో అంకితమివ్వటం మధురమైన స్మృతిగా రామకృష్ణ భావించేవారు. 1979లో భారతకళా సవ్యసాచి బిరుదు పశ్చిమ గోదావరి జిల్లా కళాకారుల సంఘం ద్వారా పొందారు. కళాప్రపూర్ణ బిరుదు 1981లో ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి, కళాసరస్వతి బిరుదు 1982లో హైదరాబాదులోని కళావేదిక ద్వారా ఇవ్వబడ్డాయి. దక్షిణ భారతపు ఉత్తమ నాట్యాచార్యుడుగా 1984లో కేంద్ర సంగీత నాటక అకాడమీ ద్వారా ఇవ్వబడింది. 1986 లో ఎల్.వి.ఆర్. ట్రస్ట్, మద్రాసు నుండి %-% పేరిణీ శివతాండవంపై పరిశోధనకుగాను ఉత్తమ పరిశోధకునిగా పురస్కారం అందుకున్నారు. 1980 శ్రీశైలం దేవస్థానం తరపున ఆస్థాన నాట్యాచార్యునిగా ఉన్నారు. అలాగే 1980 సంవత్సరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన ఆస్థాన నాట్యాచార్యునిగా వ్యవహరించారు. 1985 లో ఆంధ్రప్రదేశ్ కళాప్రేమికులు ఆయనకు స్వర్ణకిరీటాన్ని బహూకరించారు. 1991లో శ్రీ రాజాలక్ష్మీ పురస్కారం,95లో రాజీవ్‌గాంధీ ఫౌండేషన్ అవార్డ్ మరియు భారత ప్రభుత్వంచే పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. 1999లో కళాసాగర్ అవార్డ్ అందుకున్నారు. 2000 సంవత్సరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం తరపున విశిష్ట పురస్కారం అందుకున్నారు. నాట్య కళకు అంతర్జాతీయఖ్యాతి తెచ్చిపెట్టిన రామకృష్ణ. జూన్ 7, 2011న హైదరాబాదులో మరణించారు.

## ఊపిరితిత్తులు హరిత వనాలు

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.6 బిలియన్ల గిరిజనులు తమ ఆహారం, ఆవాసం, శక్తి, ఔషధాలు, ఆదాయ వనరులు, జీవన భృతులకు అడ్మిషన్లు మాత ఒడిన జీవితాలను గడుపుతున్నారు. దాదాపు 80 శాతం జీవవైవిధ్య పరిరక్షణ అడవులతోనే సుసాధ్యం అవుతున్నది. అడవులతో మానవాళికి కలప, వంట చెరుకు, పేపర్, ఫర్నీచర్, ఔషధాలు, జిగురు, ఆహారం, పూలు/పండ్లు/కాయలు/మొగ్గలు, శుద్ధ జలం, పశుగ్రాసం, పీచు పదార్థాలు, నూనెలు లాంటి అనేక ఉత్పత్తులు ఉచితంగా, సమృద్ధిగా అందుబాటులో ఉంటున్నాయి. అడవుల పరోక్ష ప్రయోజనాల్లో వానలు కురవడం, భూతాపం అదుపులో ఉండడం, కరువు నివారణ, జీవవైవిధ్యం సంరక్షించబడడం, నేల నాణ్యత పెరగడం, నేల కోత అరికట్టబడడం, వరదలను అదుపు చేయడం, గాలి శుద్ధి చేయబడడం, కార్బన్‌ను తొలగించడం, వాతావరణ సానుకూల మార్పులు జరగడం లాంటి పలు అంశాలు ఉన్నాయి. స్వార్థపూరిత, అనాలోచిత, అజ్ఞాన మానవ ప్రమేయాలతో అడవుల విస్తీర్ణం క్రమంగా తరుగుతోంది. ప్రతి ఏట దాదాపు 13 హెక్టార్ల అడవులు కోతకు గురి అవుతున్నాయి.

భూగోళంపై దాదాపు 30 శాతం అటవీ విస్తీర్ణం ఉండాలి. పోడు సాగు, కలప స్మగ్లింగ్ లాంటివి కూడా అటవీ విస్తీర్ణం తగ్గడానికి కారణం అవుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. నేటికి దాదాపు సగానికి పైగా అడవులను ప్రపంచం కోల్పోవడంతో నేడు విపరీతమైన ప్రతికూల వాతావరణ మార్పులను చవిచూస్తున్నాం. భూమాత ఊపిరితిత్తులు, కార్బన్ శోషణ కేంద్రాలుగా అమూల్య సేవలను అందిస్తున్న అడవుల పరిరక్షణ ఉద్యమాలకు ఊపిరి పోయడానికి ఐరాస ప్రతి ఏట 21 మార్చిన "అంతర్జాతీయ అడవుల దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఫారెస్ట్స్)"ని పాటించారని 2013లో నిర్ణయం తీసుకోవడం జరిగింది. 2025 అంతర్జాతీయ అడవుల దినోత్సవ ఇతివృత్తంగా "అడవులు - ఆహారం (ఫారెస్ట్స్ అండ్ ఫుడ్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. అడవుల నరికివేత ఫలితంగా క్రూర జంతువులు, కోతులు, పులులు, ఏనుగులు, ఎలుగుబంట్లు లాంటివని మానవ ఆవాసాల్లో సంచరించడం అపారమైన పంట ప్రాణ నష్టాలు చేయడం చూస్తున్నాం. అడవుల సంరక్షణకు ప్రతి ఏట మొక్కలు నాటడం, నరికి అడవులకు అనేక రెట్లు వనాలు పెంచడం, కార్చిచ్చులను అదుపు చేయడం, అటవీ సంరక్షణ చట్టాలకు పదును పెట్టడం, మానవ ఆవాసాల్లో హరిత వనాలు పెంచడం, పోడు వ్యవసాయాన్ని తగ్గించడం, వన్య ప్రాణులను కాపాడడం, అడవులను పర్యాటక స్థలాలుగా మార్చడం, అటవీ ఉత్పత్తులను పెంచుకోవడం, పేపర్/కలప వినియోగాలను తగ్గించడం లాంటి చర్యలు దోహదపడతాయి. మనిషి లేకుండా అడవులు ఉండగలవని, అడవులు లేకుండా మానవ (సకల జీలవకోటి) జీవితాలు అసాధ్యమని తెలుసుకోవాలి. అడవులు మనం పీల్చే గాలి ప్రసాదమని, హరిత క్షేత్రాలు మన జీవితాలతో విడదీయరాని బంధాన్ని వెనవేసుకున్నాయని తెలుసుకొని అడవులను రక్షించుకుందాం, మొక్కలను నాటి పోషించుకుందాం, పచ్చని కాపురాల తోరణాలతో సంతోషంగా జీవితాలను గడుపుదాం.

## వీధి వ్యాపారులకు ప్రత్యేక స్థలం ,మిర్యాలగూడ ఎమ్మెల్యే చొరవ

మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ కింద వృధాగా ఉన్న స్థలాన్ని వీధి వ్యాపారులకు కేటాయించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి. సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ , డి.ఎస్.పి రాజశేఖర్ రాజు లతో కలిసి అయన స్థల పరిశీలన చేసారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవు. హౌసింగ్ బోర్డ్ నుండి హనుమాన్ పేట ఫ్లైఓవర్ వరకు ముఖ్యంగా సాగర్ రోడ్లో విపరీతమైన ట్రాఫిక్ పెరిగినందువలన వీధి వ్యాపారులతోపుడు బండ్లతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయక తప్పడం లేదని అన్నారు.

తోపుడుబండ్ల వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ఫ్లైఓవర్ కింద అన్ని సౌకర్యాలతో ప్రత్యన్న ఏర్పాట్లు చేసేందుకు నిశ్చయించాం. కొన్ని ఖానాలలో డీసీఎంలు, బొలెరోలు, జెసిబి లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నాం మిర్యాలగూడ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా ప్రభుత్వ నిర్ణయానికి సహకరించాలని కోరుతున్నాం . ప్రతి అంశాన్ని రాద్ధాంతం చేయడమే పనిగా ప్రతిపక్షాలు ఉండటం శోచనీయం . విపరీతంగా పెరిగిన పట్టణ ప్రజల సౌకర్యం కోసం విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేయాలని తాను అసెంబ్లీలో ప్రస్తావించగా, దానిని తప్పుడు ప్రచారం చేయటం ప్రతిపక్ష పార్టీల విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. మిర్యాలగూడ అభివృద్ధి కోసం తమ అనుభవంతో ఎలాంటి సలహాలు ఇచ్చిన పాటించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

# బెజవాడలో సేవ్ బీసెంట్ రోడ్...

విజయవాడ, మార్చి 20, విజయవాడలో ప్రధాన వాణిజ్య ప్రాంతమైన బీసెంట్ రోడ్డులో అనధికారిక వ్యాపారాలు రాజకీయ నాయకులకు కాసులు పండిస్తున్నాయి. మునిసిపల్ రోడ్డును హాకర్లకు అద్దెలకిస్తూ ప్రతి నెల లక్షలు పోగేసుకుంటున్నారు. ఈ దందా శృతి మించడంతో వ్యాపారులు సేవ్ బీసెంట్ రోడ్డు కాంపెయిన్ ప్రారంభించారు.విజయవాడ బీసెంట్ రోడ్డులో వ్యాపారులు ప్రారంభించిన సేవ్ బీసెంట్ రోడ్డు ఉద్యమం చర్చనీయాంశంగా మారింది. పేదల ఉపాధి మాటున సాగుతున్న దందాను తెరపైకి తెచ్చింది. దశాబ్దాలుగా సాగుతున్న వ్యవస్థీకృత దందాను బయటపెట్టింది. సొంత భవనాల్లో పరాయి వారిలా వ్యాపారాలు చేసుకునే దుస?థితి యజమానులదైతే, పొట్ట కూటి కోసం రోడ్లపై వ్యాపారాలకు కూడా అద్దె చెల్లించాల్సిన పరిస్థితి బడుగు జీవులది.విజయవాడ వీధుల్లో వ్యాపారాలు కూడా రోజుకు లక్షలు సంపాదించి పెడతాయంటే నమ్మశక్యం కాదు. ఈ లాభాలు వ్యాపారాలు చేసే వారికి కాకుండా వారికి అండగా ఉంటామని చెప్పే నేతలకు కావడం విశేషం. ఏళ్ల తరబడి వ్యవస్థీకృతంగా సాగుతోన్న ఈ దందాలో తాజాగా రాజకీయ పోరు మొదలైంది.విజయవాడలో ప్రధాన మార్గలైన ఏలూరు రోడ్డు-బందరు రోడ్డులను కలుపుతూ ఉండే బీసెంట్ రోడ్డులో వందలాది వాణిజ్య సంస్థలు ఉంటాయి.గుండు సూది మొదలుకుని వస్త్రాలు, ఆభరణాలు ఇలా ఏమి కావాలన్నా ఈ మార్కెట్‌కు వెళితే దొరుకుతాయి. రోడ్డుకు ఇరువైపులా ఉండే దుకాణాల ముందు మరో దందా ఉంటుంది. ఈ రోడ్డులో ప్రతి దుకాణం ముందు నాలుగైదు బుట్టలు, టేబుళ్లు, తోపుడు బళ్లు ఉంటాయిబీసెంట్ రోడ్డులో ఉండే రద్దీతో పాటు ఆ తాత్కలిక దుకాణాలకు కూడా దశాబ్దాల చరిత్ర ఉంది. భవనాల్లో సాగే వ్యాపారాలకు మునిసిపల్, కమర్షియల్ టాక్స్‌లు, ఎలక్ట్రికల్ బిల్లులు ఉంటే రోడ్లపై సాగే వ్యాపారాలకు ప్రజాప్రతినిధుల టాక్స్ ఉంటుంది. వ్యాపారం స్థాయిని బట్టి రోజు వారీ అద్దెను వసూలు చేస్తుంటారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపారాలను కొందరు కార్మిక సంఘాల నాయకులతో పాటు మాజీ ప్రజా ప్రతినిధి పంచేసుకుని.. వాటిని విభజించి తమ అనుచరులకు ప్రాంతాల వారీగా అప్పగించారు.ఇలా ఒక్కో వ్యాపారానికి రోజుకు రూ.500 నుంచి రూ.1500 వరకు అద్దె వసూలు చేస్తారు. దాదాపు కిలోమీటరు పొడవు ఉండే బీసెంట్ రోడ్డుకు ఇరువైపులా 200వందల మందికి పైగా చిరు వ్యాపారులు ఉంటారు.ఈ వీధి వ్యాపారులపై భవనాల్లో వ్యాపారాలు చేసే వారికి అక్కసుగా ఉన్నా వారి వెనుక ఉన్న నేతలకు భయపడి ఎవరు ప్రశ్నించే సాహసం కూడా చేసేవారు కాదు.బీసెంట్ రోడ్డుకు ఇరువైపులా రెండు మూడు ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన నేతలు సొమ్ము చేసుకోవడం కూటమి ప్రభుత్వంలో ఓ నాయకుడికి ఆగ్రహం కలిగించింది. తాము అధికారంలో ఉంటే ప్రతిపక్షంలో ఉన్న వారు దందా చేయడం ఏమిటని భావించడంతో తాజా రగడ మొదలైంది. ప్రజా ప్రతినిధి అండతో రోడ్డు మధ్యలో కొత్తగా తోపుడు బళ్లను ఏర్పాటు చేయించడంతో వివాదం మొదలైంది. మార్చి 12న కొత్తగా 20 తోపుడు బళ్లను రోడ్డు మధ్యలో ఏర్పాటు చేయడంతో వివాదం ముదిరింది.నిజానికి బీసెంట్ రోడ్డులో షోరూమ్‌లలో చేసే వ్యాపారాలకు, రోడ్లపై చేసే వ్యాపారాలకు సంబంధం ఉండదు. రోడ్లపై విక్రయించే వస్తువులు ప్రధానంగా పేదలు, మధ్య తరగతి వర్గాలకు అవసరమైనవి ఉంటాయి. దుస్తులు, చెప్పులు, పళ్లు, అలంకార వస్తువులు, ఫ్యాన్సీ వస్తువులు, గార్మెంట్స్ విక్రయాలు జరుగుతుంటాయి. చిరు వ్యాపారులకు ఉపాధి కావడంతో వ్యాపారులు కూడా సర్దుకుపోతూ వచ్చారు. చివరకు పరిస్థితి కాస్త ఒంటె, గుడారం తరహాలో తయారైందిఇన్నాళ్లు రెండు వరుసల వ్యాపారాలతో రోడ్డు అడుగు తీసి అడుగు వేయలేనంత రద్దీగా ఉంటే తాజాగా మూడో వరుసలో వ్యాపారాలు ప్రారంభించడంతో పరిస్థితి దారుణంగా తయారైంది. ఈ వివాదం వెనుక ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు ఉండటంతో అధికారులు కూడా వేచి చూసే ధోరణి అవలంబిస్తున్నారు. మార్చి 12 నుంచి బీసెంట్ రోడ్డులో వ్యాపారాలపై పట్టు కోసం ఘర్షణలు జరుగుతున్నాయి. కొత్తగా 20 తోపుడు బళ్లను స్థానిక ప్రజా ప్రతినిధి అనుచరులు ఏర్పాటు చేయడంతో వివాదం మొదలైంది.రోడ్డు వ్యాపారాల వివాదంపై అధికారులకు పూర్తి సమాచారం ఉన్నా చోద్యం చూస్తున్నారు. ఈ రోడ్డులో అనధికారిక వసూళ్లలో విజయవాడ పోలీసులకు కూడా భాగం ఉండటంతో వివాద పరిష్కారం జోలికి పోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. రోడ్లపై అనధికారిక వ్యాపారాలను తొలగిస్తే అందరి జేబులకు చిల్లు పడుతుందనే ఉద్దేశం నాయకులకు ఉంది. దీంతో ఎవరు వెనక్కి తగ్గడం లేదు. కొత్తగా వ్యాపారాల కోసం తీసుకొచ్చిన బళ్లపై దాడులు, ప్రతి దాడులు జరుగుతున్నాయి.బీసెంట్ రోడ్డు వివాదంపై వ్యాపారులు, భవన యజమానులు మంత్రి నారా లోకేష్‌ను ఆశ్రయించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. నారా లోకేష్ వివాద పరిష్కార బాధ్యతను విజయవాడ ఎంపీకి అప్పగించారు. పగలు, రాత్రి తేడా లేకుండా రోడ్లను పూర్తిగా ఆక్రమించి ఉంచడంతో దుకాణాలకు సరుకు తెచ్చుకునే పరిస్థితి కూడా లేదని వాపోతున్నారు.వీధి వ్యాపారుల నుంచి వసూళ్లు ప్రతి నెల రూ.40.50లక్షల వరకు ఉండటంతో వాటి మీద పట్టుకోసం పార్టీల మధ్య యుద్ధం జరుగుతోంది. పేరుకు పేదల బతుకు దెరువు ఉన్నా వాటి వెనుక రాజకీయ నాయకుల వసూళ్ల దందా ఉండటంతో ప్రభుత్వ యంత్రాంగం చూసి చూడనట్టు వ్యవహరిస్తోంది. వివాదం పరిష్కారమైనా ఉన్న దాంట్లో అందరి వాటాల లెక్క తేలినా చాలని భావిస్తున్నారు. మరోవైపు ఆక్రమణలు పెరిగి పోవడంతో వ్యాపారులు సేవ్ బీసెంట్ రోడ్డు అంటూ తమ దుకాణాల ముందు ప్రచారం చేస్తున్నారు. బ్రాండ్ ఏపీ అని ప్రచారం చేస్తోన్న ప్రభుత్వం అక్రమ వసూళ్ల దందాకు ఎలా ముగింపు పలుకుతుందో చూడాలి.

# సజ్జలకు జగన్ వార్నింగ్

విజయవాడ, మార్చి 20, వైసీపీ ప్రస్తుత ఉన్న పరిస్థితికి కారణం వైయస్ జగన్ తో పాటుగా సజ్జల రామకృష్ణారెడ్డి అనేది రాజకీయ వర్గాల్లో ఉన్న అభిప్రాయం. 2019లో 151 స్థానాలతో అత్యంత ఘనవిజయం సాధించిన పార్టీ? 2024 ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం కావడాన్ని వైసిపి కార్యకర్తలు అసలు జీర్ణించుకోవడం లేదు. అటు వైసీపీ నేతలకు కూడా ఈ ఓటమి ఇంకా మింగుడు పడటం లేదని చెప్పాలి. 2010 నుంచి కష్టపడి 2019లో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన వైయస్ జగన్? అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న నిర్ణయాలు, మాట్లాడిన మాటలు వైసీపీని బాగా ఇబ్బంది పెట్టాయి.దానికి తోడు పార్టీ నేతలు కూడా ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం? పార్టీని మరింత ఇబ్బందులకు గురిచేసిందని చెప్పాలి. ఇంకా పార్టీ నేతలను జగన్ కు దూరం చేయడం కూడా వైసిపి పతనానికి కారణమనే అభిప్రాయాలు చాలామంది నుంచి వినిపించాయి. ముఖ్యంగా వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి? వైయస్ జగన్ కు పార్టీ కార్యకర్తలకు మధ్య వారధిగా వ్యవహరిస్తూ? జగన్ ను కార్యకర్తలకు, పార్టీ నాయకులకు దూరం చేశారనే అభిప్రాయాలు అప్పట్లో చాలా వరకు వైసిపి నేతల నుంచే వినిపించాయి.ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు ఏం చేయాలన్నా సరే సజ్జల రామకృష్ణారెడ్డి అనుమతి ఉండాల్సిన పరిస్థితి తీసుకొచ్చారు అప్పట్లో. ఇక వైసిపి సోషల్ మీడియా కూడా విజయసాయిరెడ్డి నుంచి సజ్జల రామకృష్ణారెడ్డి లాక్కున్నారు. వైసీపీలో రామకృష్ణారెడ్డి ఆయన కుమారుడు భార్గవ్ రెడ్డి పెత్తనమే ఎక్కువగా కనపడింది. దీనితో విజయసాయిరెడ్డి విసిగిపోయి జగన్ కు దూరమయ్యారు. సాయిరెడ్డి రాజకీయాల నుంచి తప్పుకోవడానికి ప్రధాన కారణం అదే. ఈ విషయాన్ని స్వయంగా విజయ సాయి రెడ్డి వెల్లడించారు.అయితే ఇప్పుడు సజ్జల రామకృష్ణారెడ్డి విషయంలో వైయస్ జగన్ జాగ్రత్త పడుతున్నట్లు సమాచారం. పార్టీ కార్యక్రమాలకు రామకృష్ణారెడ్డిని దూరంగా ఉంచాలని జగన్ భావిస్తున్నారట. పార్టీ నేతలతో కూడా ఎటువంటి సమావేశాలు నిర్వహించొద్దని? పార్టీ నేతలతో కూడా టచ్ లో ఉండవద్దని సజ్జల రామకృష్ణారెడ్డికి? జగన్ స్పష్టంగా చెప్పినట్లు సమాచారం. గతంలో ఆయన సాక్షిలో కీలకపాత్ర పోషించారు. ఇప్పుడు కూడా సాక్షికి పరిమితం కావాలని జగన్ చెప్పినట్లు సమాచారం. సాక్షిలో ఎడిటర్ గా సజ్జల వైసీపీ అనుకూలంగా ఎన్నో కథనాలు రాసేవారు.పార్టీ ప్రజల్లోకి వెళ్ళడానికి ఇది బాగా ఉపయోగపడేది. ఇప్పుడు దానికి మాత్రమే ఆయన పరిమితం కావాలని? కొన్నాళ్లపాటు పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉంటే మంచిది అని జగన్ సున్నితంగా హెచ్చరించినట్లు సమాచారం. అలాగే తాడేపల్లి నివాసంలో కూడా సజ్జల రామకృష్ణారెడ్డి ఉండకూడదు అని జగన్ చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. విజయసాయిరెడ్డి వ్యవహారంతో కంగుతిన్న వైయస్ జగన్? మరిన్ని ఇబ్బందులు రాకుండా ఉండేందుకు రామకృష్ణారెడ్డిని దూరంగా పెడుతున్నట్లు సమాచారం.

# వైసీపీకి ఎమ్మెల్సీ మర్రి రాజీనామా...

గుంటూరు మార్చి 20, అసలే ఎండాకాలం.. ఆపై వివరీతమైన ఉక్కుపోత. ప్రస్తుతం ఫ్యాన్ పార్టీలో అదే జరుగుతోంది. ఫ్యాన్ గాలి సరిగా తగలక ఫ్యాన్‌కు దూరంగా ఉండాలని డిసైడ్ అయ్యారు కొందరు నేతలు. తాజాగా పల్నాడుకు చెందిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ఆ పార్టీకి రాంరాం చెప్పేశారు. తన లేఖను అధినేత జగన్‌కు పంపించారు. దీంతో ఇప్పటివరకు ఆ పార్టీలో రాజీనామాలు చేసిన ఎమ్మెల్సీల సంఖ్య ఐదుకు చేరింది.పల్నాడు జిల్లాలో వైసీపీకి ఊహించని షాక్ తగిలింది. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా చేశారు. ఎమ్మెల్సీ పదవికి సైతం ఆయన రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది. కొన్నాళ్లుగా ఆయన పార్టీపై అసంతృప్తితో రగిలిపోతున్నారు. ముఖ్యంగా అధినేతతోపాటు కొందరి వ్యవహారశైలి నచ్చక రాజీనామా చేయాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం.వైసీపీలో కీలక నేతల్లో మర్రి రాజశేఖర్ ఒకరు. 2004 చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందిన చరిత్ర ఆయనది. ఆ తర్వాత మారిన రాజకీయాల నేపథ్యంలో సీఎం రాజశేఖర్‌రెడ్డికి దగ్గరయ్యారు. ఆ తర్వాత గుంటూరు నుంచి కీలక నేతల్లో ఒకరిగా పేరు తెచ్చారు. 2009 ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. అయినా సరే కాంగ్రెస్ పార్టీ ప్రయార్టీ ఇచ్చింది.ఆ తర్వాత జరిగిన పరిణామాలతో వైఎస్ అభిమానంతో జగన్ పార్టీలోకి వెళ్లారు. పార్టీ పెట్టిన నుంచి వైసీపీలో కంటిన్యూగా ఉన్న నేతల్లో ఆయన కూడా ఒకరు. 2014లో వైసీపీ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు రాజశేఖర్. 2019 ఎన్నికల సమయంలో మర్రి రాజశేఖర్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిని చేస్తానని జగన్ హామీ ఇచ్చారు.ఈసారి విడుదల రజనీని గెలిపించాలని చిలుకలూరి పేట బహిరంగసభలో చెప్పారు. చెప్పినట్టుగా రజనీ గెలిచింది. వైసీపీ అధికారంలోకి వచ్చింది. కాకపోతే మర్రి రాజశేఖర్‌కు ఎమ్మెల్సీ ఇవ్వడానికి దాదాపు మూడేళ్లు పట్టింది. కానీ మంత్రి పదవి మాత్రం ఆయనకు అందని ద్రాక్ష అయ్యింది.2024 చిలకలూరిపేట నుంచి పోటీ చేయాలని భావించారు మర్రి రాజశేఖర్. అయితే అక్కడి నుంచి వైసీపీ తరపున మనోహర్ నాయుడు పోటీ చేశారు. టీడీపీ అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. మొన్నటి ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలైంది. చిలుకలూరిపేట పార్టీ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు అప్పగిస్తారని ఆయన భావించారు. మరోసారి విడుదల రజినీని నియమించారు.అప్పటి నుంచి ఆయన ఆగ్రహంతో రగిలిపోతున్నారు. రాజకీయాల్లోకి వచ్చి తన కెరీర్ నాశనం చేసుకున్నానని పలుమార్లు తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. పార్టీలోకి వచ్చి తాను ఆర్థికంగా నష్టపోయానని, పార్టీ తనను ఆదుకోలేదని తన సన్నిహితుల వద్ద వాపోయారు.ఒకానొక దశలో రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించారు కూడా.గుంటూరు కోర్టులో న్యాయవాదిగా దర్శనమిచ్చారు మర్రి రాజశేఖర్. ఈ విషయం తెలియగానే అప్పటి సీఎం జగన్ వెంటనే పిలిచి ఆయనకు ఎమ్మెల్సీ ఇచ్చారు.రెండేళ్ల కిందట ఆయనకు ఆ పదవి ఇచ్చారు. తాజాగా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. రేపోమాపో ఎమ్మెల్సీ పదవికి ఆయన రాజీనామా చేస్తారని అంటున్నారు. ఆయన టీడీపీ నేతలతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.ఇప్పటివరకు నలుగురు ఎమ్మెల్సీలు వైసీపీ రాజీనామా చేశారు. మర్రి రాజశేఖర్ ఐదో వ్యక్తి. ఎమ్మెల్సీల రాజీనామాలను మండలి ఛైర్మన్ మోషేన్ రాజు ఆమోదించలేదు. వీరితోపాటు మరి కొంతమంది నేతలు రాజీనామాలకు రెడీగా ఉన్నట్లు ఓ ఫీలర్ బయటకు వచ్చింది. రాబోయే రోజుల్లో ఇంకెంత మంది బయటకు వస్తారో చూడాలి.

# వైసీపీ గూటికి కాపు రామచంద్రారెడ్డి

అనంతపురం, మార్చి 20, వైసీపీలో నుంచి బయటకు వెళ్లిపోయే నాయకులు తప్పించి ఆ పార్టీలోకి కొత్తగా వచ్చే నేతలే కనిపించడం లేదు. పలు నియోజకవర్గాల్లో ఇన్చార్జుల కోసం ఆ పార్టీ వెతుక్కుంటున్న పరిస్థితి కనిపిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆ పార్టీని వీడిన నేతలు తిరిగి రీ ఎంట్రీకి ప్రయత్నిస్తుండటం జగన్‌కు ఊరటగా మారిందంటున్నారు గతంలో ఎప్పుడు చూడని విపత్కర పరిస్థితులను వైసీపీ చూస్తోంది. గత ఎన్నికల్లో ఓడిపోయిన దగ్గర నుంచి ఆ పార్టీ గడ్డుకాలాన్ని ఎదుర్కొంటుంది. 151 స్థానాల్లో ఘన విజయం సాధించిన ఆ పార్టీ , 2024 ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకు పరిమితం అయింది. 175 అసెంబ్లీ స్థానాలకు గానూ కూటమి ఏకంగా 164 ఎమ్మెల్యే సీట్లను కైవసం చేసుకుంది.అధికార వైసీపీ కేవలం 11 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. వైసీపీ కీలక నేతలు, మంత్రులు ఈ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోవడం జరిగింది.11 సీట్లలో మాత్రమే విజయం సాధించి ప్రతిపక్ష హోదా కూడా సాధించ లేకపోయింది. నాలుగు పార్లమెంట్ స్థానాలకు మాత్రమే ఆ పార్టీ పరిమితం అయింది.ప్రభుత్వ వ్యతిరేకత, ప్రజా ఆగ్రహంతో వైసీపీ కంచుకోటలు కూడా బద్దలయ్యాయి. వైసీపీ ఘోర ఓటమితో ఆ క్యాడర్ డీలా పడిపోయింది. మరోవైపు పార్టీకి కీలక నేతలంతా కూడా రాజీనామా చేస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పదవులు అనుభవించిన నేతలంతా కూడా రాజీనామా చేసి బయటకు వచ్చేస్తున్నారు.పార్టీలో నెంబర్ 2గా ఉన్న విజయసాయిరెడ్డి సైతం ఇటీవలే పార్టీతో పాటు, తన రాజ్యసభ పదవికి సైతం రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు.పార్టీ నుంచి వెళ్లే వారు తప్పిస్తే.. పార్టీలోకి వచ్చే నేతలెవ్వరూ కనిపించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో గత ఎన్నికల ముందు పార్టీని వీడిన నేత , తిరిగి వైసీపీలోకి ఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్నారని తెలుస్తోంది. ఆ నేత మరెవరో కాదు.. సీనియర్ నేత కాపు రామచంద్రారెడ్డి. గత సార్వత్రిక ఎన్నికల ముందు ఆయన వైసీపీని వీడి బీజేపీలో చేరారు. రాయలసీమలోని అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం నుంచి పలుమార్లు ఎమ్మెల్యేగా కాపు రామచంద్రారెడ్డి విజయం సాధించారు.2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆయనకు , తిరిగి టికెట్ ఇవ్వడానికి జగన్ నిరాకరించారు. దీంతో ఆయన వైసీపీకి రాజీనామా చేసి చేశారు.వైసీపీకి దూరమయ్యాక కాపు రామచంద్రారెడ్డి కాంగ్రెస్ లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి ఏమాత్రం మెరుగు పడకపోవడం, అదే సమయంలో బీజేపీ, టీడీపీ, జనసేన పొత్తు కుదరడంతో ఆయన బీజేపీలోకి ఫిరాయించారు. గత ఎన్నికల్లో ఏపీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న మెట్టు గోవింద రెడ్డి రాయదుర్గం నుంచి వైసీపీ తరుపున పోటీ చేసి ఓడిపోయారు. టీడీపీ నుంచి కాల్వ శ్రీనివాసులు ఇక్కడ నుంచి విజయం సాధించారు. ఓడిపోయిన తర్వాత మెట్టు గోవింద రెడ్డి పార్టీలో పెద్దగా యాక్టివ్‌గా లేరు.మెట్టు గోవిందరెడ్డి బెంగళూరులో ఉంటూ వ్యాపారాలు చూసుకుంటున్నారు. పార్టీ కార్యక్రమాల్లో సైతం పెద్దగా పాల్గొనడం లేదు. దీంతో పార్టీ క్యాడర్ తీవ్ర నిరాశలో మునిగిపోయింది. ఇదే సమయంలో కాపు రామచంద్రారెడ్డి సైతం తిరిగి వైసీపీలో చేరాలని చూస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.బీజేపీలో పెద్దగా ప్రాధాన్యత లేకపోవడంతో తిరిగి ఆయన తన సొంత గూటికి చేరుకోవాలని చూస్తున్నారని తెలుస్తోంది.జగన్‌తో తనకున్న సాన్నిహిత్యం కారణంగా ఆయన తిరిగి వైసీపీలో చేరాలని చూస్తున్నట్టు సమాచారం. అన్ని అనుకున్నట్టు జరిగితే జగన్ జిల్లాల పర్యటన సమయంలో ఆయన వైసీపీ తీర్థం పుచ్చుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఆమత్యా... ఇంకా టైముందే...

ఏలూరు, మార్చి 20, ఎమ్మెల్సీ నాగబాబు. సైలెంట్‌గా రాజకీయాల్లోకి వచ్చారు. తమ్ముడికి అండగా నిలిచారు. తెర వెనుక కష్టపడ్డారు. జనసైన్యాన్ని నడిపించారు. ఇన్నాళ్లూ పార్టీకే పరిమితం అయ్యారు. ఇప్పుడు ఎమ్మెల్సీగా పొలిటికల్ స్క్రీన్ మీద మెగా రోల్‌కు రెడీ అయ్యారు. ఇటు పార్టీ, అటు ప్రభుత్వం.. జన సైనికులకు డబుల్ ధమాకా.నాగబాబును ఎమ్మెల్సీని చేసిందే మంత్రి పదవి ఇవ్వడానికి అని అంటున్నారు. ఆయనకు ఇచ్చే కేబినెట్ బెర్త్ ఇదే అంటూ రకరకాల ప్రచారమూ జరుగుతోంది. అదిగో ఉగాదికే కేబినెట్ విస్తరణ.. లేదులేదు జూన్లో తొలకరి తర్వాత అంటూ మరో వాదన. ఇలా రకరకాల డేట్స్ వినిపిస్తున్నాయి. అన్నయ్య తనకు మొదటినుంచి బలమైన అండాదండాగా ఉన్నారని.. ఆయనకు సముచిత న్యాయం చేయడం ధర్మమని పవన్ కల్యాణ్ బహిరంగంగానే చెప్పారు. అందుకే, ఎమ్మెల్సీతో పాటు మంత్రి పోస్ట్ కూడా పక్కా అంటున్నారు.ఇక్కడే కాస్త ట్విస్ట్ ఇస్తూ సోషల్ మీడియాలో మరో రకమైన ప్రచారం కూడా జరుగుతోంది. నాగబాబుకు కాస్త నోరు ఎక్కువ. దురుసుతనమూ ఎక్కువే. ఉన్నది ఉన్నట్టు మాట్లాడే నైజం. పోస్టులతో ప్రత్యర్థులను గిల్లడంలో ఎక్స్‌పర్ట్. లౌక్యం కంటే ముక్కుసూటితనం మెండు. ఇలా నవరసభరితంగా ఉండే నాగబాబు.. ఇప్పుడు ఎమ్మెల్సీగా ఎలా ఉండబోతున్నారనేదే ఇంట్రెస్టింగ్ పాయింట్. ఒకవేళ మంత్రి కూడా అయితే.. అప్పుడుంటుంది అసలు మజానాగబాబుకు ఉన్న ఈ ప్రత్యేక నేచరే ఆయనకు ప్లస్ అండ్ మైనస్. ఇటీవల పిఠాపురంలో జరిగిన జనసేన జయకేతనం సభలో నాగబాబు మాట్లాడిన తీరుపై మిక్స్‌డ్ టాక్ వచ్చింది. పవన్ గెలుపునకు రెండు ఫ్యాక్టర్స్ మాత్రమే కారణమంటూ.. మిగతా లీడర్ల స్థాయి తగ్గించినట్టు మాట్లాడారనే విమర్శ వచ్చింది. మెయిన్‌గా వర్మ టార్గెట్‌గానే నాగబాబు అలా అన్నారని టీడీపీ వర్గాల్లో అసంతృప్తి ఉందట. పిఠాపురంలో జనసేనాని గెలుపులో టీడీపీ, వర్మ పాత్రను తక్కువ చేసి మాట్లాడటం ఏంటని? నాగబాబు అలా మాట్లాడటం తగదనే చర్చ నడిచింది. ఎమ్మెల్సీ కాగానే ఆయన ఇలా అంటే.. ఇక మంత్రి అయితే.. నాగబాబు జోరు ఇంకెలా ఉంటుందోననే ఆలోచనలో టీడీపీ ఉందని తెలుస్తోంది. ఆ పాయింట్ బేస్ చేసుకుని.. నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వరంటూ ఓ వర్గం సోషల్ మీడియాలో నెగటివ్ పబ్లిసిటీ కూడా చేస్తోంది. ఈ ప్రచారం రెండు పార్టీలకూ కాస్త ఇబ్బందిగా మారింది.పవన్ కల్యాణ్ అంత కాకున్నా.. నాగబాబు కూడా ఫైర్ బ్రాండ్. మెగా బ్రదర్ కూడా ఇకముందు ఫుల్ యాక్టివ్ అయితే.. ఇక జనసేన దూకుడుకు పగ్గాలుండకపోవచ్చు. పార్టీలో, పబ్లిక్ లో మరింత జోష్ రావొచ్చు.

# పెద్దిరెడ్డికి వరుస కష్టాలు

తిరుపతి, మార్చి 20, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజకీయ పునాదులు కదులుతున్నాయి. మొసలికి నీళ్లలో బలం ఉన్నట్టు.. పుంగనూరు అడ్డాగా దశాబ్దాలుగా పెద్దిరెడ్డిదే పెత్తనం కొనసాగింది. మైనింగ్ నుంచి లిక్కర్ వరకు.. ఆయనదే హవా. ఆయన చెప్పిందే శాసనం. కను సైగలతో పుంగనూరు నియోజకవర్గాన్ని, ఉమ్మడి చిత్తూరు జిల్లాను ఏలారు పెద్దిరెడ్డి. ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం పతనం కావడంతో.. పెద్దిరెడ్డి పాపాల పుట్ట పగులుతోంది. వరుస కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రెడ్ బుక్ పేర్లను బయటకు తీస్తుండటంతో.. పెద్దిరెడ్డితో పాటు ఇన్నాళ్లూ ఆయన అడుగులకు మడుగులు ఒత్తిన కొందరు ఖాకీల కూసాలు సైతం కదులుతున్నాయి. తాజాగా జరిగిన ఓ మర్డర్.. చిత్తూరు పోలీస్ డిపార్ట్‌మెంట్‌నే షేక్ చేసింది. ఇన్నాళ్లూ పొలిటికల్ పెద్దలకు ఊడిగం చేసిన పోలీసుల స్థానాలు మారాయి. పనిలో పనిగా.. చిత్తూరు జిల్లా యంత్రాంగం మొత్తాన్ని ప్రక్షాళన చేస్తోంది పోలీస్ శాఖ.ఒకరు, ఇద్దరూ కాదు. ఏకంగా చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఏకంగా 264 మంది పోలీసులను రాత్రికి రాత్రే బదిలీ చేసింది ప్రభుత్వం. కౌన్సిలింగ్ గట్రా లేకుండా.. ఒక్క ఆర్డర్‌తో అందరినీ ఆర్డర్ లో పెట్టింది. జిల్లాలోని ప్రతీ పీఎస్‌లోనూ ట్రాన్స్‌ఫర్స్ జరిగాయి. పుంగనూరు పోలీస్ స్టేషన్ లో ఏకంగా 20 మందిపై వేటు పడింది. పుంగనూరు నియోజకవర్గం వ్యాప్తంగా 60 మంది ఖాకీలు బదిలీ అయ్యారు. తీవ్ర ఆరోపణలు ఉండి, పెద్దిరెడ్డి మనుషులుగా ముద్ర ఉన్న సిబ్బందిని సుదూర ప్రాంతాలకు పంపించారు. కొందరిని కుప్పం, రాళ్ల బూదుగూరుల ఖూలకు బదిలీ చేశారు. చిత్తూరు మహిళా స్టేషన్లో పని చేస్తున్న వారికి, రిటైర్మెంట్‌కు దగ్గరలో ఉన్న పలువురికి.. పుంగనూరులో పోస్టింగ్ ఇచ్చారు.ఇంతటి సంచలన నిర్ణయానికి కారణం ఇటీవల చిత్తూరులో జరిగిన టీడీపీ కార్యకర్త రామకృష్ణ దారుణ హత్య. ఈ మర్డర్ ను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఇంకా వెయిట్ అండ్ సీ విధానం సరికాదని.. బదిలీ కొరడా ఝులిపించింది. ఏకకాలంలో.. ఏకంగా 264 మంది పోలీసులను బదిలీ చేయడం మాత్రం మామూలు విషయం కానే కాదు. శాంతిభద్రతల మేటర్ లో సర్కారు ఎంత సీరియస్ గా ఉందో చెప్పకనే చెప్పింది.చిత్తూరు జిల్లాలో పోలీసుల పని తీరుపై ప్రభుత్వం కొంతకాలంగా తీవ్ర అసంతృప్తితో ఉంది. శాంతిభద్రతల విషయంలో పోలీసులు చాలా నిర్లక్ష్యంగా ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. టీడీపీ నేతలపై దాడులు జరుగుతున్నా పోలీసులు పట్టనట్టు ఉంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందుకే.. ఈ సంచలన నిర్ణయం అంటున్నారు. కానిస్టేబుల్ లతో పాటు సీఐ, ఎస్సై స్థాయి అధికారులు కూడా ఈ లిస్ట్ లో ఉన్నారు.గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో పని చేసిన నర్సింహులు అనే ఎస్సై తీరు తీవ్ర వివాదాస్పదమైంది. ఆనాటి పెద్దల అండ చూసుకుని రెచ్చిపోయాడని అంటారు. ఓ ఎన్నారైని అక్రమ అరెస్ట్ చేసి.. అతను విదేశాలకు వెళ్లకుండా అడ్డుకున్నాడని.. అతని నుంచి 3 లక్షలు బలవంతంగా వసూల్ చేశారనే ఆరోపణ ఉంది. ఓ భార్యాభర్తల గొడవలో జోక్యం చేసుకుని.. ఆ భార్యతో పుస్తెలతాడు అమ్మించి మరీ డబ్బులు లాగేసుకున్నాడని అంటారు. ప్రభుత్వం మారాక ఆ అరాచక ఎస్సై నర్సింహులుపై సస్పెన్షన్ వేటు పడింది. లేటెస్ట్‌గా.. 264 మంది పోలీసుల బదిలీలతో.. పుంగనూరుతో పాటు చిత్తూరు జిల్లా వ్యాప్తంగా లా అండ్ ఆర్డర్ ను ఆర్డర్ లో పెట్టే పని ప్రారంభించింది. ఈ బదిలీల వేటుతో పరోక్షంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పెత్తనానికి చెక్ పెట్టినట్టేనని అంటున్నారు. రెడ్ బుక్ ఎఫెక్ట్ ఎట్లా ఉంటాదో ఇప్పటికైనా పెద్దిరెడ్డికి తెలిసొచ్చుంటుందిగా? పోలీసులు సరే.. మరి నెక్ట్స్ టార్గెట్ పెద్దాయనేనా?

# దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి వుంది మంత్రి ఆనం

అమరావతి శాసనమండలి సభ్యులు లేవనెత్తిన ప్రశ్న కి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమాధానం ఇచ్చారు. నమండలిలో ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, బి. తిరుమల నాయుడు, దువ్వారపు రామారావు లు ..రాష్ట్రము లో దేవాలయాల నిర్వహణ కు సంబందించి ప్రశ్న ను సంధించారు. వ్యక్తులు మరియు ప్రైవేట్ సంస్థలు నిర్వహించే దేవాలయాల వివరాల గురించి ప్రశ్నించారు. దీనికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమాధానం ఇచ్చారు.మంత్రి ఆనం మాట్లాడుతూ ప్రైవేట్ వ్యక్తులు మరియు ప్రైవేట్ సంస్థలు నిర్వహించే దేవాలయాల జాబితాను దేవాదాయ శాఖ నిర్వహించదని స్పష్టం చేశారు.అలాగే, సర్వశ్రేయ నిధి (సీజీఎఫ్ ) ద్వారా 88 ప్రైవేట్ దేవాలయాలకు సంబంధించి సీజీఎఫ్ కమిటీ ఇచ్చిన మంజూర్ల ప్రకారం రూ. 27.59 కోట్లు మొత్తాని ఖర్చు చేయడమైనంది అని తెలిపారు. ఈ నిధులను దేవాలయాల అభివృద్ధి, నిర్వహణ కోసం ఉపయోగిస్తున్నట్లు వివరించారు.ఇక, రూ. 1 కోటి ఆర్థిక సహాయం ఉన్న దేవాలయాలను ప్రభుత్వ పరిరక్షణలోకి తీసుకురావాలనే ప్రతిపాదన ప్రస్తుతం లేదని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. కొన్ని ప్రైవేట్ దేవాలయాలకు గత పాలకులు నిబంధనలకు విరుద్ధంగా సీజీఎప్ నిధులు దుర్వినియోగం చేశారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ పాలన లో దాదాపు 40 దేవాలయాలకు సిజిఎఫ్ నుండి నిధులు కేవలం పులివెందుల నియోజకవర్గం కి తరలించారు అని మంత్రి తెలపారు.ముఖ్యంగా దేవాలయాల అభివృద్ధికి, దేవాలయాల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు మంత్రి పేర్కొన్నారు.

# విశాఖ స్టేడియంపై పొలిటికల్ గేమ్

విశాఖపట్టణం, మార్చి 20, విశాఖ క్రికెట్ స్టేడియం పేరు మార్పుపై వైఎస్సార్‌సీపీ నేతలు నానా రచ్చ చేస్తున్నారు. అటు, టీడీపీ సైతం స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తుండటంతో రచ్చ రంజుగా మారింది.విశాఖ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంపై ఏపీలో పొలిటికల్ గేమ్ నడుస్తోంది. స్టేడియంకు వైఎస్సార్ పేరు తీసేయడమే లేటెస్ట్ వివాదానికి కారణం. మా నాయకుడి పేరు తొలగిస్తారంటూ వైసీపీ నేతలు తప్పుబడుతున్నారు. మేటర్ విశాఖ స్టేడియం గురించి కాబట్టి మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ రెడ్డి ఈ గొడవను లీడ్ చేస్తున్నారు. మీడియా ముందు గొంతు చించుకోవడంతో పాటు.. పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యక్ష ఆందోళనలకు రెడీ అవుతున్నారు.విశాఖ స్టేడియంకు వైఎస్సార్ పేరు తీసిపడేయడంపై సోషల్ మీడియాలో ఇరు వర్గాలు బౌన్సర్లు, సిక్సర్లతో పొలిటికల్ గేమ్ ఆడుతున్నారు. పేరు మార్చితే.. ఆ నొప్పి ఎలా ఉంటుందో ఇప్పుడు తెలిసొస్తుందా అంటూ వైసీపీని కవ్విస్తున్నారు టీడీపీ, జనసేన వారియర్స్. గతంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో ఎన్టీఆర్ పేరు తీసేసి.. వైఎస్సార్ అని పెట్టడాన్ని గుర్తు చేసి కామెంట్లతో కుమ్మేస్తున్నారు.1986లో హెల్త్ యూనివర్సిటీని స్థాపించిందే అప్పటి సీఎం నందమూరి తారకరామారావు. అందుకే, ఆయన పేరు మీద ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ అని పెట్టడంలో లాజిక్ ఉంది. అలాంటి ఎన్టీఆర్ పేరును తీసేసి.. గత సీఎం జగన్ తన తండ్రి పేరుతో వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్చిన మేటర్ ను ఇప్పుడు మళ్లీ తెరమీదకు తెస్తున్నారు. ఆనాడు ఆయన చేసింది తప్పు కానప్పుడు.. ఇప్పుడు విశాఖ క్రికెట్ స్టేడియంకు వైఎస్సార్ పేరు తీసేయండం కూడా తప్పు కాదని వాదిస్తున్నారు. వైజాగ్ స్టేడియం వైఎస్సార్ ఏమైనా కట్టించాడా? ఆయన పేరు ఎందుకు పెట్టారంటూ గట్టి ఫైటే నడుస్తోంది సోషల్ మీడియాలో. అది ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కు సంబంధించిన స్టేడియం కాబట్టి ఎసిఎ పేరు మీదుగా ఉండటమే కరెక్ట్ అంటూ వైసీపీకి స్ట్రాంగ్ కౌంటర్లు పడుతున్నాయి.పేరులో ఏముందిలే అని పంతానికి పోకుండా.. పవర్ లేనప్పుడు సైలెంట్‌గా పడుండాలి కానీ.. కాదూ కూడదు.. వైఎస్సార్ పేరు తీయొద్దు.. రోడ్ల మీదకు వస్తాం.. రచ్చ చేస్తాం.. అంటే కుదరదు. ఇక్కడుంది కూటమి ప్రభుత్వం. తాట తీస్తారు జాగ్రత్త.. అంటూ తెలుగు తమ్ముళ్లు, జన సైనికులు జగన్ అభిమానులను ఓ ఆటాడుకుంటున్నారు. దమ్ముంటే విశాఖ స్టేడియంకు రండి.. అసలైన ఆడుదాం ఆంధ్రా అంటే ఏంటో చూపిస్తాం అంటూ సవాళ్లు విసురుతున్నారు.

# బీజేపీతో టచ్ లోకి జూనియర్...

విజయవాడ, మార్చి 20, నందమూరి కుటుంబం పై గాసిప్స్ నడుస్తుంటాయి. కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు ఉన్నాయని పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తుంటుంది. సోషల్ మీడియా వేదికగా అనేక రకాలుగా ప్రచారం నడుస్తూ ఉంటుంది. అయితే దానిపై స్పందించారు ఎన్టీఆర్ కుమార్తె, బిజెపి రాష్ట్ర చీఫ్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి. ముఖ్యంగా జూనియర్ ఎన్టీఆర్ ను నందమూరి కుటుంబం దూరం పెట్టిందంటూ గత కొంతకాలంగా వార్తలు వస్తూనే ఉన్నాయి. బాలకృష్ణకు, ఎన్టీఆర్ కు మధ్య దూరం బాగా పెరిగిందని.. జూనియర్ ఎన్టీఆర్ తో ఉండడం వల్ల కళ్యాణ్ రామ్ ను సైతం బాలకృష్ణ పక్కన పెట్టారని వార్తలు గుప్పుమన్నాయి. నందమూరి కుటుంబమంతా ఒకవైపు.. జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ ఒకవైపు అన్నట్టు వార్తలు వచ్చాయి. కానీ ఇటువంటి సమయంలోనే పురందేశ్వరి జూనియర్ ఎన్టీఆర్ పై వ్యాఖ్యానించారు.బాలకృష్ణదూకుడుగా ఉన్నారు. ఒకవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు రాజకీయాల్లో కొనసాగుతున్నారు. మరోవైపు అన్ స్టాపబుల్ అంటూ సందడి చేస్తున్నారు. అయితే ఈ కార్యక్రమానికి స్టార్ హీరోలంతా వచ్చారు. కానీ నందమూరి కుటుంబానికి చెందిన జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ మాత్రం రాలేదు. దీంతో ఆ కుటుంబంలో విభేదాలు చర్చకు వచ్చాయి. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పురందేశ్వరి మాట్లాడారు. నందమూరి కుటుంబంలో విభేదాలు లేవని అర్థం వచ్చేలా మాట్లాడారు. అసలు ఆ పరిస్థితి లేదన్నట్టు సంకేతాలు ఇచ్చారు. దీంతో నందమూరి కుటుంబం చుట్టూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని తేలిపోయింది.ఓ మీడియా ఇంటర్వ్యూలో పురందేశ్వరి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. జూనియర్ ఎన్టీఆర్ తో మీ అనుబంధం ఎలా ఉంటుంది అన్న ప్రశ్నకు.. అత్తగా తనను తారక్ ఎంతో గౌరవిస్తాడని.. పెద్దలంటే చాలా గౌరవమని.. తనంటే బాగా ఇష్టమని చెప్పారు. అంతేకాకుండా పిల్లలందరితో ప్రతిరోజు టచ్ లో ఉంటామని.. ప్రతిరోజు ఫోన్ చేస్తుంటామని.. వీడియో కాల్స్ కూడా చేసుకుని మాట్లాడుకుంటామని వివరించారు. సినిమాలకు సంబంధించి తాను తారక్, కళ్యాణ్ రామ్ లకు ఎటువంటి సలహాలు ఇవ్వనని పురందేశ్వరి చెప్పుకొచ్చారు.బాలకృష్ణతో ఆ ఇద్దరూ యువ హీరోలకు గ్యాప్ భారీగా పెరిగిందని.. కోల్డ్ వార్ నడుస్తోంది అంటూ వార్తలు వచ్చాయి. తాజాగా పురందేశ్వరి చేసిన వ్యాఖ్యలతో అటువంటి వార్తలకు ఫుల్ స్టాప్ పెట్టినట్లు అయింది. కొద్దిరోజుల కిందట బాలకృష్ణకు పద్మ అవార్డు ప్రకటించారు. ఆ క్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారు. బాలా బాబాయ్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల ఓ సినిమా ఫంక్షన్లో సైతం కళ్యాణ్ రామ్ బాబాయి ప్రస్తావన తీసుకొచ్చారు. మొత్తానికైతే నందమూరి కుటుంబంలో కోల్డ్ వార్ క్లైమాక్స్ కు చేరుకున్నట్టేనని తేలిపోయింది.

# ఎయిర్ లైన్స్ లో ఇండిగో హవా...

## 5 లక్షల చేరువలో ఎయిర్ ట్రాఫిక్

ముంబై, మార్చి 20, జీవితంలో ఒక్కసారి అయినా విమానం ఎక్కాలని చాలా మంది కోరుకుంటూ ఉంటారు. కానీ విమాన ప్రయాణం ఖర్చుతో కూడుకున్న పని కాబట్టి చాలా మందికి అందనంత దూరంలో ఉంటుంది. మధ్య తరగతి ప్రజలను ఆకర్షించేందుకు ఎయిర్ లైన్స్ కంపెనీలు ప్రయత్నిస్తూనే ఉంటాయి. ఇందుకోసం చాలా కంపెనీలు పలు రకాల వ్యూహాలను రచిస్తూనే ఉన్నాయి.

సంపన్న దేశాల మాదరి భారత్ లో ఎయిర్ లైన్స్ సేవలను విస్తరించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది. ప్రస్తుతం ఆర్థిక వ్యవస్థలో భారత్ దూసుకుపోతుంది. ఇప్పటికే ప్రపంచంలో 4వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్, ఈ దశాబ్దం చివరి నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నట్లు పలు అంతర్జాతీయ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఇదిలా ఉంటే మరోవైపు భారత విమానయాన రంగం కూడా గత పదేళ్ల కాలంలో బలమైన వృద్ధిని సాధించింది. ప్రస్తుతం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్ గా భారత్ అవతరించింది.

పదేళ్ల కిందట 5వ స్థానంలో ఉన్న డొమెస్టిక్ ఎయిర్‌లైన్ మార్కెట్ ఇప్పుడు మూడో స్థానానికి చేరుకుంది.పదేళ్ల కిందట భారత్ దాదాపుగా ఎనిమిది మిలియన్ల సీట్లతో 5వ డొమెస్టిక్ ఎయిర్ లైన్ మార్కెట్‌గా ఉండేది. ఇండోనేషియా 4వ స్థానంలో, బ్రెజిల్ 3వ స్థానంలో ఉండేవి. అమెరికా, చైనాలు వరుసగా తొలి రెండుస్థానాలను ఆక్రమించుకున్నాయి. ప్రస్తుతం అమెరికా, చైనాల తర్వాత భారత్ మూడో అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్ గా అవతరించింది.బ్రెజిల్, ఇండోనేషియాలను దాటి ఏప్రిల్ 2024లో 15.6 మిలియన్ సీట్ల ఎయిర్‌లైన్ సామర్థ్యంలో మూడో స్థానానికి చేరినట్లు సంబంధిత శాఖ చేరుకుంది.

ప్రస్తుత విమానయాన మార్కెట్లో దేశీయ ఎయిర్ లైన్స్ సంస్థలు ఎంతెంత వాటా కలిగి ఉన్నాయో చూద్దాం.ఇండిగో 65.2శాతం, ఎయిర్ ఇండియా 25.7శాతం, అకాసా ఎయిర్ 4.7శాతం, స్పైస్ జెట్ 3.2శాతం, అలియన్స్ ఎయిర్ లైన్స్ 0.6శాతం, స్టార్ ఎయిర్ 0.4శాతం, ఫ్లై 91 0.1శాతం, ఇతర కంపెనీలు 0.1శాతంగా ఉన్నాయి.గత పదేళ్లో ఇండిగో దాని మార్కెట్ వాటాను రెట్టింపు చేసుకుంది. 2014లో 32 శాతం కెపాసిటీ నుంచి నేడు అది 62శాతానికి పెరిగింది.

మిగిలిన మార్కెట్ కేవలం 0.7 శాతం మాత్రమే వృద్ధి చెందింది. అయితే ఇండిగోలో దేశీయ సామర్థ్యం వృద్ధి రేటు వార్షికంగా 13.9 శాతంగా ఉందని వెల్లడించింది. గతేడాది నవంబర్ 19న ఒక్కరోజులోనే భారత్‌లో విమానయాన సంస్థలు 4,56,910 మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చాయి. కోవిడ్ తర్వాత ఇదే అత్యధిక సింగిల్ డే ఎయిర్ ట్రాఫిక్. గత పదేళ్లలో దేశంలోని విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 157కి పెరిగింది.

# కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

**కరీంనగర్,ప్రజాబలం ప్రతినిధి మార్చి 20,** మానకొండూర్ నియోజకవర్గంలో అధికార విపక్ష పార్టీలు కాంగ్రెస్– బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డెక్కారు. సిట్టింగ్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అవినీతికి పాల్పడుతున్నాడని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపించడంతో, ఆరోపణలు నిరూపించాలని కాంగ్రెస్ నేతలు బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. బెజ్జంకి అంబేద్కర్ విగ్రహం సాక్షిగా చర్చకు రావాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే అనుచరులతో పాటు కాంగ్రెస్ నాయకులు ఆరు మండలాల నుంచి బెజ్జంకి కి బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు. కొందరు బెజ్జంకి అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని రసమయి రావాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్– బీఆర్ఎస్ హంగామాతో పోలీసులకు ముచ్చెమటలు పట్టించారు. కొందరు రసమయి ఫామ్ హౌస్ వైపు దూసుకెళ్లడంతో పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. ఓవైపు కాంగ్రెస్ కార్యకర్తలు మరోవైపు బిఆర్ఎస్ శ్రేణులు పరస్పర ఆరోపణలు విమర్శలతో ఆందోళన దిగడంతో ఉద్రిక్తతకు దారి తీసింది. పోలీసులు భారీగా మోహరించి ఎక్కడికక్కడ ఇరుపార్టీల నాయకులను కార్యకర్తలను అరెస్టు చేశారు.అధికారంలో ఉన్నప్పుడు అక్రమంగా కాలువ నీళ్ళను గుండారంలో నిర్మించుకున్న ఫామ్ హౌస్ కు రసమయి తరలించుకుపోయాడని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. రసమయి తీరుపై ఆరు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పై చేసిన ఆరోపణలు నిరూపించకుంటే తరిమికొట్టక తప్పదని హెచ్చరించారు. బహిరంగ చర్చకు రాకుంటే ఫామ్ హౌస్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. నియోజకవర్గంలో తిరగకుండా చేస్తామన్నారు.మాజీ ఎమ్మెల్యే రసమయి తోపాటు బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ వైఖరిని ఎండ గట్టేందుకు సిద్ధం కాగా పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. బెజ్జంకి మండలం గుండారంలోని ఫామ్ హౌస్ లో ఉన్న రసమయిని గృహ నిర్బంధం చేశారు. కాంగ్రెస్ తీరు, ఎమ్మెల్యే వైఖరిపై రసమయి బాలకిషన్ ఆందోళన వ్యక్తం చేశారు. తాను చేసిన ఆరోపణలు నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నానని విచారణ జరిపిస్తే అన్ని బయటపడుతాయని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి 6 మండలాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు తన ఫామ్ హౌస్ పై దాడి చేసి తనను చంపేందుకు ఉసిగొలిపాడని ఆరోపించారు. ప్రజాక్షేత్రంలో ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. కొద్దిరోజులుగా మానకొండూరు నియోజకవర్గం లో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మధ్యం మాటల యుద్ధం కొనసాగుతుంది. చివరకు బహిరంగ చర్చకు సవాళ్ళ పర్వం ఉద్రిక్తతకు దారి తీసింది. ఇరు పార్టీల శ్రేణులను అరెస్టు చేసిన పోలీసులు తాత్కాలికంగా ఆందోళనకు కట్టడి చేశారు. ఇరు పార్టీలు తగ్గేదేలేదంటు ఎంతటికైనా తెగించడంతో రాజకీయ పోరాటం ఎటువైపు దారి తీస్తుందోనని సర్వత్రా రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

# బెట్టింగ్ మాఫియాలకు చెక్....

ఒకర్ని చూసి మరొకరు. ఈజీ మనీ. ప్రమోషన్ చేసేద్దాం, పైసలు పట్టేద్దాం. ఇదీ గత కొన్నాళ్లుగా సోషల్ మీడియాలో ఇన్ ఫ్లూయెన్సర్లు వ్యవహరిస్తున్న తీరు. తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ పుట్ట పగలడంతో చాలా మంది ఫోన్లు స్విచాఫ్ చేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఇంకొందరైతే.. తమకు తెలియకుండా చేశాం.. క్షమించాలంటూ వీడియోలు రిలీజ్ చేస్తున్నారు. ఇంకొందరు బెట్టింగ్ యాప్ ప్రమోషన్లు చేసినా చేయలేదని ఇంకా బుకాయించే పరిస్థితిలో ఉన్నారు.తెలిసి చేసినా తెలియక చేసినా తప్పు తప్పే. కొందరు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఫేక్ ప్రమోషన్ చేసిన వారున్నారు. సక్సెస్ స్టోరీలంటూ కబుర్లు చెప్పిన వాళ్లున్నారు. లింకులు ఇచ్చి జాయిన్ అవ్వాలంటారు. ఫేక్ ప్రామిస్ లు కూడా చేస్తుంటారు.

డబ్బులు గ్యారెంటీ నాది పూచీ అంటారు. సో ఇవన్నీ బెట్టింగ్ రొంపిలోకి దింపడమే. కేవలం మాటతో చెప్పకుండా అన్నీ ఫేక్ ప్రచారాలతో జనం నిండా మునిగేలా చేసిన వారెందరో. ఇప్పుడు వారందరి భరతం పట్టేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. మోసపోయిన వారు, సామాజిక కార్యకర్తలు చాలా మంది కంప్లైంట్లు కూడా చేస్తున్నారు.బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న సోషల్ ఇన్ ఫ్లూయెన్సర్లది ఒక తప్పైతే.. ఈ గేమింగ్ ను నడిపిస్తున్న వారిది మరో ఇష్యూ. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై తెలంగాణలో బ్యాన్ ఉన్నప్పటికీ ఆయా వెబ్‌సైట్ల వినియోగానికి ఇక్కడి ప్రజలను ఎలా అనుమతిస్తున్నారంటూ సంబంధిత వెబ్‌సైట్ల నిర్వాహకులు, ఇంటర్నెట్ ప్రొవైడర్లను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇటీవలే నిలదీసింది. పలు బెట్టింగ్, గేమింగ్ కంపెనీలకు నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో నమోదైన ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు, లోకల్ బ్యాంకు ఖాతా ఉన్న వ్యక్తులకు నిషేధిత గేమింగ్ సైట్లలో లాగిన్ అయ్యేందుకు అవకాశం ఎందుకిస్తున్నారని ప్రశ్నలు సంధించారుఇదీ గత కొన్ని రోజులుగా అందరినీ పోలీసులు అలర్ట్ చేస్తూ ఇస్తున్న మెసేజ్. ఎందుకంటే తెలుగు రాష్ట్రాల్లో సిచ్యువేషన్ చేయిజారిపోయింది. బెట్టింగ్ యాప్ లతో పరిచయం లేకపోయినా తాము ఇన్ స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫాంలలో ఫాలో అయ్యే వారు చెప్పుడు మాటలు విని జేబులు, ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. కొందరైతే అప్పుల పాలై వాటిని కట్టలేక ప్రాణాలు తీసుకున్నారు. ఇంకొందరైతే అప్పుల ఊబి నుంచి బయటపడలేకపోతున్నారు.సక్సెస్‌కు, సంపాదనకు షార్ట్ కట్స్ అంటూ ఏవీ లేవు. షార్ట్ కట్స్ లో వెళ్తే చివరకు మిగిలేది కష్టాలు, నష్టాలే. డ్రగ్స్, బెట్టింగ్స్ ఒకదానికొకటి ఇంటర్ లింక్. ఎలా ఉందో చూద్దాం అని ఒక్కసారి ముట్టుకుంటే వదిలి పెట్టవు. వ్యసనంగా మారుతాయి. చివరికి బానిసలుగా చేసుకుంటున్నాయి. ఫైనల్ గా నిండా ముంచేస్తాయి. జీవితాన్ని ఆగం చేస్తాయి. చక్కగా సంపాదించుకునే వారు కూడా చిన్న గేమ్ చిటికెలో ఆడేద్దాం, లక్షలు కోట్లు కొల్లగొడుదాం అనుకుంటున్నారు. చివరికి అన్నీ కోల్పోతున్నారు. ఆ భ్రమల నుంచి బయటపడేసరికి ఏమీ లేకుండా చేసుకుంటున్నారు. ఇదీ తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ మాయలో పడిన వారి దుస్థితి.సో ఇప్పుడు అసలు మ్యాటర్ ఏంటంటే నిషేధిత బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసిన వారి భరతం పడుతున్నారు పోలీసులు. సబ్ స్క్రైబర్లు ఎక్కువగా ఉంటే చాలు.. ఒకరిని చూసి మరొకరు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తూ ఎవరు ఎటు మునిగితే మాకేంటి అనుకుంటూ వీడియోలు చేశారు. ఏపీ, తెలంగాణలో బెట్టింగ్ యాప్స్ పై బ్యాన్ ఉంది.

కానీ తమ ఫాలోవర్లను తెలివిగా ట్రాప్ చేసి టెలిగ్రామ్ గ్రూప్ లో చేరాలని చెప్పి.. అక్కడ నిషేధిత లింకులు వేస్తూ ఇన్ స్టాల్ చేసి ఆడిస్తూ.. డబ్బులు లేకపోతే మొదటగా ప్రమోషన్ గా కొంత ఇప్పిస్తూ రొంపిలోకి దింపి నిలువుదోపిడీ జరిగిపోయేలా చేస్తున్నారు. ఏదో ఒక రోజు పాపం పండుతుంది కదా.. ఇప్పుడు తెలుగు నాట బెట్టింగ్ యాప్స్ ఇష్యూ హాట్ డిబేట్ గా మారింది.లేటెస్ట్ గా 11 మంది యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. అందరి సోషల్ మీడియా అకౌంట్లు చెకింగ్ నడుస్తోంది. డిలీట్ చేసినా సరే యూట్యూబ్, గూగుల్, ఫేస్ బుక్ కంపెనీలతో మాట్లాడి వాటిని రిట్రైవ్ చేయిస్తారు. ఆధారాలన్నీ సేకరించి చర్యలకు రెడీ అవుతున్నారు పోలీసులు. ఇమ్రాన్ ఖాన్ అనే యూట్యూబర్ ఎథిక్స్ లేని చెత్త వీడియోలు చేస్తున్నాడని పోలీసులు అంటున్నారు. సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ల ముసుగులో ఏది చేస్తామన్నా కుదరదు అంటున్నారు. ప్రెజెంట్ కొందరు ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసుకుని పరారయ్యారు. ఇంకొందరు అండర్ గ్రౌండ్ కు వెళ్లిపోయారు. కానీ ఎప్పటికైనా బయటకు రావాల్సిందే కదా. మొన్నటిదాకా లోన్ యాప్ లు, వేధింపులు, ఆత్మహత్యలు. ఇప్పుడు బెట్టింగ్ యాప్ ల గొడవ. చిన్నా చితకా ఇన్ ఫ్లూయెన్సర్లే ఈ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్నారని అనుకున్నారంతా. కానీ డీప్ గా వెళ్తే డీల్స్ అన్నీ డీకోడ్ అవుతున్నాయి. హీరోయిన్లు, సెలబ్రిటీలు, యూట్యూబ్ స్టార్లు ఒక్కరేమిటి చాలా మందికి బెట్టింగ్ మాఫియా లింకులు తెరపైకి వస్తున్నాయి. అంతా ఇల్లీగల్. అయినా సరే డబ్బులకు కక్కుర్తి పడి.. భయం లేకుండా ప్రమోట్ చేసేశారు. కానీ ఇప్పుడు అందరి మ్యాటర్ బయటికొస్తోంది. ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్ కామన పబ్లిక్ కు అందుబాటులో ఉండవు. వాటి పేర్లు కూడా చాలామందికి తెలియవు. ఎక్కడుంటాయి, ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నవి పబ్లిక్ డొమైన్ లో ఉండవు. జీజూని ఫైల్స్ రూపంలో, సైబర్ సెక్యూరిటీకి దొరక్కుండా ఫోన్లలోకి చొరబడేలా డీల్ చేస్తుంటారు. ఇవన్నీ ఇల్లీగల్ వ్యవహారాలను అరటిపండు ఒలిచినట్టు చెప్పేది ఈ ఘనత వహించిన సోషల్ మీడియా స్టార్లు, సెలబ్రిటీలే. కొందరు యూట్యూబ్ లో వెబ్ సిరీస్ లు రిలీజ్ చేసే వారు కూడా వీడియోకు ముందు ఇలాంటిదే పిచ్చి యాప్ ను పరిచయం చేసి రొంపిలోకి దింపుతుంటారు.గతంలో దగ్గుబాటి రానా ? ప్రకాష్ రాజ్ కలిసి ఆన్ లైన్ రమ్మీ యాడ్ లో నటించారు.

ఈ యాడ్ ద్వారా ఈ ఇద్దరూ గ్యాంబ్లింగ్ ను ప్రోత్సహిస్తున్నారని కోయంబత్తూర్ కు చెందిన ఓ సామాజిక కార్యకర్త కేసు వేశాడు. అంతే కాదు అప్పట్లో ఈ ఇద్దరి తీరుపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు కూడా వచ్చాయి. ఇప్పుడు లేటెస్ట్ ఎపిసోడ్ తో మరోసారి విమర్శలు పెరుగుతున్నాయివీళ్లే కాదు గతంలో మంచు లక్ష్మి, హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రమోట్ చేసిన బెట్టింగ్ యాప్స్ ఇష్యూస్ తెరపైకి వస్తున్నాయి. వారందరిపైనా చర్యలు తీసుకోవాల్సిందే అని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసిన వారిలో యాంకర్ శ్యామల కూడా ఉండడంతో ఆమెను అధికార ప్రతినిధి పోస్ట్ నుంచి వైసీపీ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు జనసేన నేత కిరణ్ రాయల్.ఆలిండియా గేమింగ్ ఫెడరేషన్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫాంటసీ స్పోర్ట్స్, పలు గేమింగ్ కంపెనీల సీఈఓలు, ఇంటర్నెట్ సర్వీసు ప్రొవైడర్లు, టెలికాం సర్వీసు ప్రొవైడర్లు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికాం ప్రతినిధులతో ఇటీవలే మీటింగ్ కూడా పెట్టి స్ట్రిక్ట్ గా చెప్పేశారు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌కు బానిసలై పలువురు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. గేమింగ్ సంస్థలు జియో ఫెన్సింగ్ పాటించకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. నిషేధిత గేమింగ్ యాప్‌ల్లో బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారిపై 1930కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పిలుపునిచ్చింది.

# ఆటోమొబైల్ మార్కెట్ ను శాసిస్తున్న భారత్

ముంబై, మార్చి 20, (న్యూస్ పల్స్) దేశంలో ఆటోమొబైల్ పరిశ్రమలో మారుతీ సుజుకీ అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ. ఇది ప్రధానంగా పేద మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని కార్లను విడుదల చేస్తుంది. ధర చాలా వరకు అందుబాటులో ఉంచడం దీని ప్రత్యేకత. అందుకే గత దశాబ్దాల కాలంగా కూడా మారుతీ అంటే ప్రజలకు ఎనలేని అభిమానం. కారు కొనాలని కోరిక ఉండి కొనలేక భాదపడుతున్న వారికీ మారుతీ తక్కువ ధరలోనే తన ప్రసిద్ధ మోడళ్లను అందిస్తూ సొంత కారు కలిగి ఉండాలనే కోరికను నెరవేర్చుతుంది. అమ్మకాల్లో ప్రతేడాది కూడా మొదటి స్థానంలో నిలవడం మారుతీకే చెందుతుంది. మార్కెట్లో చాలా కార్ల తయారీ కంపెనీలు ఉన్నప్పటికీ మారుతి సుజుకీ కార్లంటేనే మన దేశంలో చాలా మందికి ఇష్టం.సాధారణంగా ఏ రంగంలో అయినా పోటీ అనేది కామన్ గా ఉంటుంది. అయితే ఆటోమొబైల్ రంగంలో ఇది మరికాస్త ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే ఉత్పత్తి, ఆదాయం పొందడంలో ఎవరికీ వారు పోటీగానే ఉంటారు. ఆటోమొబైల్ రంగంలో ప్రధాన తయారీదారులుగా యూరోపియన్, అమెరికన్, జపనీస్, కొరియన్, చైనా దేశాలు అగ్రస్థానంలో ఉన్నాయి. ప్రపంచ ఆటోమొబైల్ పరిశ్రమలో అగ్ర స్థానంలో ఉన్న టాప్ కంపెనీలను గురించి తెలుసుకుందాం.

టయోటా : జపాన్లో అత్యధికంగా 40శాతం మార్కెట్ షేర్ తో టయోటా కార్లే ఉంటాయి. కిచిరో టయోడా 1937లో దీన్ని స్థాపించారు.ప్రస్తుతం మన ఇండియాలో మారుతి సుజుకీ భాగస్వామ్యంతో కార్లను విక్రయిస్తుంది.

మెర్సిడెస్ బెంజ్ : కాస్ట్లీ కార్లకు పెట్టింది పేరు మెర్సిడెస్ బెంజ్. జర్మనీకి చెందిన కార్ల్ బెంజ్, గొట్లి లీబ్ డెయిమ్లర్ మెర్సిడెస్ బెంజ్ ను నెలకొల్పారు. 1926లో ఈ కంపెనీ ఉత్పత్తి చేసిన తొలికారు మార్కెట్లోకి వచ్చింది.

బుగాటి : లగ్జరీ కార్లను ఉత్పత్తి చేయడంతో దీనికి సాటి మరొకటి లేదు. 1909లో ఫ్రాన్స్కి చెందిన ఎట్టోర్ బుగాటి ఈ కంపెనీని ఏర్పాటు చేశారు. స్పోర్ట్స్ కార్లను ఈ సంస్థ ఉత్పత్తి చేస్తుంటుంది.

బీఎండబ్ల్యూ : సెలబ్రిటీలు కోరుకునే కారు ఇది. కార్ల్ రాప్, గుస్తోవ్ ఓట్టో 1916లో జర్మనీలో బీఎండబ్ల్యూ కంపెనీనీ స్థాపించారు. ఈ సంస్థ ప్రారంభంలో ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్లను తయారుచేసేది.

లంబోరిని : స్టేటస్ సింబల్ గా కార్లను వాడాలనుకునే వారు ఈ కంపెనీ కార్లను కొనుగోలు చేస్తుంటారు. లంబోర్గిని మెర్రుష్సియో 1963లో ఇటలీలో స్థాపించారు. లగ్జరీ కార్లను ఈ సంస్థ ఉత్పత్తి చేస్తుంటుంది.

రోల్స్ రాయ్స్ : 1906లో బ్రిటిష్కి చెందిన చార్లెస్ రోల్స్, హెన్రీ రాయ్స్ రూపొందించిన లగ్జరీ కార్ల కంపెనీ ఇది. వీరి పేర్ల మీదుగానే రోల్స్ రాయ్స్ అయ్యింది. ఈ కార్లు ధరకు తగ్గట్లే రాయల్ లుక్ ను కలిగి ఉంటాయి.

ఆడి : జర్మనీకి చెందిన ఆగస్ట్ హోర్చ్ అనే వ్యక్తి 1909లో ఈ సంస్థను నెలకొల్పారు. ఫోక్స్ వాగన్ గ్రూప్ కు చెందిన సంస్థ ఇది.

టెస్లా : 2003లో మార్టిన్ ఎబహార్డ్, మార్క్ టార్పెన్నింగ్ కలిసి టెస్లాను స్థాపించారు. 2004లో ఎలాన్ మస్క్ టెస్లాలో పెట్టుబడిదారుడిగా చేరి 2008కి సీఈఓ స్థాయికి ఎదిగారు. ఇప్పుడు టెస్లా మస్క్ సొంతం.

ల్యాండ్ రోవర్ : 1947లో జాగ్వార్ ల్యాండ్ రోవర్ అనే వ్యక్తి బ్రిటన్లో ఈ కంపెనీని స్థాపించారు. తొలి కారు 1948లో మార్కెట్లోకి వచ్చింది. 2008లో టాటా ఈ సంస్థని కొనుగోలు చేసింది.

# పట్టణ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చింతకుంట శ్రీకారం

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 15 వ వార్డు చందపల్లిలో టియూఎఫ్ ఐడీసి ప్యాకేజి నెంబర్ – 7 ద్వారా రూ. 35,60,000 నిధులతో నూతనంగా నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డు పనులకు మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ పట్టణంలో మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులను అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభోత్సవం చేసుకున్న రోడ్డు పనులు గత వర్షాకాలంలో 15వ వార్డు ప్రజలు, స్కూల్ పిల్లలు, హాస్పిటల్ వెళ్లే వారు నడవాలంటే నడవలేని పరిస్థితి ఉండేదని తెలిపారు. త్వరలోనే సమస్య తీరనుందని పేర్కొన్నారు. కాగా ఈ నిధుల ద్వారా 500 మీటర్ల సిసి రోడ్డును ప్రారంభించుకోవడనీ జరిగిందని, అలాగే చందపల్లి నుండి తుర్కలమందికుంట వరకు ఇటీవలే బిటి రోడ్ పూర్తి చేసుకోగా దానికి లింక్ అయిన 500 మీటర్ల సీసీ రోడ్, బిటి రోడ్ సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. చందపల్లిలో దాదాపు మంచినీటి సరఫరా 90% పూర్తి చేయడం జరిగిందని, ఇంకా 10% సరఫరా ఏమైనా ఇబ్బంది ఉన్నట్లయితే పూర్తిగా మరమ్మతులు చేసి వేసవి కాలంలో మంచినీటి సరఫరా ఇబ్బంది లేకుండా చూస్తామని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో దాదాపుగా 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నార.

# నడ్డా వారసుడి కోసం ప్రయత్నాలు

న్యూఢిల్లీ, మార్చి 20, (న్యూస్ పల్స్) భారతీయ జనతా పార్టీ లో జాతీయాధ్యక్షుడు సహా వివిధ రాష్ట్రాల అధ్యక్ష పదవుల భర్తీ కోసం విస్తృతంగా కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే ఆలస్యమవుతూ వస్తున్న కొత్త అధ్యక్షుల ఎంపిక ప్రక్రియను కొత్త హిందూ సంవత్సరంలో పూర్తి చేసి ప్రకటించాలని ఆ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తోంది. కొత్త అధ్యక్షుడి పేరును ప్రకటించిన తర్వాత జరిగే బీజేపీ నేషనల్ కౌన్సిల్ సమావేశంలో కొత్త అధ్యక్షుడి ఎంపికకు ఆమోద ముద్ర వేయనున్నారు. ఈసారి బెంగళూరులో ఏప్రిల్ 18-20 తేదీల మధ్య నిర్వహించనున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అంటే ఈలోగా కొత్త జాతీయ అధ్యక్షుడి పేరును ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. మార్చి 30 తర్వాత కొత్త హిందూ సంవత్సరం మొదలవుతుంది. ఏప్రిల్ 2వ వారంలో కొత్త జాతీయాధ్యక్షుడి పేరును ప్రకటించి, ఆ తర్వాత జరిగే బీజేపీ నేషనల్ కౌన్సిల్ సమావేశంలో ఆమోద ముద్ర వేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం.బీజేపీలో జాతీయాధ్యక్షుడి ఎంపిక కోసం విస్తృతస్థాయి కసరత్తు ఉంటుంది. ఇందుకోసం దేశవ్యాప్తంగా కనీసం సగం రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. బీజేపీకి రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు మెట్రో నగరాల యూనిట్లు కలుపుకుని మొత్తం 36 రాష్ట్రాలున్నాయి. మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు అధ్యక్షుల ఎంపిక పూర్తి చేయాలి. అలా ఇప్పటి వరకు 13 రాష్ట్రాల్లో ప్రక్రియను పూర్తి చేసి రాష్ట్ర అధ్యక్షుల పేర్లను ప్రకటించగా.. త్వరలో పెద్ద రాష్ట్రాలైన ఉత్తర్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళతో పాటు తెలంగాణ, ఒడిశా, హర్యానా రాష్ట్రాల అధ్యక్షుల పేర్లను ప్రకటించనున్నట్టు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ఇప్పటికే దాదాపు పూర్తయిందని, ఇక కొత్త అధ్యక్షుల పేర్లను ప్రకటించడమే మిగిలి ఉందని పార్టీ నేతలు చెబుతున్నారు. పార్టీ రాజ్యాంగం ప్రకారం సగం రాష్ట్రాలకు సంస్థాగత ఎన్నికలను పూర్తిచేస్తేనే.. జాతీయాధ్యక్షుడి పేరును ప్రకటించాల్సి ఉంటుంది. త్వరలో ప్రకటించబోయే రాష్ట్రాలతో సగం రాష్ట్రాల సంఖ్యను పూర్తిచేసి, అప్పుడు కొత్త అధ్యక్షుడి పేరను ప్రకటించేందుకు బీజేపీ అగ్రనాయకత్వం సమాయమత్తమైంది.బీజేపీ జాతీయాధ్యక్షుడు సహా వివిధ రాష్ట్రాల అధ్యక్షుల ఎంపిక విషయంలో ఆ పార్టీ సైద్ధాంతిక మాతృసంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ పెద్దలతో పార్టీ అగ్రనాయకత్వం చర్చలు జరుపుతోంది. ప్రస్తుతం బెంగళూరులో ఆర్ఎస్ఎస్ జాతీయ ప్రతినిధి సభ సమావేశం జరుగుతోంది. నిజానికి ఈ కసరత్తు నవంబర్, డిసెంబర్ నెలల్లోనే జరగాల్సి ఉండగా.. కొన్ని రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు ఆలస్యం కావడం, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పార్టీ అగ్రనాయకత్వం నిమగ్నమవడం వల్ల జాప్యం జరిగింది. ప్రస్తుతం జరుగుతున్న కసరత్తులో ఆర్ఎస్ఎస్, బీజేపీ అనుబంధ విభాగాలైన ఏబీవీపీ నేపథ్యం కల్గినవారికే అధ్యక్ష పదవులు అప్పగించాలని సమాలోచనలు జరుగుతున్నాయి. ఇప్పటికే జరిగిన మండల, జిల్లా అధ్యక్షుల ఎన్నికల్లో 'సంఘ్' నేపథ్యం కల్గినవారికే ప్రాధాన్యత లభించింది. సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ఆలస్యమవడంలో ఇది కూడా ఒక కారణమని నేతలు చెబుతున్నారు. ఇప్పుడు రాష్ట్రాల అధ్యక్షుల విషయంలోనైనా, జాతీయాధ్యక్షుడి విషయంలోనైనా సరే 'సంఘ్' సిఫార్సులు, సూచనలకు ప్రాధాన్యత లభించే అవకాశం ఉంది.పంజాబ్ సహా మరికొన్ని రాష్ట్రాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు పార్టీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించారు. అయితే ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు, విద్యార్థి దశ నుంచి పార్టీలో కొనసాగుతున్న నేతలు, కార్యకర్తలకు మధ్య సమన్వయలోపం పెద్ద సమస్యగా మారింది. ఇది చివరకు ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలకు ఆస్కారం కల్గించిందని కూడా పార్టీ అధినాయకత్వం, ఆర్ఎస్ఎస్ అంచనా వేసింది. ఈ పరిస్థితుల్లో.. పార్టీ కార్యకర్తలతో సమన్వయం చేయగల్గిన సంఘ్ నేపథ్యం కలిగిన నేతలకే అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది.అయితే తెలంగాణ సహా మరికొన్ని రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్ష పదవి రేసులో ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరిన నేతలు కూడా ఉన్నారు. ఇప్పుడు సంఘ్ సూచనలు, బీజేపీ అగ్రనాయకత్వం సమాలోచనలు అందుకు భిన్నంగా ఉండడంతో ఆసక్తికర చర్చకు తెరలేపినట్టయింది..!

# కోతులు..బాబోయ్... కోతులు

**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి మార్చి 20** ఇప్పుడు పంటలు సాగు చేయాలంటే రైతులు భయపడుతున్నారు. వరి మినహా.. ఇతర పంటలు సాగు చేయాలేకపోతున్నారు. ఇప్పుడు వరిపై కూడా దాడి చేస్తున్నాయి. వరి చేలపై దాడి చేస్తున్న వానరాలు, పొట్ట దశలోనే తింటున్నాయి. కోతులు భయానికి.. కూరగాయాలతో పాటు వేరుశనగ, మొక్కజొన్న, కందులు, పెసర్లు, మినుములు లాంటి పంటలు వేయలేకపోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లావాసులకు కొత్త సమస్య తలెత్తుతోంది. దాదాపు 250కు పైగా గ్రామాల్లో కోతులు బెడద తీవ్రమైంది. ఇటీవల గ్రానైట్ తవ్వకాల కారణంగా కొండల్లో ఉండాల్సిన కోతులు గ్రామాల్లోకి చేరిపోయాయి. ఇక తిండి కోసం యుద్ధం చేస్తున్నాయి. ఈ రెండేళ్లలో వీటి సంతానం భారీగా పెరిగిపోయింది. మనుషుల కంటే.. కోతుల సంఖ్యనే ఎక్కువగా కనబడుతుంది.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గతంలో.. వేరుశనగ, మొక్కజొన్న, కంది, పెసర్లు, బబ్బెర్లు, మినుము, ఇతర ఆరుతడి పంటలను సాగు చేసేవారు. ఇటీవల మొక్కజొన్న మినహా మిగతా పంటలకు మద్దతు ధరను పెంచుతుంది కేంద్ర ప్రభుత్వం. అయితే ఈ పంటలను సాగు చేద్దామంటే, కోతులు ఇబ్బంది పెడుతున్నాయి. ఇలాంటి పంటలు సాగు చేసే అవకాశం ఉన్న ఎర్ర నేల భూములు కూడా.. నారుమల్లుగా మారిపోతున్నాయి. అంతేకాదు, ఇప్పుడు బీడుగా పెడుతున్నారు. భారీ వర్షం కురిస్తే మాత్రం నాటు వేయనున్నారు. ఆరు తడి పంటలు వేయాలంటేనే రైతులు జంకుతున్నారు.పంటపొలాలపై కోతులు దాడి చేసి నాశనం చేస్తున్నాయి. ఒక్క వేళా విత్తనాలు వేసిన వెంటనే తినేస్తున్నాయి. కష్టంగా కాపాడిన.. పంట చేతికి వచ్చే సమయంలో మళ్లీ దాడులు చేసే తినేస్తున్నాయి. దాదాపు ఇలాంటి పంటలను సాగు చేయడం మానేశారు రైతులు. ఒక కూరగాయల సాగు కూడా చేయడం లేదు. కూరగాయాలు చేతికొచ్చే సమయానికి.. మొత్తం తినేస్తున్నాయి కోతులు. చివరకు.. మిర్చిని కూడా తింపి కింద పడవేస్తున్నాయని రైతులు గోడు వెళ్లబోసుకుంటున్నారు. ముఖ్యంగా మానకొండూరు, తిమ్మాపూర్, శంకరపట్నం. చిగురుమామిడి, రామడుగు, గంగాధర, మల్యాల, కొడిమ్యాల తదితర మండలాల్లో అధికంగా ఉన్నాయి కోతులు.కోతుల భయానికి ఇతర పంటలు వేస్తున్నారు రైతులు. ఈ సంవత్సరం కోతుల ప్రభావం ఉన్న గ్రామాల్లో వరి మినహా.. ఇతర పంటలు వేయడం లేదు. పప్పుదినుసులకు మద్దతు ధర ఉన్నా.. సాగు చేసుకోలేని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలోనే కోతులను పట్టుకుని దట్టమైన ప్రాంతాల్లో వదిలిపెట్టాలని స్థానిక రైతులు కోరుతున్నారు. కోతుల కారణంగా కూరగాయాల సాగుతో పాటు వరి మినహా.. ఇతర పంటలను సాగు చేసుకోవడం లేదని రైతులు చెబుతున్నారు. కోతులను తరిమేసిన పంటలను కాపాడాలని రైతన్నలు వేడుకుంటున్నారు..

# క్రాస్ రోడ్స్ లో తీన్మార్ మల్లన్న



**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి మార్చి 20,** తీన్‌మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్. కాంగ్రెస్ పార్టీ నుంచి తాజాగా బహిష్కరణకు గురైన ఎమ్మెల్సీ. కులగణన సర్వేని బహిరంగంగా తగులబెట్టి అధిష్టానం ఆగ్రహానికి గురైన మల్లన్న, తేగేవరకూ లాగి చివరకు అధికార కాంగ్రెస్‌కు దూరమయ్యారు. కానీ ఎమ్మెల్సీ పదవికి మాత్రం రాజీనామా చేయబోనంటూ, అలా కంటిన్యూ అవుతున్నారు. ఇంతవరకూ అంతా బాగానే ఉంది. అయితే తాజా పరిణామాలు చూస్తుంటే ఈ ఎమ్మెల్సీ మల్లన్న, ఆ తీన్‌మార్ మల్లన్నేనా అనేంతలా పరిస్థితులు మారిపోయాయి. లేకా పరిస్థితులకు అనుకూలంగా మల్లన్న మారిపోయారా అనిపిస్తోంది ఆయనను దగ్గరగా గమనిస్తున్నవారికి. తాజాగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ తీర్మానం చేసింది. మండలికి పంపిన బిల్లు సైతం ఆమోదం పొందింది. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే..ఏ కులగణన సర్వే తప్పుల తడక అంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌పై దుమ్మెత్తిపోశాడో మల్లన్న, అదే కులగణన సర్వే ఆధారంగా బీసీలకు కేటాయించిన 42శాతం రిజర్వేషన్లకు మాత్రం మద్దతు తెలిపేశారు. బీసీ జనాభా సర్వేలో తగ్గించారు. లక్షల మంది బీసీలు, బతికున్న చనిపోయినట్లుగా సర్వేలో తప్పుడు లెక్కులు చూపించారు అంటూ రోజుల తరబడి ప్రచారం చేసిన మల్లన్నకు ఇప్పుడు ఏమైంది. కులగణన సర్వేపై ఆగ్రహంతో ఆ ప్రతులు కాల్చివేసి, బహిరంగంగా చేసిన విమర్శలే కదా మల్లన్నను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ అయ్యేలా చేసింది. జరిగిన నష్టం జరిగిపోయిన తరువాత ఇప్పుడు మళ్లీ సర్వే ఆధారంగా కేటాయించిన రిజర్వేషన్లపై మల్లన్న ఎందుకు మెత్తబడ్డారు. బీసీలకు మద్ధతుగా ఒక్క గొంతు అరచి గీపెట్టుకున్నా ఫలితం లేదు అనుకుని సర్దుకుపోయారా, లేక ఒకవేళ తాను బిల్లును వ్యతిరేకిస్తే ఎవరైతే తన బలంగా భావించి రాజకీయాల్లో సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నాడో అటువంటి బిసిలను దూరం చేసుకుంటే రాజకీయం మనుగడ కష్టమని భావించారా అనే విమర్శలు వినిపిస్తున్నాయి. అడిగింది ఎలాగో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇవ్వదు, ఇచ్చిన దానితోనే సర్దుకుపోదామని వెనక్కి తగ్గారు అనే వాదలు కూడా ఉన్నాయి. ఇలా మల్లన్న నాలుక మడతపెట్టడంపై రాజకీయ ప్రయోజనాలు ఎలా ఉన్నా... బిసిలకు వ్యతిరేకత లేకండా సేఫ్ గేమ్ అడుతున్నారని అర్ధమవుతోంది. తాజాగా కేటిఆర్‌ను మల్లన్న అసెంబ్లీ లాబీలో కలవడం పెనుదుమారం రేపింది. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నన్నాళ్లు రోజూ కేసిఆర్, కేటీఆర్,హరీష్‌రావు ఇలా గత ప్రభుత్వాన్ని తిట్టినతిట్టు తిట్టకుండా తన సోషల్ మీడియా వేదికపై దుమ్మెత్తిపోశారు మల్లన్న. ఆయన చేసిన ఆరోపణలు అన్నీఇన్నీ కాదు, ఒక్కమాటలో చెప్పాలంటే గత ప్రభుత్వం కూలిపోవడంలో మల్లన్న విమర్శలు సైతం కొంతవరకూ పని చేశాయి. ఇప్పుడు కేటీఆర్‌ను కలిసిన మల్లను చూస్తుంటే తీన్‌మార్ మల్లనేనా అనిపిస్తోంది. బిసి బిల్లుకు బిఆర్ఎస్ మద్ధతు కోరడంతోపాటు జంతర్‌మంతర్ దీక్షకు రావాలంటూ కేటీఆర్‌ను ఆహ్వానించడం, గతం గతః అన్నట్లు కేటీఆర్ సైతం నవ్వుతూ మల్లన్నతో మంతనాలు చేయడం చూస్తున్నవారు సైతం షాకైయ్యారు. బిఆర్ఎస్ మద్దతు ఎలాగో కాంగ్రెస్ కోరుతుంది. కానీ పని గట్టుకుని మల్లన్న కేటీఆర్‌ను కలవడం చూస్తుంటే బిఆర్ఎస్‌కు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారా అనే టాక్ కూడా వినిపిస్తో?ంది. ఇదిలా ఉంటే మల్లన్న తాజాగా వ్యహరిస్తున్న తీరుపై అనేక సందేహాలు లేకపోలేదు. రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన మల్లన్న ఉన్నట్లుండి ఎందుకిలా మారిపోయారు. బిఆర్ఎస్‌ను పొట్టుపొట్టున తిట్టి, రేవంత్కు జాన్ జిగిరి అయ్యాడు. మరి ఉన్నట్లుండి ఇలా రేవంత్‌కు రామ్‌రామ్ చెప్పి బిఆర్ఎస్ నేతలతో మంతనాలు చేయడానికి అంత వ్యక్తిగత కారణాలు లేవు. అలా అని బిసిల కోసమే అంటే ఇప్పుడు ఇచ్చిన రిజర్వేషన్‌తో సరిపెట్టకుంటూ సై అంటున్నారు. ఇలా ఇవన్నీ చూస్తుంటే రేవంత్ రెడ్డి చెప్పినట్లు మల్లన్న పొలిటికల్ గేమ్ ఆడుతున్నారు అందుకే కటీఫ్ చెప్పినట్లే చెప్పి, కార్యాచరణ మాత్రం అమలు చేస్తున్నారానే విమర్శలు వినిపిస్తున్నాయి

# 61 లక్షల ట్రావెల్ అలవెన్స్...

**హైదరబాద్ ప్రజాబలం ప్రతినిధి మార్చి 20,** తెలంగాణ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ కు నోటీసులు ఇచ్చేందుకు జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ సిద్ధమైంది. యూనివర్సిటీ నుంచి వాహన అద్దెకు తీసుకున్న నిధులపై అడిట్ విభాగం అభ్యంతరం తెలిపిది స్మితా సబర్వాల్ కు నోటీసులు ఇవ్వాలని యూనివర్సిటీ అధికారులు నిర్ణయించారని సమాచారం.

సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్‌ను అద్దె కారు వివాదం చుట్టుముట్టింది. ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్శిటికీ తన కారు అద్దె చెల్లింపు బిల్లులు పంపి డ్రా చేసుకున్నారని ఆడిట్‌లో తేలింది. కారుకు అద్దె పేరుతో యూనివర్శిటీ నుంచి రూ.61 లక్షల రూపాయలు బిల్లులు పెట్టి వసూలు చేసుకోవడంపై అభ్యంతరాలు మొదలయ్యాయి. ఇటీవల వర్శిటీలో నిధుల దుర్విని యోగం, అక్రమాలపై ప్రభుత్వం విచారణ జరిపిస్తోంది. ఈ విచారణలో స్మితా సభర్వాల్ కు రూ.61 లక్షలు చెల్లించినట్లు గుర్తించారు అధికారులు.వాహన అద్దె కింద తీసుకున్న రూ.61 లక్షల నిధులను తిరిగి చెల్లించాలని మరో రెండ్రోజుల్లో ఆమెకు అధికారులు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలుస్తోంది.2016 నుంచి 2024 వరకు సీఎంవో అదనపు కార్యదర్శిగా పనిచేసిన స్మితా సబర్వాల్ 90 నెలలకు గాను వాహన అద్దె కింద రూ. 61 లక్షలు తీసుకున్నారు. ఈ నిధులపై అభ్యంతం వ్యక్తం చేసిన ఆడిట్ విభాగం...న్యాయ నిపుణుల సూచనల మేరకు ఆమెపై చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు వెల్లడించారు. స్మితా సభర్వాల్ తీసుకున్న కారు టీఎస్ 08 ఈసీ 6345 వాహనం నాన్ టాక్స్ కాదు. ఎల్లో ప్లేట్ వాహనం కూడా కాదు. ఈ వాహనం ప్రైవేటు వ్యక్తిగత వాహనం. పవన్‌కుమార్ పేరిట ఉన్నట్లు ఆడిట్ విచారణలో తేలింది. సీఎంవో ఉన్న సమయంలో స్మితా సభర్వాల్ కార్యాలయం నుంచి ప్రతి నెలా వాహనం అద్దె రశీదులు రావడంతో వర్సిటీ యాజమాన్యం డబ్బులు చెల్లించినట్లు తేల్చింది.ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ పని తీరుపై తీవ్రమైన విమర్శలు వచ్చాయి. ఇటీవల జరిపిన విచారణలో కొన్ని అవకతవకలు జరిగినట్టు తేలాయి. అందులో స్మిత సబర్వాల్ అద్దె కారు వ్యవహారం కూడా ఉంది. స్మితా సభర్వాల్ వాహనం అద్దెపై ఆడిట్ అభ్యంతరం చేయడం నిజమేనని విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ తెలిపారు.ఏజీ ఆడిట్ ఆధారంగా అంతర్గత విచారణ జరిపించామని స్పష్టం చేశారు. ఈ వ్యవహారాన్ని విశ్వవిద్యాలయం పాలకవర్గం దృష్టికి వచ్చిందన్నారు. సమావేశంలో దీనిపై విస్తృతంగా చర్చించామని తెలిపారు. దీనిపై సమగ్ర నివేదిక ప్రభుత్వానికి సమర్పించనున్నామని వర్సిటీ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వం, న్యాయ నిపుణుల సూచనల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని పేర్కొన్నాయి.యూనివర్శిటీ అడిటింగ్ లో స్మితాసబర్వాల్ కు సంబంధించిన ఓ విషయం బయటపడింది. స్మితా సబర్వాల్ నెలకు రూ.63 వేలు వాహన అలెవెన్స్ తీసుకున్నట్లు అడిట్ అధికారులు గుర్తించారు. యూనివర్శిటీ నుంచి వెహికల్ అలవెన్స్ కింద మొత్తం 90 నెలలకు రూ.61 లక్షలు తీసుకోవడంపై ఆడిట్ అధికారుల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయంపై యూనివర్సిటీ బోర్డు మీటింగ్?లో అధికారులు చర్చించారు. స్మితా సబర్వాల్ వర్సిటీ నుంచి తీసుకున్న డబ్బులు తిరిగి రాబట్టాలని బోర్డు మీటింగ్ లో నిర్ణయించినట్లు సమాచారం.ఈ విషయంపై ప్రభుత్వానికి రెండు మూడు రోజుల్లో పూర్తి నివేదిక అందించనున్నారు. అనంతరం స్మితా సబర్వాల్? కు నోటీసులు జారీ చేసి నిధులు తిరిగి రాబట్టాలని వర్సిటీ అధికారులు యోచిస్తోన్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ హయాంలో కీలక పదవుల్లో ఉన్న స్మితా సబర్వాల్ ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలు విషయంలో విచారణ ఎదుర్కొంటున్నారు. తాజాగా యూనివర్శిటీ నిధుల వ్యవహారంలో స్మితా సబర్వాల్ పేరు వినిపిస్తుంది.

# హైడ్రాకు హైకోర్టు తలంటు...

## పెద్దవాళ్లవి మీకు కనపించవా...




**హైదరబాద్‌ప్రజాబలం ప్రతినిధి మార్చి 20,** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చారు. ఇప్పటికే వందల అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు నేలమట్టం చేశారు. అయితే హైడ్రా పూర్తిగా పక్షపాతంగా వ్యవహరిస్తుందని.. డబ్బున్న బిల్డర్లను వదిలేసి పేదల ఇండ్లను కూల్చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయమై పలువురు హైకోర్టును ఆశ్రయించగా.. పలు సందర్భాల్లో హైకోర్టు హైడ్రా తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. తాజాగా మరోసారి హైడ్రాపై తెలంగాణ హైకోర్టు ఫైరయిందిపేదలకు చెందిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయడంతో సరిపెట్టడం కాదని.. పెద్దల నిర్మాణాలను తాకి చూడాలని హైడ్రాను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేసింది. పేదలకు వర్తించే చట్టాలు పెద్దలకు వర్తించవా? అని నిలదీసింది. సంపన్నులకు ఏమైనా ప్రత్యేక చట్టాలున్నాయా అని ప్రశ్నించింది. రికివాడల్లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసి పేపర్లలో ఫొటోలు వేయించుకోవడం కాదని.. సంపన్నులు ఉండే దుర్గం చెరువు, మియాపూర్ చెరువుల్లో ఆక్రమణలనూ తొలగించాలని.. అప్పుడే ప్రజాప్రయోజనాలను పరిరక్షించినట్లవుతుందని అన్నారుహైదరాబాద్ శివారు రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్‌లోని పలు సర్వే నంబర్లలో ఉన్న 6.10 ఎకరాల స్థలానికి సంబంధించి అక్రమ నిర్మాణాలంటూ స్థానిక ఎమ్మార్వో జారీ చేసిన నోటీసులను సవాలు చేస్తూ షామ్స్ ఫాతిమాఖాన్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. వక్ఫ్ బోర్డు సీఈవో రాసిన లేఖ ఆధారంగా వాల్టా చట్టం కింద ఎమ్మార్వో నోటీసులు జారీ చేయటం చెల్లదని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. ప్రభుత్వ న్యాయవాది కలుగజేసుకొని.. మీరాలం చెరువు ఆక్రమణలపై ఇప్పటికే ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైందన్నారు. ఆ పిటిషన్‌లోని ఉత్తర్వుల ప్రకారం సదరు సర్వే నెంబర్లలోని ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.దీనిపై న్యాయమూర్తి జస్టిస్ భాస్కర్ రెడ్డి స్పందిస్తూ.. ఒకప్పుడు హైదరాబాద్ సిటీ ఆఫ్ లేక్స్‌గా ఉండేదని.. అప్పుడు 2,200 చెరువులుటే ప్రస్తుతం 180 కూడా లేవని అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుతం చెరువుల పరిరక్షణకు హైడ్రా చర్యలు తీసుకుంటోందని.. కాకపోతే మురికివాడల్లోని పేదల అక్రమ నిర్మాణాలనే కాకుండా పెద్దలు చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చాలని సూచించింది. అప్పుడే ప్రజలకు మేలు చేసినట్లవుతుందన్నారు. మీరాలం చెరువుకు సంబంధించి పిటిషనర్ అభ్యంతరాలు లేవనెత్తగా.. ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్త సర్వే నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. ఆ భూమి వక్ఫ్‌బోర్డుదని తేలితే ఆక్రమణల తొలగింపు బాధ్యతలను హైడ్రాకు కాకుండా వక్ఫ్‌బోర్డుకు వదిలేయాలంటూ పిటిషన్‌పై విచారణను హైకోర్టు మూసేసింది.


# గజ్వేల్ లోనూ రచ్చ....

**మెదక్‌ప్రజాబలం ప్రతినిధి మార్చి 20,** ఎమ్మెల్యేగా గెలిచా. లక్షల్లో జీతం తీసుకుంటా. ప్రతిపక్ష నేతగా ఉంటా. ఫాంహౌజ్‌లోనే పడుకుంటా. అసెంబ్లీకి రాను. ప్రజల్లోకి రాను. గజ్వేల్ సమస్యలు పట్టించుకోను. అంతా నా ఇష్టం. నన్ను ఎవర్రా అడిగేది. ఇలా దొరతనంతో విర్రవీగే రోజులు పోయాయి. ప్రజలు తిరగబడే గడియలు వచ్చాయి. కేసీఆర్ అయితే ఏంది? గులాబీ దళపతి అయితే మాకేంది? మా ఎమ్మెల్యే.. మమ్మల్ని పట్టించుకోడా? అంటూ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై తిరగబడుతున్నారు గజ్వేల్ ప్రజలు.అవును, ప్రజలకు విసుగొచ్చింది. గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిపించుకుని ఏడాది దాటేసింది. గడిచిన ఏడాదిలో ఒక్కటంటే ఒక్కసారి కూడా ఫాంహౌజ్ గడీ దాటి బయటకు వచ్చింది లేదు. స్థానిక ప్రజలను కలిసింది లేదు. వారి గోడు విన్నది లేదు. ఎమ్మెల్యేగా జీతం మాత్రం తీసుకుంటున్నారు. ఆ జీతం సొమ్ము 50 లక్షలకు పైనే ఉందని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు కూడా. ఆ ప్రకటన చూశాక.. గజ్వేల్ ప్రజల్లో అసహనం తలెత్తింది. మా పన్నులతో జీతం తీసుకుంటూ.. మా ఎమ్మెల్యేగా పదవి అనుభవిస్తూ.. మమ్మల్ని పట్టించుకోరా అంటూ.. గజ్వేల్ క్యాంప్ ఆఫీసును ముట్టడించారు స్థానికులు ఉ మల్లన్నసాగర్ నిర్వాసితులు.కేసీఆర్ క్యాంప్ కార్యాలయానికి టూలెట్ బోర్డు తగిలించారు. అంటే, ఆఫీసుకు కేసీఆర్ రారు కాబట్టి ఖాళీగా ఉన్నట్టే. అందుకే టూలెట్ బోర్డు పెట్టారు. వాంటెడ్ గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ అంటూ మరో బోర్డు కూడా గేటుకు కట్టారు. కేసీఆర్ కనిపించడం లేదు. మిస్సింగ్. అందుకే, వాంటెడ్ కేసీఆర్ అంటూ గజ్వేల్ పబ్లిక్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలతో బీజేపీ శ్రేణులు కూడా కలిసిరావడంతో.. కేసీఆర్ క్యాంప్ ఆఫీసు దగ్గర రచ్చ రచ్చ అయింది. ఇష్యూ పొలిటికల్ టర్న్ తీసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు ఎంట్రీ ఇచ్చి.. బీజేపీ కార్యకర్తలను, ప్రజలను కంట్రోల్ చేశారు.గజ్వేల్ ఇంత జరుగుతుంటే.. ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త కూడా స్పందించలేదు. కేసీఆర్ అంటే పార్టీ కేడర్ కు కూడా విసుగు పుట్టేసింది. తమకు అందుబాటులో ఉండని లీడర్ తమకెందుకు అనే నిర్ణయానికి వచ్చేశారు. గులాబీ బాస్ పై సొంత పార్టీలోనే తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది. ఇప్పటికిప్పుడు గజ్వేల్ లో ఎన్నికలు వస్తే కేసీఆర్ కు డిపాజిట్ వచ్చుడు కూడా కష్టమే అంటున్నారు. అంతగా కేసీఆర్ పై వ్యతిరేకత నెలకొంది గజ్వేల్‌లో.గజ్వేల్‌లోనే అని కాదు. తెలంగాణ వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందంటున్నారు. ఎన్నికలు అయ్యాక కేసీఆర్ ముఖం చూసిన వారు ఏ కొద్దిమందో. పబ్లిక్ లోకి రావాలంటే భయపడుతున్నారో.. ఓటమితో ముఖం చెల్లడం లేదే ఏమో.. కేసీఆర్ ఉనికే లేదు. అటు అసెంబ్లీలో మాట్లాడరు.. ఇటు ప్రజాక్షేత్రంలోకి రారు. గత పాలనలో జరిగిన లక్షల కోట్ల అవినీతి.. చేసిన అప్పులు.. ఫోన్ ట్యాపింగ్ అరాచకాలు.. కరెంట్, రేస్ కార్ స్కాంలు.. ఇలా ఎన్ని విమర్శలు ముంచెత్తుతున్నా.. సీఎం రేవంత్ రెడ్డి ఎంతగా మాటలతో అటాక్ చేస్తున్నా.. కేసీఆర్ లో మాత్రం ఉలుకూలేదు.. పలుకూలేదు. అనేది నన్ను కాదులే అన్నట్టు ఫాంహౌజ్‌లో పడుంటున్నారు. ఆయన తరఫున కేటీఆర్, హరీశ్ రావులు మైకుల ముందు మాట్లాడుతున్నా.. గత అరాచకాలపై గళం విప్పాల్సింది కేసీఆరేగా. కొడుకు, అల్లుడు కాదుగా.. అనేది అధికారపక్షం వెర్షన్. ఇలా పొలిటికల్ ఫైట్ ఎలా ఉన్నా.. ఇప్పుడు గజ్వేల్ ప్రజల్లోనూ తిరుగుబాటు వస్తుండటం.. కేసీఆర్ క్యాంప్ ఆఫీసు ముట్టడించడం చిన్నవిషయమేమీ కాదు. ఈ అలజడి ముందుముందు ఉప్పెనలా మారి తెలంగాణ వ్యాప్తంగా కేసీఆర్‌పై తిరుగుబాటు రావడం ఖాయంగా కనిపిస్తోంది.

# చికెన్, మటన్ లలో కల్తీ...

హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి మార్చి 20, ఆదివారం వచ్చిందంటే చాలు చాలా మందికి ముక్కలేనిదే ముద్ద దిగదు. మాంసాహారులకు ఇష్టమైన చికెన్, మటన్, చేపలు వీటిలో ఏదో ఒకటి ఆ రోజు ఇంట్లో ఉడకాల్సిందే. ఆదివారం వచ్చిందంటే మాంసం ప్రియులు ఉదయం నుంచే ఆ దుకాణాలు ముందు బారులుదీరుతుంటారు. కొన్ని చోట్ల అయితే పొడవాటి క్యూలు దర్శనం ఇస్తుంటాయి. ఇటీవల బర్డ్ ఫ్లూ భయం ఎక్కువగా ఉండడంతో చాలా మంది చికెన్ కు బదులు మేక మాంసం కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. దీనిని సొమ్ము చేసుకునేందుకు కొందరు వ్యాపారులు కనీస ప్రమాణాలు పాటించకుండానే మాంసం విక్రయిస్తున్నారు. అసలు ఆ జీవాలు సురక్షితమేనా.. పోనీ కోసిన మటన్ అన్నా ఫ్రెష్ దేనా అన్నది వినియోగదారులు ఓ సారి పరిశీలించాలి.మాంసాహారులకు ఇష్టమైన చికెన్, మటన్లను కల్తీ చేస్తూ కొంతమంది ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇలాంటి వారి షాపులపై జీహెచ్ఎంసీ అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. పలుమార్లు హెచ్చరించినప్పటికీ నిబంధనలు పాటించని షాపులను అధికారులు సీజ్ చేస్తున్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో లైసెన్స్ లేకుండా మాంసం దుకాణాలు నిర్వహిస్తున్న వాటిని జీహెచ్ఎంసీ ఉన్నతాధికారుల బృందం కొన్ని చోట్లు భారీ ఎత్తున మాంసాన్ని పట్టుకుని సీజ్ చేశారు.బర్డ్‌ఫ్లూ భయం పెరిగిపోవడంతో ప్రజలు జీవాలు, చేపల మీద ఆసక్తి చూపిస్తున్నారు. అదే అదునుగా కొందరు రూల్స్ అతిక్రమించి విక్రయాలు చేస్తున్నారు. కిలోకు ఏకంగా ధర రూ.100-200 పెంచేశారు. ఎక్కడో కోసి నగరానికి తీసుకొచ్చి దుకాణాల్లో విక్రయిస్తున్నారు.అసలు అవి బతికి ఉన్నాయా.. లేక చనిపోయిన వాటిని తెచ్చి అమ్ముతున్నారా అన్న విషయం కూడా గోప్యమే.హైదరాబాద్ మంగళహాట్ చిస్తీ చమాన్ లో ఓ మేక మాంసం దుకాణం పై సౌత్ వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్, జీహెచ్ఎంసీ సర్కిల్ 14 ఫుడ్ సేఫ్టీ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి మహమ్మద్ అఫ్రోజ్ (40)అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద పాయ, తలకాయ, బ్రెయిన్, కిడ్నీ, మేక గొర్రె లివర్ సుమారు 12 టన్నుల బీఫ్ స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ దాదాపు రూ.8లక్షల వరకు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. అఫ్రోజ్ చెడిపోయిన మేక గొర్రెల మాంసాన్ని చిస్తీ చమాన్ లోని దుకాణం లో ఫ్రిజ్ లో నిల్వ చేసి తక్కువ ధరకే హోటళ్లు, శుభకార్యాలకు సప్లై చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# నేడు ప్రపంచ అటవీ దినోత్సవం




ప్రపంచ అటవీ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 21 న నిర్వహిస్తారు. 2012, నవంబరు 28న యునెస్కో వారిచే తీర్మానించబడిన ప్రపంచ అటవీ దినోత్సవం, 2013 మార్చి 21న తొలిసారిగా నిర్వహించబడింది. ప్రస్తుత మరియు ముందు తరాల వారికి అడవుల ప్రాముఖ్యత, ప్రయోజనాలను తెలియజేయడంకోసం ఈ దినోత్సవం రోజున వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు. అంతర్జాతీయ అటవీ దినోత్సవం నవంబర్ 28, 2013న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానం ద్వారా మార్చి 21వ తేదీన స్థాపించబడింది. ప్రతి సంవత్సరం, వివిధ కార్యక్రమాలు జరుపుకుంటారు మరియు అన్ని రకాల అడవుల ప్రాముఖ్యతపై అవగాహన పెంచుతారు , మరియు ప్రస్తుత మరియు భవిష్యత్తు తరాల ప్రయోజనాల కోసం అడవుల వెలుపల చెట్లు. అంతర్జాతీయ అటవీ దినోత్సవం రోజున అడవులు మరియు చెట్లతో కూడిన చెట్ల పెంపకం ప్రచారాలు వంటి స్థానిక, జాతీయ మరియు అంతర్జాతీయ కార్యకలాపాలను నిర్వహించడానికి ప్రయత్నాలను చేపట్టాలని దేశాలు ప్రోత్సహించబడ్డాయి. అడవులపై ఐక్యరాజ్యసమితి ఫోరమ్ యొక్క సెక్రటేరియట్ , సహకారంతోఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ , ప్రభుత్వాలు, అడవులపై సహకార భాగస్వామ్యం మరియు అంతర్జాతీయ, ప్రాంతీయ మరియు ఉపప్రాంతీయ సంస్థల సహకారంతో ఇటువంటి కార్యక్రమాల అమలును సులభతరం చేస్తుంది . అంతర్జాతీయ అటవీ దినోత్సవం మొదటిసారిగా మార్చి 21, 2013న నిర్వహించబడింది.ప్రతి సంవత్సరం 13 మిలియన్ హెక్టార్ల (32 మిలియన్ ఎకరాలు) కంటే ఎక్కువ అడవులు పోతున్నాయి, ఈ ప్రాంతం దాదాపు ఇంగ్లండ్ పరిమాణంలో ఉంటుంది . అడవులు వెళ్ళినట్లే, అవి స్వీకరించే వృక్ష మరియు జంతు జాతులు కూడా వెళ్తాయి - మొత్తం భూసంబంధమైన జీవవైవిధ్యంలో 80% . మరీ ముఖ్యంగా, వాతావరణ మార్పులో అడవులు కీలక పాత్ర పోషిస్తాయి. అటవీ నిర్మూలన వల్ల ప్రపంచంలోని 12-18 శాతం కార్బన్ ఉద్గారాలు - ప్రపంచ రవాణా రంగం నుండి వచ్చే మొత్తం సీఓ 2 కి దాదాపు సమానం. అంతే కీలకమైన, ఆరోగ్యకరమైన అడవులు ప్రపంచంలోని ప్రాథమిక ' కార్బన్ సింక్‌లలో ' ఒకటి. నేడు, అడవులు ప్రపంచంలోని 30% కంటే ఎక్కువ భూమిని ఆక్రమించాయి మరియు 60,000 కంటే ఎక్కువ చెట్ల జాతులను కలిగి ఉన్నాయి, ఇంకా గుర్తించబడలేదు. ప్రపంచంలోని దాదాపు 1.6 బిలియన్ల పేద ప్రజలకు అడవులు ఆహారం, పీచు, నీరు మరియు ఔషధాలను అందిస్తాయి.

## వర్గీకరణలో రెల్లి కులస్తులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలి...

### రాష్ట్ర రెల్లి సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ పల్లి వెంకటేశ్వరరావు

విశాఖపట్నం ఎస్సీ వర్గీకరణలో రెల్లి కులస్తులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పిం చాలని రాష్ట్ర రెల్లి సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ బోసు పల్లి వెంకటేశ్వర రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు విశాఖ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ న్యాయం చేస్తుందని రెల్లి కులస్తులం దరూ టిడిపికి ఓటు వేశారన్నారు. తెరపైకి ఎస్సీ వర్గీకరణ వచ్చిందని, ఇందులో తమ రెల్లి కులస్తులకు న్యాయం జరగలేదన్నారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు గెలిస్తే న్యా యం చేస్తారని చూశామని తెలిపా రు. ఈ నెల 20 నుండి నల్ల బ్యాడ్జీ లు ధరించి ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని తమ కులస్తులు కార్య క్రమం చేపట్టనున్నారని వెల్లడించా రు. ఇందులో భాగంగా అన్ని సంఘాలతో కలిపి జేఏసి ఏర్పాటు చేశామని, ఈ బాధ్యతలను నీలాపు వెంకటేశ్వరరావుకు అప్పగించడం జరిగిందన్నారు.

## ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తు న్నాం...

### మెగా డీఎస్సీ ప్రకటించి భర్తీ చేయాలి-ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు

### డాక్టర్ మున్నంగి నాగరాజు

విశాఖపట్నం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఈ నెల 15న షెడ్యూల్ కులాల వర్గీకరణపై రాష్ట్ర క్యాబి నెట్ తీర్మానం చేశారని, దీనిని స్వాగతిస్తున్నామని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంజూరి దీపక్ ఆధ్వ ర్యంలో విశాఖ విజేఏఫ్ ప్రెస్ లో మీడియా సమావేశం నిర్వహిం చారు.ఈ మేరకు మున్నంగి నాగ రాజు మాట్లాడుతూ మాదిగ జాతి చిరకాల ఆకాంక్ష షెడ్యూల్ కురాల వర్గీకరణ నెరవేర్చే విషయంలో ఆగస్టు 1న జస్టిస్ చంద్ర చూడు నాయకత్వంలో ఏడుగురు సభ్యు లతో రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణలో రాష్ట్ర ప్రభుత్వాలే వర్గీకరణ చేసుకోవచ్చని సంచల నాత్మక తీర్పును ఇచ్చినట్టు తెలి పారు.రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో తిరిగి 59 ఉప కులాల్లో జనాభా ప్రాతిపదికన సంక్షిప్తంగా నివేదిక తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి రిపోర్టు అందించారని తెలిపారు. రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ రిపోర్టుపై రాష్ట్ర ప్రభుత్వము, నివేదికను అధ్యయనం చేయ డానికి ఒక సబ్ కమిటీని నియ మించారన్నారు.

## ముత్యాలమ్మ పాలెంలో విలువల బడి కార్యక్రమం

అనకాపల్లి జిల్లా పరవాడ మండ లం ముత్యాలమ్మపాలెం గ్రామంలో విద్యార్థులకు విలువలతో కూడిన విద్య ను అందించాలనే లక్ష్యంతో విలువల బడి కార్యక్రమాన్ని జెడి ఫౌండేషన్ ప్రారంభిం చింది. సీబీఐ మాజీ జేడీ వి.వి. లక్ష్మీనా రాయణ పిలుపు మేరకు, జెడి ఫౌండేషన్ ఉత్తరాంధ్ర కన్వీనర్ కారుమూడి అను ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిం చబడింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్న కారుమూడి అను మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లల తల్లిదండ్రులు ఉపాధి కోసం బయటకు వెళ్లడం వల్ల, తెలివైన విద్యార్థులు కూడా చదువులో వెనుకబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు పరిష్కారంగా,గ్రామీణ ప్రాంతా ల విద్యార్థులకు విద్యతో పాటు జీవన విలువలను బోధించే ఉద్దేశ్యంతో ఈ విలువల బడిను ప్రారంభించి నట్లు తెలి పారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాతా, గ్రామ పెద్ద ముత్యాలు, జెడి ఫౌండేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## బోరు కోసం అన్నదమ్ముల ఘర్షణ

### ఐదుగురికి గాయాలు

మెదక్ శివ్వంపేట (మం) తిమ్మాపూర్ లో బోరు అన్నదమ్ముల మధ్య చిచ్చుపెట్టింది. ఇంటి వద్ద బోరు వేసే విషయంలో అన్నదమ్ములు బాలయ్య, భిక్షపతి కుటుంబీకుల మధ్య కొట్లాట జరిగింది. బాలయ్య ఇంటిపై అర్ధరాత్రి గొడ్డళ్లు, కొడవళ్లు, రాళ్లతో సోదరుడు బిక్షపతి కుమారులు దాడికి దిగారు. ఘటనలో బాలయ్య కుటుంబానికి చెందిన ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. బాధితులు సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దాడి జరిగిన సమయంలో 100 కు డయల్ చేసిన పోలీసులు స్పందించలేదని బాధితుల ఆరోపణ.

# మహా నగరానికి నీటీ గండం



హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి మార్చి 20, విశ్వనగరం హైదరాబాద్‌లో తాగునీటి సమస్య రోజురోజుకీ తీవ్రమవుతోంది, ముఖ్యంగా వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో ఈ సమస్య మరింత ఆందోళనకరంగా మారుతోంది. నగరానికి నీటి సరఫరా ప్రధానంగా నాగార్జున సాగర్, మంజీరా, కృష్ణా, గోదావరి వంటి జలాశయాలపై ఆధారపడి ఉంది. అయితే, ఈ జలాశయాల్లో నీటి మట్టాలు తగ్గడం, భూగర్భ జలాలు అడుగంటడం, అకాల వర్షాలు లేకపోవడం వంటి కారణాలతో తాగునీటి కొరత ఏర్పడే ప్రమాదం పొంచి ఉంది. మార్చి నాటికి, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు అధికారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రజలను కోరుతున్నారు. జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సరఫరా చేస్తున్న నీటి కంటే అదనంగా అందించే సామర్థ్యం లేదని తెలిపారు. భూగర్భ జలాలు తగ్గిన ప్రాంతాల్లో వాటర్ ట్యాంకర్ల డిమాండ్ పెరుగుతోందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు కాలనీల్లో ఇప్పటికే నీటి ఎద్దడి మొదలైందని, కొన్ని చోట్ల జలమండలి సరఫరా సరిపడక ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోందని నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.హైదరాబాద్ మహానగరంలో భూగర్భ జలాలు అంతకంటే రెట్టింపు వేగంతో అడుగంటిపోతున్నాయి. తాజా సర్వే దీనికి సాక్ష్యంగా నిలుస్తోంది. ఔటర్ రింగ్ రోడ్డు వరకు సుమారు 948 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో జలమండలి సాంకేతిక నిపుణులతో నిర్వహించిన సర్వేలో, కేవలం 27 చదరపు కిలోమీటర్లు మినహా మిగిలిన 921 చదరపు కిలోమీటర్లలో భూగర్భ జలాలు ప్రమాదకర స్థాయిలో తగ్గిపోయినట్లు నివేదికలో తెలిపారు. హైటెక్ సిటీ, మాదాపూర్, శేరిలింగంపల్లి, కూకట్పల్లి మొదలైన 15 డివిజన్లలో అత్యధికంగా 4.5 లక్షల వాటర్ ట్యాంకర్లను 22,000 మంది పదేపదే బుక్ చేసుకున్నట్లు రికార్డులు వెల్లడించాయి. హైదరాబాద్ చరిత్రలో ఇంతవరకు ఎన్నడూ లేని విధంగా ట్యాంకర్లు ఇంత భారీ సంఖ్యలో బుక్ కావడం గమనించిన అధికారులు, భూగర్భ జలాలపై సర్వేలు చేపట్టారు. ఈ సర్వేలో ఆశ్చర్యకర వాస్తవాలు బయటపడ్డాయి. హైటెక్ సిటీ పరిసరాల్లోని ఐక్యా చుట్టూ దాదాపు 5 కిలోమీటర్ల వ్యాసార్థంలో వర్షపు నీరు భూమిలోకి ఇంకే పరిస్థితి దాదాపు లేనట్లు అధికారులు గుర్తించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది వర్షపాతం ఎక్కువగా నమోదైనప్పటికీ, సిమెంట్ టాపింగ్‌లు, ఇంకుడు గుంతలు లేకపోవడంతో పడిన వర్షం నీరంతా డ్రైనేజీ రూపంలో మూసీ నదిలోకి వెళ్లిపోతోంది.ప్రతిరోజూ 11 వేల ట్యాంకర్లను నగరవాసులు బుక్ చేస్తున్నారు, ఇది గతంతో పోలిస్తే 100% కంటే ఎక్కువ డిమాండ్‌ను సూచిస్తోంది. హైటెక్ సిటీ, శేరిలింగంపల్లి, కూకట్పల్లి, నిజాంపేట్, ప్రగతి నగర్, మాదాపూర్, మణికొండ, ఎస్సార్ నగర్ వంటి ప్రాంతాల్లో ట్యాంకర్ల డిమాండ్ అత్యధికంగా ఉంది. భూగర్భ జలాలు తగ్గిపోవడంతో అపార్ట్‌మెంట్లలోని బోర్లు పనిచేయడం లేదు, ఫలితంగా ఈ ప్రాంతాలు పూర్తిగా జలమండలి ట్యాంకర్లపై ఆధారపడుతున్నాయి. ఔటర్ రింగ్ రోడ్డు వరకు నీటి సరఫరా కోసం జలమండలి ప్రస్తు తం 81 వాటర్ ఫిల్లింగ్ స్టేషన్లను నిర్వహిస్తోంది. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మరో 17 స్టేషన్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. 2024లో హైదరాబాద్ నగరానికి 586 ట్యాంకర్లతో సరఫరా జరిగితే, ప్రస్తుతం 678 ట్యాంకర్లను ఉపయోగిస్తోంది. ఈ అదనపు డిమాండ్‌ను తీర్చేందుకు జలమండలి సిబ్బందిని కూడా నియమించింది.ఈ సంక్షోభానికి పరిష్కారంగా, ప్రభుత్వం మిషన్ భగీరథపథకం ద్వారా నీటి సరఫరాను మెరుగుపరిచే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, వేసవిలో డిమాండ్ పెరిగే కొద్దీ ఒత్తిడి పెరుగుతోంది. అదనంగా, చెరువులు, కాలువల ఆక్రమణలు తొలగించడం, వర్షపు నీటి సంరక్షణను ప్రోత్సహించడం వంటి చర్యలు చేపడుతున్నారు. అయినప్పటికీ, నీటి వినియోగంలో ప్రజల సహకారం లేకుండా ఈ సమస్యను అధిగమించడం కష్టమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముందస్తు జాగ్రత్తగా, నీటిని వృథా చేయకుండా ఉపయోగించడం, రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడం, చిన్నపాటి నీటి నిల్వలను ఏర్పాటు చేసుకోవడం వంటివి ప్రజలు చేయాల్సి ఉంది. లేకపోతే, రాబోయే నెలల్లో హైదరాబాద్‌లో తాగునీటి ముప్పు తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిపలువురికి గాయాలు





మెదక్ పెద్ద శంకరంపేట ప్రజాబలం ప్రతినిధి (మం) కొలపల్లి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న ట్రావెల్స్ బస్సుని డిసిఎం ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు నారాయణమ్మ(50), సూరపమ్మ(60). మరో పదకొండు మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా మారింది. క్షతగాత్రులను జోగిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బస్సులో ఉన్నవారంతా విజయనగరం వాసులుగా గుర్తించారు. వీరంతా తుల్జాపూర్ నుంచి శ్రీశైలం వెళ్తుండగా ఘటన జరిగింది.

## కలెక్టర్ హాస్టల్ నిద్ర కార్యక్రమం

ప్రజాబలం ప్రతినిధి యాదాద్రి 10 వ తరగతి విద్యార్థులు భయాందోళనకు గురికాకుండా కష్టపడి చదివిపరిక్షలు వ్రాసి తల్లి తండ్రులకు మరియు గురువులకు జిల్లాకు మంచి పేరు తేవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.

హాస్టల్ నిద్ర కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో ఎస్సీ బాలుర వసతి గృహంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు బస చేయనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్సి బాలుర హాస్టల్ లో కలియ తిరిగి విద్యార్థులతో ముఖా ముఖి కార్యక్రమం నిర్వహించారు. పదవ తరగతి పరిక్షలు పురస్కరించుకొని హాస్టల్ విద్యార్థులకు పరిక్ష సామాగ్రీ పరిక్ష ప్యాడ్, పెన్నులు, స్కెలు విద్యార్థులకు అందజేశారు. అనంతరం రోజు వారి దినచర్యను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాన్యమైన భోజనం అందించడం జరుగుతుందా అని అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ వంట గది, స్టోర్ రూమ్ కూరగాయలు బియ్యం నిల్వ ఉంచే స్థలాలను, గధులను, పరిసారాల ను పరిశీలించారు, విద్యార్థులతో మమేకమై వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించి చక్కగా చదువుకుని ఉన్నత విలువలతో తమ లక్ష్యాలను సాధించాలని తెలిపారు సబ్జెక్టుల వారీగా సాధన చేయించి విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేల సన్నంతమవ్వాలని విద్యార్థులు లక్ష్యాలుల నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని మానసిక ఒత్తిడిని దరిచేరినివద్దని 10 ఫలితాలు విద్యార్థులు భవిష్యత్తుకు తొలిమెట్టు అని అన్నారు. పదవ తరగతిలో 10/10 జీపీయే సాధించాలని జిల్లాకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచనలు చేశారు. స్టడీ అవర్స్ అనంతరం విద్యార్థులతో కలిసి ముచ్చటిస్తూ బాగా చదువుకోవాలని జీవితంలో ఎంచుకున్న మంచి బాటలో ప్రయాణించాలని పిల్లలు కన్న కలలు సహకారం కావాలని ఆకాంక్షిస్తూ హాస్టల్ లో నిద్రించారు.

## జోగులాంబ ప్రధాన ఉప అర్చకుడిపై క్రమశిక్షణ చర్యలు

ప్రజాబలం ప్రతినిధి జోగులాంబ గద్వాల ఐదవ శక్తి పీఠం అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాల ఉప ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ పై క్రమశిక్షణ చర్యలు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే విజయుడు ఫ్యామిలీ తో ఉండగా ఫోటోలు తీయడం..ఆలయంలో అవినీతి ఆరోపణల పై దేవాదాయ శాఖ క్రమశిక్షణ చర్యలుకు ఉపక్రమించింది. చర్యలు తీసుకోవాలని ఈఓ కు అడిషనల్ కమిషనర్ శ్రీనివాస రావు ఆదేశాలు ఇచ్చారు. .

## నకిలీ సీఎంవో అధికారి అరెస్టు

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం సర్కిల్ కార్యాలయం లో డీఎస్పీ రవిచంద్ర మీడియాతో మాట్లాడారు. ముఖ్య మంత్రి కార్యాలయం లో అధికారిని అంటూ బురిడీ కొట్టించిన ఊరకరణం జగన్ అనే వ్యక్తి ని అరెస్ట్ చేసాం. ప్రభుత్వ అనుమతులు లేకుండా పోలీస్ సైరన్, ఎమ్మెల్యే, ఎంపీ, స్టిక్కర్స్ వేసుకుంటే చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే వివిధ రకాల సెక్షన్ లతో అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపామని వెల్లడించారు.


# గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో “శక్తి యాప్” పై అవగాహన కార్యక్రమం



ఏలూరు గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో గురువారం పోలీసులు “శక్తి యాప్” పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం. సుబ్బారావు. సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ విద్యార్థినులకు శక్తి యాప్ వినియోగం, దాని ప్రాముఖ్యత, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించుకోవాలనే అంశాలపై విశదంగా అవగాహన కల్పించారు. మహిళల భద్రతను మెరుగుపరిచేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ఈ యాప్, అత్యవసర సందర్భాల్లో కేవలం ఒక్క క్లిక్తో పోలీసులకు సమాచారం చేరేలా రూపొందించబడిందని అధికారులు వివరించారు.

??ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఎం. సుబ్బారావు మాట్లాడుత మహిళలు తమ భద్రతకు సంబంధించిన సమస్యలను భయపడకుండా, సంకోచం లేకుండా పోలీసులకు తెలియజేయాలని, శక్తి యాప్ ద్వారా ఎలాంటి పరిస్థితుల్లోనైనా తక్షణ సహాయం పొందవచ్చని, ఏదైనా అసౌకర్యం లేదా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు, మహిళా పోలీస్ అధికారులు తదితరులు పాల్గొని, శక్తి యాప్ వినియోగంపై ప్రాముఖ్యతను తెలియచేసారు.

## బెట్టింగ్ బాకీలు తీర్చలేక మాజీ వాలంటీర్ ఆత్మహత్య



నంద్యాల మాజీ వాలంటీర్ ఆత్మహత్య కలకలం రేపుతోంది. జిల్లా లో ఆన్ లైన్ బెట్టింగ్ యువకుడి ఉసురు తీసింది. బెట్టింగ్ ఊబిలో పడి తెరుకోలేక అప్పు మీద అప్పు చేసి తీర్చేందుకు స్తోమత లేక చివరికి ఆత్మహత్య చేసుకున్న ఘటన నంద్యాల జిల్లా లో చోటుచేసుకుంది. జిల్లా లోని కొలిమిగుండ్ల మండలం గోర్వి మాను పల్లె గ్రామనికి చెందిన బలిజ మహేంద్ర (28) వాలంటీర్ గా పని చేస్తూ ఉండేవాడు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఉన్న వాలంటీర్ ఉద్యోగం పోయింది , దగ్గరలోని సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేసుకుంటు ఉన్న మహేంద్ర నేడు అప్పుల బాధ తాళలేక రైలు క్రింద తల పెట్టి ఆత్మహత్య కు పాల్పడ్డాడు.

# హరీష్ రావుపై పెట్టిన కేసును కొట్టివేసిన హైకోర్టు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుపై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన మ కేసును హైకోర్టు కొట్టివేసింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో హరీష్ రావుపై 2024 డిసెంబర్లో కేసు నమోదు అయింది. ఎలాంటి ఆధారాలు లేకుండా, కనీసం విచారణ కూడా చేయకుండా పోలీసులు ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారని, తనపై కుట్రపూరితంగా తప్పుడు కేసు నమోదు చేశారని హరీష్ రావు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసును కొట్టివేయాలని హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు కోర్టులో సాగిన సుదీర్ఘ వాదనల అనంతరం హైకోర్టు గురువారం తుదితీర్పును వెలువరించింది. హరీష్ రావుపై నమోదు చేసిన కేసులో ఎలాంటి ఆధారాలు లేని కారణంగా కేసును కొట్టివేస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతిపక్షాలపై కక్ష సాధించడానికి కేసులతో వేధించాలనుకునే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది ఒక గుణపాఠమని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసారు.

# రైతు పోలాలు ఎండిపోకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలి

**- నీటి కాల్వల వద్ద అవసరమైన చర్యలు కల్పించాలి**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి జిల్లాలో ఎస్సారెస్పీ క్రింద యాసంగి పంట పొలాలు సరఫరాకు అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటూ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష డీ- 83 కాల్వ క్రింద యాసంగి పంటకు నీటి విడుదల పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఎస్సారెస్పీ కాల్వ క్రింద యాసంగి పంట కింద 7 తడులలో 6 తడుల నీటిని ఇప్పటికే విడుదల చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతలు గణనీయం గా పెరిగిపోవడం, ఎస్సారెస్పీ నుంచి ఆశించిన స్థాయిలో నీరు విడుదల కాకపోవడం, ఎండ తీవ్రత వల్ల ఆవిరిలో కొంత నీరు నష్టపోవడం వంటి కారణాలవల్ల చివరి ఆయ కట్టు ప్రాంతాల్లో పంట పొలాల కు ఆశించిన స్థాయిలో నీరు అందడం లేదని అన్నారు.

ప్రస్తుతం మనకు అందుబాటు లో ఉన్న నీటి నిల్వలను జాగ్రత్తగా వినియోగించు కోవాలని, ఎస్సారెస్పీ కాల్వల పై ఎక్కడా నీటి వృథా కాకుం డా చర్యలు తీసుకోవాలని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారు లకు సూచించారు. కాల్వలపై అవసరమైన చోట తగు చర్యలు తీసుకుంటూ నీటిని విడుదల చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులను సంబంధిత అధికారులను తెలుసుకొని వారికి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, మంథని ఈ ఈ బాల రామయ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రి పై ఆక్టోపస్ మాక్ డ్రిల్

విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వరులు కొలువైన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఇంద్రకీలాద్రి పై భక్తుల భద్రత, ఆలయ పరిరక్షణ లో ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే ఏవిధంగా వ్యవహరించాలి అనే విషయం ప్రధానంగా తీసుకుని - ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆక్టోపస్ విభాగం అధికారులు బుధవారం అర్ధరాత్రి నుండి గురువారం తెల్లవారు జాము వరకు -ఇంద్రకీలాద్రి పై మాక్ డ్రిల్ నిర్వహించారు. అవాంచనీయ శక్తులు మెట్ల మార్గం నుండి ఇంద్రకీలాద్రి కి చేరుకున్నట్లు, ఆ సమాచారం ఆలయ అధికారులు, వన్ టౌన్ పోలీసులు నుండి అందుకున్న ఆక్టోపస్ విభాగం వారు ముందుగా జమ్మిదొడ్డి సమావేశం హాల్ లో దేవస్థానం, పోలీస్, రెవిన్యూ తదితర విభాగాల అధికారులతో చర్చించి, దేవస్థానం మ్యాప్ ప్రకారం యాక్షన్ ప్లాన్ రూపొందించి, ఇంద్రకీలాద్రి కి సాయుధ కమెండోలు చేరుకొని, సాహసవంతంగా దుండగుల వద్ద ఉన్న పేలుడు సామాగ్రి, ఆయుధాలు నిర్వీర్యం చేసి,వారిని అదుపులోకి తీసుకొని భక్తులను ఎలా రక్షించారు అనేది సీన్ క్రియేట్ చేసి, పరిష్కారం చూపించారు. ఇటువంటి పరిస్థితిలో ఆలయ సిబ్బంది, స్థానిక పోలీసులు,సెక్యూరిటీ, వైద్య సిబ్బంది,రెవిన్యూ సిబ్బంది ఎలా వ్యవహరించాలి అనేది వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ఆక్టోపస్ అడిషనల్ ఎస్పీ రాజారెడ్డి, ఆక్టోపస్ డీ ఎస్పీ తిరుపతయ్య ఆధ్వర్యంలో దేవస్థానం అధికారులు, వన్ టౌన్ పోలీసులు, రెవిన్యూ, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి.....

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**శాఖల సమన్వయంతో నిర్వాసితులకు న్యాయం చేస్తూ భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి**

**మున్నేరు రిటైనింగ్ వాల్ భూసేకరణ, నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మంప్రజాబలం ప్రతినిధి** మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు అవసరమైన భూ సేకరణతో పాటు, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి పోలేపల్లి వద్ద మున్నేరు పై జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు, రిటైనింగ్ వాల్ కొరకు భూసేకరణ పురోగతి, మున్నేరు భూ నిర్వాసితులకు ప్రభుత్వం ఇచ్చే స్థలం, మున్నేరు యాక్విడేట్ ను పరిశీలించారు. రోజువారి ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక చేసి, కార్యాచరణ చేయాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఏర్పాటు చేసుకొని, వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పరిస్థితులకు అనుగుణంగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల మ్యాప్ లను పరిశీలించి, వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది, అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్ లో నాణ్యత, నిర్మాణంలో మెటీరియల్, వాల్ క్యూరింగ్ విషయాలలో పాటించాల్సిన జాగ్రత్తలను కలెక్టర్ అధికారులకు, గుత్తేదారులకు వివరించారు. రిటైనింగ్ వాల్ ప్రక్కన మున్నేరు ఉన్నది అనే ఆనవాళ్ళు పోకుండా నిర్మాణంలో చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఎక్కువ మొత్తంలో వరద వచ్చిన కూడా ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ప్రవాహ సామర్థ్యం అంచనాతో శాస్త్రీయంగా నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. మున్నేరు వాల్ కు ఆనుకొని రోడ్డు, రోడ్డు ప్రక్కన డ్రైనేజీ కాలువ నిర్మిస్తున్నామని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూములు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూమిని ఇచ్చి, భూసేకరణ చేసేలా అధికారులు రైతులతో చర్చలు జరుపుతున్నారని అన్నారు. భూనిర్వాసితులకు అభివృద్ధి చేసిన భూములు ప్రత్యామ్నాయంగా అందించి త్వరగా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ పూర్తి చేస్తామని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి పనుల పురోగతిపై రోజువారి నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే ఉపయోగాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి సేకరించాల్సిన ప్రైవేట్ భూముల యజమానులతో చర్చించి సదరు భూములను వెంటనే స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ యం. వెంకటేశ్వర్లు, డి.ఇ. రమేష్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ఆర్.ఐ. క్రాంతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ హెడ్ ఇంజూరీ డే సందర్భంగా రెనే హాస్పిటల్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



“ప్రపంచ తల గాయాల అవగాహన దినం”ను పురస్కరించుకొని రెనే హాస్పిటల్, కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలో బైక్ ర్యాలీనీ నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరికీ రోడ్డు ప్రమాదాల వల్ల తలకు బలమైన గాయాలు కావడం వల్ల నేడు దేశంలో అనేక మంది ప్రాణాలు కోల్పోవడం లేదా శాశ్వత అంగ వైకల్యంతో నిండు జీవితాలు కోల్పోవడం జరుగుతోంది. కేవలం హెల్మెట్ ధరించడం ద్వారా తలకు ఎటువంటి గాయాలు కాకుండా ఉండొచ్చని ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియజేయాలని, ప్రతి ఒక్కరికీ హెల్మెట్ ధరించడం పట్ల అవగాహన పెంపొందించాలన్న ఒక సదుద్దేశ్యంతో ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ బైక్ ర్యాలికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ ఏసిపి వెంకట్ స్వామి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ బైక్ నడిపే ప్రతి క్షణం లేదా పిలియన్ రైడర్గా ప్రయాణించే సందర్భంలో విధిగా హెల్మెట్ ధరించాలని, మన కుటుంబం కోసమైనా ఆరోగ్యంగా జీవించాలని అన్నారు. ఈ బైక్ ర్యాలిని రెనే హాస్పిటల్ నుండి ప్రారంభించి ఈ ర్యాలీ మంచిర్యాల చౌరస్తా, గాంధీ రోడ్డు, రాజీవ్ చౌక్, టవర్ సర్కిల్, బస్ స్టాండ్ ద్వారా గీతా భవన్ వద్ద గల తెలంగాణా చౌక్ వద్దకు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ గౌస్ అలాం చేతుల మీదుగా సుమారు 200 మంది మున్సిపల్ కార్మికులు, అంబులెన్స్ డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది కి ఉచితంగా హెల్మెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపి గౌస్ అలాం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది తల గాయాల కారణంగా ప్రాణాలను కోల్పోతున్నారు. తల గాయాలు అనేవి కేవలం వ్యక్తిగత సమస్యలు కాదు... ఇవి కుటుంబాలను, సమాజాన్ని ప్రభావితం చేసే గొప్ప సమస్య అని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తప్పకుండా పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. రెనే హాస్పిటల్స్ అధినేత ప్రొఫెసర్ డా.బంగారి స్వామి మాట్లాడుతూ తన వైద్య వృత్తిలో చాలా వరకు ప్రమాదాలు జాగ్రత్తలు పాటించక పోవడం వల్లనే జరిగాయని, ఒక రోడ్ ప్రమాదం జరగడం వల్ల కేవలం ప్రత్యక్షంగా ఒక వ్యక్తి గాయపడడం లేక చనిపోవడం మాత్రమే జరుగుతోందని అందరు అనుకుంటారు అని కానీ ఒక కుటుంబం మొత్తం ప్రభావితం అవుతుందని చిన్న తనంలోనే తల్లితండ్రులను కోల్పోయే పరిస్థితి, సరైన సమయంలో కుటుంబానికి అంది వచ్చే వయసున్న సంతానాన్ని కోల్పోయే తల్లితండ్రులను తన కెరీర్ లో ఎంతో మందిని చూశానని అన్నారు. కేవలం వాహనం నడిపేవారే కాక వెనక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని, ఒక వేళ కార్ లో వెళితే తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. వాహనం అనేది సుఖవంతమైన ప్రయాణానికి మాత్రమే అని వేగమంతమైన ప్రయాణానికి కాదు అనే ఈ ఒక్క విషయం అందరు తప్పకుండా గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ ఇన్ఫర్టిలిటి స్పెషలిస్ట్ డా.బంగారి రజనీ ప్రియదర్శిని, వన్ టౌన్ సిఐ కోటేశ్, టూ టౌన్ సిఐ సృజన్ రెడ్డి, త్రీ టౌన్ సిఐ జాన్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ పర్స రమేష్ , రెనే హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, గుండె వైద్య నిపుణులు డా.దినకర్, సీనియర్ ఫీజీషియన్ డా.నిఖిల్ లక్ష్మణ్, డీన్ డా. మునీష్, డా.కృష్ణా రెడ్డి, డా. లతీశ్ రెడ్డి, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, ఇండియన్ యూత్ సెక్యూర్డ్ ఆర్గనైజేషన్ ప్రతినిధి ఘన్ శ్యామ్, సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు డా.బుర్ర మధుసూదన్ రెడ్డి, తెలంగాణా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ జనార్ధన్ రెడ్డి , తుమ్మల రమేష్ రెడ్డి, నాఖీ శేఖర్, లతో పాటు సుమారు 300 మంది హెల్మెట్ ధరించిన బైక్ రైడర్ పాల్గొన్ని నగర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

## మార్చి 22న ‘ఎర్త్ అవర్’ పాటించండి: గవర్నర్ అబ్దుల్ నజీర్

విజయవాడ, మార్చి 20: వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ (చిచిఈ) ఎర్త్ అవర్ గ్లోబల్ ఉద్యమంలో భాగంగా, మార్చి 22వ తేదీ శనివారం రాత్రి 8.30 గంటల నుండి 9.30 గంటల వరకు ఒక గంట పాటు అన్ని అనవసరమైన లైట్లను స్వచ్ఛందంగా ఆపివేసి ‘ఎర్త్ అవర్’ పాటించాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. చిచిఈ యొక్క ఎర్త్ అవర్ ప్రచారం ప్రపంచవ్యాప్తంగా ఒక గంట పాటు అనవసరమైన లైట్లను స్వచ్ఛందంగా ఆపివేయడం ద్వారా వాతావరణ పరిరక్షణ ఉద్యమంలో ప్రజలను ఏకం చేస్తూ, భవిష్యత్ తరాలకు మెరుగైన ప్రపంచాన్ని అందించడంలో సహాయపడుతుందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు.

# క్రీడలతో స్నేహ సంబంధాల మెరుగు పడతాయి

**మానసికోల్లాసానికి దోహదం**

**శరీర దారుడ్యానికి క్రీడలు ఎంతో అవసరం.**

**ప్రీమియర్ లీగ్ సీజన్ 2 పోటీలు ప్రారంభించిన ఎస్సైలు కిరణ్ కుమార్, సౌజన్య**



తాండూర్(క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడటంతో పాటు శరీర దారుడ్యానికి ఎంతో అవసరమని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్,మాదారం ఎస్సై సౌజన్యలు అన్నారు. గురువారం రోజున సర్కిల్ కార్యాలయం ఆవరణలోని క్రీడ ప్రాంగణంలో తాండూర్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 పోటీలను ప్రారంభించి అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. నేటి తరం యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మానసిక ఉల్లాసం కోసం ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని ఓడిన వారు నిరుత్సాహపడకుండా విజయం వైపుకు పయనించాలన్నారు.క్రీడ ప్రాంగణంలో అందరూ క్రీడాకారులు స్నేహితుల్లాగా కలిసిమెలిసి ఆటలను ప్రదర్శించుకోవలన్నారు.ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ముగింపు రోజున మొదటి బహుమతి 40000 నగదు తో పాటు మెమొంటో రెండవ బహుమతి 20వేల తో పాటు మెమొంటో అదేవిధంగా ఈ పోటీల్లో ప్రదర్శించిన క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులు కూడా అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మాసాడి శశివర్ధన్, మైదనీ అనిల్ ,శివ ,అనుదీప్ రాజు, సహన కిరణ్, శ్రీధర్ ,సల్మాన్ ఖాన్, ప్రమోద్, వెంకటస్వామి తోపాటు బిజెపి సీనియర్ నాయకులు చిలువేరి శేషగిరి లు పాల్గొన్నారు.



# నేటి నుంచి పది పరీక్షలు

## 35 కేంద్రాలు ఏర్పాటు

**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి -20 (ప్రజాబలం ప్రతినిధి)**జిల్లాలో ఈ నెల 21వ తేదీ (శుక్రవారం) నుంచి 04 ఏప్రిల్ 2025 వరకు పదోతరగతి పరీక్షలు నిర్వహించనున్నారు.పదోతరగతి లో 3051 బాలురులు, 3717 బాలికలు మొత్తం 6768 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వీటి నిర్వహణకు 36 పరీక్షా కేంద్రాలను, ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపర్డెంట్ ఒక డిపార్ట్మెంటల్ ఆఫీసర్ స్టేట్ లెవెల్ అబ్జర్వర్ ఫ్లయింగ్ వర్డ్ సిట్టింగ్ స్క్వేర్ లను నియమించడం జరిగిందని ఉ. 9.30 నుండి మ.12.30 వరకు పరీక్షలు జరుగుతాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

# చలో బీసీ జెఎసి ఆధ్వర్యంలో ఢిల్లీలో సత్యాగ్రహ దీక్ష...



**కూకట్పల్లి (ప్రజబలం) మార్చ్ 20 :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బీసీ బిల్లులను పార్లమెంటులోఆమోదించి తొమ్మిదవ షెడ్యూల్ చేర్చాలని, 2025, జాతీయ జనగణలో కుల గణ చేర్చాలని డిల్లి లో గాంధీగిరి బత్తుల సిద్దేశ్వర పటేల్, పర్వత సతీష్ కుమార్ పటేల్బీసీ సత్యాగ్రహ ఆమరణ దీక్ష మన దేశానికి స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు గడిచినా దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీ సమాజానికి స్వాతంత్ర ఫలాలు అందనే లేదు.కేవలం పదిహేను శాతం కు మించి అవకాశాలు పొందలేదు. దేశంలో ఇలాంటి పరిస్థితి ఉంటే దేశాన్ని గణతంత్ర దేశమని, ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశమని, నిజమైన స్వాతంత్ర దేశమని ఎలా చెప్పుకోగలం. దేశానికి స్వాతంత్రం రాకముందు బ్రిటిషోని పాలనలో1881 నుండి 1931 వరకు బీసీ కులాల జనాభా లెక్కలు జరిగినవి. దేశ స్వాతంత్రం కోసం బీసీ సమాజం ఎనలేని త్యాగాలు చేసింది.దేశానికి స్వాతంత్రం వచ్చాక బీసీ కులాల జనాభా లెక్కలు లేకుండా పోయినవి. లెక్కలు లేకపోవడంతో హక్కులు లేవు. హక్కులు లేకుండా ఆజాది లేదు. అదేవిధంగా సీమాంధ్ర పాలన నుండి విముక్తి కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం తెలంగాణ బీసీ సమాజం ఎనలేని త్యాగాలు చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ రాష్ట్రంలో కూడా బీసీ సమాజానికి అన్యాయమే మిగిలింది. అన్ని రంగాలలో తెలంగాణ బీసీ విద్యార్థి, నిరుద్యోగ, యువత తీవ్ర వివక్షత గురైంది. ఎంతో వేదన గురైంది. దీని వల్ల తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమం ఎగిసింది. ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో కులగణన నిర్వహించబడింది. రాజకీయ, విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణనపై తెలంగాణ బీసీ సమాజానికి అనేక అనుమానాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా జరిగే జనగణలో కులగనన చేర్చి లెక్కిస్తే నిజమైన లెక్క తేలుతుంది. అనుమానాలు నివృత్తి అవుతాయి. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బీసీ బిల్లులను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చితే తీవ్ర వివక్షతకు, వేదన గురవుతున్న తెలంగాణ బీసీ సమాజానికి మేలు జరుగుతుంది. అంతే కాదు దేశ వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ పెంపు విషయంలో సుప్రీంకోర్టు కోరుతున్న ఎంపరికల్ డాటా కూడా వస్తుంది. దీని వల్ల బీసీ రిజర్వేషన్ పెంపుకు అడ్డంకిగా ఉన్న 50% సీలింగ్ అధిగమించగలుగుతాం తద్వారా బీసీ సమాజం దేశంలో సరైన భాగస్వామ్యాన్ని పొందడం జరుగుతుంది. అప్పుడే ఈ దేశంలో నిజమయిన ప్రజాస్వామ్యం పరిడవిల్లుతుంది. గణతంత్ర దేశంగా నిలబడుతుంది. నిజమైన స్వాతంత్రాన్ని అనుభవిస్తుంది. దేశం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుంది.

కావున తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన

1) బీసీ బిల్లులను తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని

2) దేశవ్యాప్తంగా జరిగే జాతీయ జన గణనలో కులగణన చేర్చాలని, కేంద్ర ప్రభుత్వ పెద్దలను ఒప్పించడానికి గాందేయ మార్గంలో, బీసీ ఆజాది జేఏసీ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీ నగర వీధులలో గాంధీగిరి, జంతర్ మంతర్ వద్ద బత్తుల సిద్దేశ్వర పటేల్ పర్వత సతీష్ కుమార్ పటేల్ లు బీసీ సత్యాగ్రహ దీక్ష ఉద్యమ కార్యక్రమాలు తీసుకున్నాం. పై డిమాండు లను కేంద్ర ప్రభుత్వ పెద్దలచే ఒప్పించడానికి తరతమ స్థాయిలో కృషి జరపాలని తమరికి విజ్ఞప్తి చేస్తున్నాం.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

## - ప్రారంభించిన జిల్లా వైద్యాధికారిని



**అందోల్ నియోజక వర్గం ప్రతినిధి మార్చి 20, (ప్రజాబలం)** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నూతన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల పరిధిలోని, నేరేడు గుంట గ్రామంలో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, శ్రీమతి గాయత్రి, ప్రారంభించారు, నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, డాక్టర్ శంకర్ చౌహాన్ ను నియమించడం జరిగిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రారంభం చేయడం వల్ల, ప్రజలకు దూరప్రాంతాలకు వెళ్లకుండా సౌకర్యం ఏర్పడిందని అన్నారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో, జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, మక్త జగన్మోహన్ రెడ్డి, జిల్లా డిప్యూటీ వైద్యాధికారిని, సునంద, డాక్టర్ జి.సత్యనారాయణ, నేరడి గుంట మాజీ సర్పంచ్ మల్లప్ప చందులత, వివిధ పార్టీల నాయకులు, ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# సరికొత్త ఆలోచనలతో ముందడుగు వేయాలి

రాయచోటి, మార్చి 20: యువకులు సరికొత్త ఆలోచనలతో ముందడుగు వేస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని దీన్ డాక్టర్ శంకర్ నాయక్ సూచించారు గురువారం అన్నమయ్య జిల్లా రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల మేనేజ్మెంట్ విభాగపు సాయి సమన్వయ-2ఔ25 సదస్సుకు అపూర్వ స్పందన లభించింది.

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మేనేజ్మెంట్ విభాగపు ఆధ్వర్యంలో గురువారం నాడు, బిజినెస్ క్విజ్ ,ఆడ్ జాబ్, యంగ్ మేనేజర్ మరియు పేపర్ ప్రజెంటేషన్ వంటి అంశాలపై నిర్వహించిన సాయి సమన్వయ- 2కె25కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది.

ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ బి. శంకర్ నాయక్ ప్రొఫెసర్ అండ్ డీన్, విశ్వం ఇంజనీరింగ్ కళాశాల ,ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, మేనేజ్మెంట్ విభాగ అధిపతి డాక్టర్ కే .ఇంతియాజ్, వివిధ విభాగాధిపతులు,అధ్యాపకులు, విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ వ్యవస్థను పటిష్టపరిచి ఉత్పాదన పెంచడంలో మేనేజ్మెంట్ విభాగం కీలకమైనదని కాలేజీ స్థాయిలోనే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా వైవిధ్యమైన ఆలోచనలతో కొత్త ఆలోచనలకు మరియు ఆవిష్కరణలకు అవకాశం ఉంటుందని వివరించారు.

ఉత్పాదకరంగంలో భారతదేశం ప్రపంచ దేశాల పెట్టుబడుల స్వర్గధామంగా ఉందని, కావున ఈ రంగంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎక్కువ అని తెలియజేశారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కామర్స్, అకౌంటెన్సీ, బిజినెస్, బ్యాంకింగ్ మరియు మార్కెటింగ్ వంటి పలు విభాగాలలో మేనేజ్మెంట్ విద్యార్థుల పాత్ర కీలకమని వివరించారు. ప్రతి విద్యార్థి చదువుతున్న సమయంలో, వర్క్ షాప్ ,సెమినార్, క్విజ్ వంటి అంశాలలో పాల్గొని నైపుణ్యతను పెంచుకోవాలని సూచించారు. పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు అర్థమెటిక్, కమ్యూనికేషన్ స్కిల్స్, రీజనింగ్ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ కల్పిస్తున్నామని అర్హులైన విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగ భరోసా కల్పిస్తున్నామని వివరించారు. మేనేజ్మెంట్ విభాగాధిపతి ఇంతియాజ్ మాట్లాడుతూ కళాశాలలో డిజిటల్ లైబ్రరీ, బోధన మరియు పరిశోధన రంగంలో అనుభవిజ్ఞులైన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని కావున విద్యార్థినీ విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి రంగపు అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలియజేశారు .

ఈ కార్యక్రమానికి ఉమ్మడి చిత్తూరు కడప జిల్లాలోని యోగి వేమన విశ్వవిద్యాలయం, విశ్వం ఇంజనీరింగ్ కళాశాల, శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల, మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ మరియు అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలల నుండి సుమారు 92 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శంకర్ నాయక్ ను కళాశాల యజమాన్యం సన్మానించి జ్ఞాపికను బహుకరించారు.

వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రం మరియు జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఫిర్యాదు మేరకు గంగారం పెద్ద చెరువును సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



**శేరిలింగంపల్లి, ప్రజాబలం ప్రతినిధి మార్చి 20** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి పరిధి చందానగర్?లోని గంగారం పెద్ద చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. గంగారం పెద్ద చెరువు కబ్జాకు గురైందని హైడ్రాకు స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఫిర్యాదు చేయడంతో రంగనాథ్ ఆ ప్రాంతాన్ని సందర్శించారు. చెరువులో మట్టి నింపుతున్న ప్రాంతాలను పరిశీలించారు. చెరువులో మట్టి నింపుతున్న వారిపై ఇప్పటికే కేసులు పెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు అయ్యాక చెరువులో మట్టి నింపిన వారిపై తామే నేరుగా కేసులు పెడతామని వివరించారు.

గంగారం చెరువును పరిశీలించినా రు గంగారం చెరువుకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నామని రంగనాథ్ తెలిపారు. భూమి తమది అని చెబుతున్నవారు అన్ని పత్రాలతో హాజరు కావాలని ఆయన సూచించారు. మట్టి డంపింగ్?నకు అడ్డుకట్ట వేస్తామని ఆయన స్పష్టం చేశారు. గంగారం చెరువులో ఐదు ఎకరాలు కబ్జాకు గురైందని స్థానిక ఎమ్మెల్యే అరెకెపూడి గాంధీ ఇచ్చిన సమాచారం మేరకు గురువారం చెరువును పరిశీలించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే హైడ్రా పోలీస్ స్టేషన్? ఏర్పాటు కానుందని ఆయన వివరించారు. గంగారం చెరువు డంపింగ్? సమస్యకు పరిష్కారం చూపిస్తామని ఆయన తెలిపారు.

“చందానగర్?లో ఉన్న గంగారం చెరువును హైడ్రా అధికారుల బృందం సందర్శించడం జరిగింది. చెరువులో డంపింగ్ జరుగుతుందని దీనిని కట్టడి చేయలేకపోతున్నారనే దానిమీద మీడియాలో వచ్చిన నేపథ్యంలో ఈ ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే తో కూడా ఈ విషయమై మాట్లాడాను. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందనే విషయాన్ని తెలుసుకునేందుకు చెరువును సందర్శించడం జరిగింది. గతంలో డంపింగ్? చేస్తే 2023లో కేసులు పెట్టడం జరిగింది. ఈ మధ్య కూడా డంపింగ్ చేస్తున్నప్పుడు హైడ్రా సెక్యూరిటీ పట్టుకుని పోలీస్? స్టేషన్?లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ డంపింగ్? ఆపేందుకు త్వరలో ఏర్పాటు చేయబోయే హైడ్రా పోలీస్? స్టేషన్? పనిచేస్తుంది అని అన్నారు

# కో ఆర్డినేటర్లను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కృష్ణారావు

కోరుట్ల, దేశంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రలు చేయడానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ గా కత్తి వెంకటస్వామి, సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గ కో ఆర్డినేటర్ గా ఎండి. అవేజ్ లను నియమించింది.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం హైదరాబాద్ లోని కత్తి వెంకటస్వామి నివాసంలో ఇరువురుని ఘనంగా సన్మానించారు..

# పార్టీ పటిష్టతకై బయలుదేరిన కే.టీ.ఆర్



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 20 మార్చి 2025** భారత రాష్ట్ర సమితి అధిష్టాన నిర్ణయం మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో పార్టీ పటిష్టతకై రాష్ట్ర పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు బయలు దేరె సందర్భముగా మొదటి రోజూ సూర్యాపేట జిల్లాకు వెళుతున్న సమయంలో రాజేంద్ర నగర్ పార్టీ ఇన్చార్జి రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డి సూచన మేరకు గురువారం రోజున మణికొండ పరిధి లోని పుప్పాలగూడ నరసింహస్వామి ఆలయం వద్ద నుండి భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యములో కలసి కట్టుగా కధం తొక్కుతూ బయలుదేరి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్రాంగుడ రింగు రోడ్డు ఎక్సిట్ ఒకటి వద్ద తమ తమ కార్ లను కాన్వాయ్ లోని ఆర్డర్లో ముందుకు సాగిన కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, రూపా రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, ఉపేందర్నాథ్ రెడ్డి, సంగం శ్రీకాంత్, కీర్తి లత గౌడ్, మాల్యాద్రి నాయుడు, రాజేంద్ర ప్రసాద్, విజయ లక్ష్మి, గోరుకంఠి విఠల్, బండమీది మల్లేష్, బుద్దోలు బాబు, భాను చందర్, రామసుబ్బా రెడ్డి, సుమనళిని, సుమన్, బొడ్డు శ్రీధర్, షేక్ ఆరిఫ్, శ్రీనివాస్ చారి, రాజు, మౌనేష్, తిరుపతి, సాగర్, నరేష్, శేఖర్ తది తరులు.

# రోడ్డు ప్రమాదాల నివారణ కోసం చర్యలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 20:**రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా (డిఐజి) ఐపిఎస్, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ ల ఆదేశాల మేరకు మందమర్రి సర్కిల్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలైన బ్లాక్ స్పాట్లను బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అదేవిధంగా వాహనాల వేగాన్ని తగ్గించడం కోసం అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులను, రోడ్డు మధ్యలో లైటింగ్ వ్యవస్థ ఏర్పాటును గురించి, ప్రమాదాల నివారణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలను గురించి సంబంధిత అధికారులకు తెలిపేందుకు పరిశీలించినట్లు ఎసిపి తెలిపారు. అదేవిధంగా జాతీయ రహదారి దగ్గరలో గల గ్రామాల ప్రజలు రోడ్డును నిర్దేశిత ప్రదేశాలను మాత్రమే దాటాలని, రైతులు వారి యొక్క పశువులను రోడ్లపైకి విడిచిపెట్టరాదని ఈ సందర్భంగా సూచించారు. ఈ



కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ కాసర్ల శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్సై జి.రాజశేఖర్, మందమర్రి ఎస్సై ఎస్.రాజశేఖర్ లు పాల్గొన్నారు.

# దద్దరిల్లిన దండేపల్లి

### కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అంబరాన్ని అంటిన సంబరాలు

### బారి ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మార్చి 20 :** అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు,బీసీల రిజర్వేషన్ల పెంపు బిల్లు,రాజీవ్ యువ వికాసం పథకం,శాసనసభలో తీర్మానం చేసి ఆమోదం తెలిపినందుకు,రైతులకు పంట బోనస్ రూపాయలు ఇచ్చినందుకు మంచిర్యాల నియోజకవర్గం లో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేస్తున్న అనేక అభివృద్ధి కారులుక్రమలతో పాటు దండేపల్లి మండలం గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా మరియు కడెం ప్రాజెక్టు ద్వారా పుష్కలమైన సాగునీరు అందిస్తూ దండేపల్లి మండలాన్ని సస్య శామలంగ తీర్చిదిద్దుతున్నందుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార కి మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారికి ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు చేసుకోవడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ,సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి,భట్టి విక్రమార్క,ప్రేమ్ సాగర్ రావు,పేర్ల నినాదాలతో దండేపల్లి మండల కేంద్రం దద్దరిల్లింది.డప్పు వాయిద్యాలు, బ్యాండ్ మెలాలతో బాణాసంచ టపాకాయలు పెల్చుతు బారి ర్యాలీ తీసినారు.ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ తో అంబేద్కర్ విగ్రహం వరకు చేరి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసినారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాలు సువర్ణ అక్షరాలతో లిఖించదగినవని కొనియాడారు.భారత్ జూడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ,బీసీ రిజర్వేషన్ల పెంపు,కుల గణన,వంటి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అన్నారు.మంచిర్యాల నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోనే అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలబెట్టుటకు మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నిరంతరంగా శ్రమిస్తున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ శాఖ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి,మాజీ ఎంపిపి గడ్డం శ్రీనివాస్ మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్,ఎంపీటీసీలు ముత్యాల శ్రీనివాస్,తోట మోహన్,సీనియర్ నాయకుడు ముద్దసాని వేణు,ముత్తె వేంకటేష్,సత్తయ్య,చుంచు నగేష్,గడ్డం రామచందర్,ఆకుల దుర్గా ప్రసాద్,ఎంపీఎపార్టీ రైతులు యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 20:** మందమర్రి పట్టణంలో ఎమ్మెల్యే కాలనీ ప్రాంతానికి చెందిన అల్లకొండ కుమార్ అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో ఉందని తెలుసుకొని ఆ కుటుంబానికి గురువారం వారి ఇంటికి వెళ్లి ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం నిత్యవసర సరుకులు వారి కుటుంబానికి అందజేసారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు కాంపాటి మురళి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా మానవత్వంతో ఇలాంటి వారికి ఎంతో కొంత ఆర్థిక సహాయం చేయగలరని వారు కోరారు. ఇప్పటివరకు దాతల సహకారంతో ఎంతోమంది నిరుపేదలకు విద్యార్థులకు అనారోగ్యంతో బాధపడే వారికి ఎండాకాలంలో చలివేంద్రం మరియు అన్నదాన కార్యక్రమాలు చేయడం జరిగింది. ఆదరించు సేవా సమితి కి సహకరించిన ప్రతి ఒక్కరికి మేము ఋణపడి ఉంటామని వారికి సకల ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకుంటున్నాము.

ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు కాంపాటి మురళి, వరద రాబర్ట్, శ్రీపతి రమేష్, జోసెఫ్, పాల్గొన్నారు.

## ఏప్రిల్ 4న కరీంనగర్ బార్ అసోసియేషన్ ఎన్నికలు.

**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి** కరీంనగర్ బార్ అసోసియేషన్ 2025-2026 సం. నాకు గాను ఎన్నికలు ఏప్రిల్ 4న నిర్వహించాలని తెలంగాణ బార్ కౌన్సిల్ పేర్కొంటూ గురువారం ఉత్తర్వులు జారీ చేస్తూ ఎన్నికల నిర్వహణ కు అడాక్ కమిటీ నియమకం చేశారు. ఈ
ఆడాక్ కమిటీ లో సీనియర్ న్యాయవాదులు కాసుగంటి మాధవ రావు, పాక సజన్ కుమార్, ఉరుమెట్ల రాజేష్, కటకం శ్రవణ్ కుమార్ ఉన్నారని తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు కాసుగంటి లక్ష్మణ్ కుమార్ ఒక్క ప్రకటనలో తెలిపారు. అదే విధంగా ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఈనెల 21 న వాలిడ్ ఓటర్ లిస్టు, 22,26 తేదీలలో నామినేషన్లు, 27 స్క్రూనీ, 28 నామినేషన్ల ఉపసంహరణ, ఏప్రిల్ 4 ఎన్నికల పోలింగ్, అదే రోజు రిజల్ట్ ప్రకటన, 5 తేదిన కొత్తవారు ఛార్జ్ తీసుకోవాలని షెడ్యూల్ ను పాటించాలని బార్ కౌన్సిల్ సభ్యులు కాసుగంటి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

# కోకపేట పెరిక భవన్ నిర్మాణం కోసం సుద్దపల్లి సుధాకర్ ఐదు లక్షల విరాళం

### మొదటి విడతగా రెండు లక్షల అందచేత,ఇప్పుడు రెండో విడతగా మరో లక్ష రూపాయల చెక్

### మొత్తంగా మూడు లక్షల విరాళం అందించిన సుద్దపల్లి సుధాకర్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 20 :** శ్రీకల్ప సెల్యులోస్ ప్రొడక్ట్స్ అధినేత,హైదరాబాదులో స్థిరపడిన ఒంగోలు వాసి సుద్దపల్లి సుధాకర్ కోకపేట తెలంగాణ పెరిక కుల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల విరాళం ప్రకటించారు.ఇందులో మొదటి విడతగా రెండు లక్షల రూపాయలను గతంలో పెరిక సంఘం నాయకులకు అందించగా,రెండో విడత మరో లక్ష రూపాయలు గురువారం భవన నిర్మాణ కమిటీ చైర్మన్ ఘటిక విజయ్ కుమార్ కు అందించారు.కోకాపేటలో పెరిక కుల ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం కుల సంఘం నాయకులు, భవన నిర్మాణ కమిటీ సభ్యులు పడుతున్న కృషిని అభినందించారు.తన వంతుగా విరాళం ఇవ్వడంతో పాటు తన మిత్రులతో కూడా మరిన్ని విరాళాలు ఇప్పిస్తానని సుధాకర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి దొంగరి మనోహర్,కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు అందె శ్రీనివాస్, విద్యార్థి వసతి గృహం ప్రధాన కార్యదర్శి అచ్చ రఘు కుమార్,రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిని పరమేష్ తదితరులు పాల్గొన్నారు.సుధాకర్ కి పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్దా లింగయ్య,ఆత్మగౌరవ భవన కమిటీ చైర్మన్ గటిక విజయ్ కుమార్ వారి కార్యవర్గాలు కృతజ్ఞతలు తెలిపారు.సుధాకర్ తో విరాళం ఇప్పించే విషయంలో చొరవ చూపిన పెరిక కుల పరపతి సంఘం అధ్యక్షులు అందే శ్రీనివాస్ కి సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

# సదరన్ ట్రావెల్స్ ప్రయాణికులందరికీ ఉచితంగా "త్రివేణి సంగమ జలం"




**ఛార్మీనార్ ప్రజాబలం ప్రతినిధి:**భారతదేశంలోని ప్రముఖ ప్రఖ్యాతి చెందిన ట్రావెల్ సంస్థ అయిన సదరన్ ట్రావెల్స్, 2025 మహా కుంభ్మేళాలో భక్తుల అఖండ భక్తికి ప్రతిస్పందనగా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కృతజ్ఞతా సూచకంగా, సదరన్ ట్రావెల్స్ భక్తులందరికీ మరియు ప్రయాణికులందరికీ ఉచితంగా "త్రివేణి సంగమ జలం" అందిస్తునారు.

గంగా, యమునా మరియు సరస్వతి నదుల పవిత్ర సంగమం వద్ద జరిగిన మహా కుంభ్మేళాకి దేశవ్యాప్తంగా 66 కోట్ల మంది యాత్రికులు అపూర్వంగా హాజరయ్యారు. ఈ భక్తుల ఆధ్యాత్మిక అనుభవాలను మెరుగుపరచడానికి, సదరన్ ట్రావెల్స్ ప్రతి ఇంటికి పవిత్ర త్రివేణి సంగమం యొక్క ఆశీర్వాదాలను తీసుకురావడానికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది.

"ఈ పవిత్ర కార్యక్రమంలో సదరన్ ట్రావెల్స్ పై భక్తులు చూపిన అపారమైన ప్రేమ మరియు నమ్మకం మాకు చాలా గర్వకారణం. మహా కుంభ్మేళాకు విచ్చేసిన అనేక మంది యాత్రికులకు సేవ చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది. మహా కుంభ్మేళా అనేది కోట్లాది మందికి జీవితంలో ఒకసారి జరిగే అనుభవం మరియు దాని ఆధ్యాత్మిక సారాన్ని అందరికీ అందించాలని మేము కోరుకుంటున్నాము. అందరికీ త్రివేణి సంగమ జలాన్ని అందించడం ద్వారా, ఈ గౌరవనీయమైన కార్యక్రమం యొక్క పవిత్రత మరియు దైవిక ఆశీర్వాదాలను పంచుకోవాలని మేము కొరుకుంటున్నాము."

సదరన్ ట్రావెల్స్ 2025 మహా కుంభ్మేళాను ఆదర్శప్రాయమైన ఏర్పాట్లు మరియు సజావుగా అమలు చేసినందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. యాత్రికుల సౌకర్యం మరియు భద్రతను నిర్ధారించడంలో రాష్ట్ర పరిపాలన యొక్క అంకితభావం ప్రశంసనీయం, ఈ గొప్ప కార్యక్రమాన్ని సందర్శకులందరికీ ఆధ్యాత్మికంగా సుసంపన్నం చేసి చక్కగా నిర్వహించారు.

ఈ కార్యక్రమం ఇప్పటికే అనేక ప్రపంచ రికార్డులను సృష్టించింది వాటిలో ప్రపంచంలోనే అతిపెద్ద సామూహిక స్నాన కార్యక్రమం, సుదీర్ఘమైన నిరంతర ప్రార్థన, సమర్పణ మరియు అతిపెద్ద కమ్యూనిటీ భోజన సేవతో సహా పలు ప్రపంచ రికార్డులను నెలకొల్పింది. సదరన్ ట్రావెల్స్ ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో భాగమైనందుకు గర్వంగా ఉంది, దాని విజయానికి మరియు అంతర్జాతీయ గుర్తింపుకు దోహదపడింది.

పవిత్రమైన "త్రివేణి సంగమ జలం"ను స్వీకరించాలనుకునే భక్తులు మరియు ప్రయాణికులు సదరన్ ట్రావెల్స్ వెబ్సైట్ (www.southerntravels.com) ద్వారా చేరుకోవచ్చు లేదా దేశవ్యాప్తంగా ఉన్న అన్నీ సదరన్ ట్రావెల్స్ బ్రాంచి కార్యాలయాలను సందర్శించగలరు.
%PH No: 98480 23236

# పదవ తరగతి పరీక్షలకు అన్నీ ఏర్పాట్లు పూర్తి

## ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేసినం

## మండల విద్యాధికారి బన్నాజీ



**వేములవాడ మార్చి - 20 (ప్రజాబలం న్యూస్)** వేములవాడ పట్టణంలోని శుక్రవారం నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాధికారి బన్నాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, అందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హంసిని హై స్కూల్, గౌతమ్ మోడల్ స్కూల్, కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్, శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని మొత్తం మండల కేంద్రాల్లో 1243 విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని ఇట్టి పరీక్షలు ఈనెల 21 తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి 12.30 నిమిషాల వరకు జరుగుతుందని. విద్యార్థులకు 5 నిమిషాలు గ్రేస్ పీరియడ్ ఉంటుందని అనగా ఆఖరి సమయం 9.35 నిమిషాలకు తప్పకుండా హాజరు కావాలని లేని పక్షంలో పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడదని తెలిపారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోని హాల్ టికెట్,బ్లూ బ్లాక్ పెన్, లాంగ్ స్కేల్ తమ వెంట తెచ్చుకోవాలని నిర్ణీత సమయం పాటించాలని అన్నారు. అలాగే ఆరు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసామని విద్యార్థులకు త్రాగునీరు వసతుల యొక్క సదుపాయాలు ఎలా ఉన్నాయని తనిఖీ చేశామని అలాగే పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు లో ఉంటుందని విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు వ్రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాలలో చీఫ్ సూపరింటెంట్ బుర సదానందం, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ లక్ష్మణ్ ,పట్టణ సిఆర్పి ఆకుల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



# జిల్లాలోని మారుమూల ప్రాంతాల గ్రామ ప్రజలు మిషన్ భగీరథ నీటిని త్రాగాలి: జిల్లా పాలనాధికారి రాజర్షి షా.



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** తేది:20.03.2025 అదిలాబాద్ జిల్లా గురువారం తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన 'మిషన్ భగీరథ' నీరు ప్రతి గ్రామానికి అందుబాటులో ఉంది. అదిలాబాద్ జిల్లా గ్రామస్తులు కూడా ఈ నీటిని సురక్షితంగా త్రాగవచ్చని, దీని ద్వారా వేసవిలో నీటి సమస్యలు రాకుండా ఉంటాయని అన్నారు.

ఖండాల, గ్రామస్తులు, సుంగాపూర్ గోండు గూడ, లంబాడి తాండ , కొలాంగుడ గ్రామాలను అధికారులు నీటి సమస్య పై సందర్శించడం జరుగుతున్నదని, ఖండాల గ్రామస్తులు, సుంగాపూర్ గోండు గూడ గ్రామంలో సుమారు 70 కుటుంబాలు , కొలంగూడ గ్రామంలో సుమారు 48 కుటుంబాలు లంబాడి తాండ గ్రామంలో సుమారు 112 కుటుంబాలు నివసిస్తున్నాయిఈ గ్రామాలలో మిషన్ భగీరథ నీరు వస్తుంది కానీ గ్రామస్తులు నీరు త్రాగడానికి నిరాకరించడం తో ఎక్కడో సుదూర దూరంలో ఉన్న చేతి పంపు, బావుల నుండి నీరు తెచ్చుకుంటున్నారని తెలిపారు.గ్రామస్తులు మిషన్ భగీరథ నీరు త్రాగడం వల్ల ఎలాంటి ఇబ్బందులూ తలెత్తవని, మిషన్ భగీరథ నీరు త్రాగడం వల్ల గ్రామాల్లో నీటి సమస్య ఉండదన్నారు.అలాగే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల బావులు, చేతి పంపులలో నీరింకిపోవడం లాంటివి జరిగితే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని, ట్యాంకర్ల తో నీటిని సరఫరా చేయడం జరుగుతుందనీ అన్నారు.

# విపత్తు సంబవించినప్పుడు స్థానికంగా ఉండే యువత, అధికారులు స్పందించి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అందించే శిక్షణాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు.



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** కలెక్టరేట్ తరపున ఆపదమిత్ర పేరుతో టీటీడీసీలో ఈనెల 17 నుంచి 29వ తేది వరకు నిర్వహిస్తున్న శిక్షణను కలెక్టర్ గురువారం సందర్శించారు. శిక్షణకు వస్తున్న గ్రామ, మండల స్థాయి అధికారులతో పాటు యువకులతో మాట్లాడారు. శిక్షణ అందిస్తున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన శిక్షణను అందించాలని సూచించారు. వారం రోజుల పాటు ఆయా శాఖల అధికారులు విపత్తు సమయంలో అనుసరించే విదానాలు, ప్రాణాలు ఎలా కాపాడాలో వివరించారు. ఈ కార్యక్రమలో డీఆర్డీఓ రాథోడ్ రవీందర్, డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, వైద్యులు డాక్టర్ హరీష్, యు.స్వామి, సిబ్బంది ప్రభాకర్స్వామి, మహేందర్ తదితరులున్నారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ... విపత్తు సమయంలో సహాయక చర్యలు చేపట్టేందుకు ఎన్డీఆర్ఎఫ్ రావడానికి సమయం పడుతుందన్నారు. ఆ సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా స్థానికంగా ఉండే వారికి ఎంపిక చేసి శిక్షణ అందిస్తున్నామన్నారు. పంచాయతీరాజ్, ఇరిగేషన్, రెవెన్యూ, సివిల్ సప్లయి, పంచాయతీ కార్యదర్శులు, యువకులు నిత్యం వంద మందికి 17 నుంచి 29వ తేది వరకు వారం రోజుల పాటు భోజన సదుపాయంతో శిక్షణ ఇస్తున్నామన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో విపత్తులు సంబవించిన సమయంలో వినియోగించాలన్నారు. అదే విధంగా ఎండ కాలం ప్రారంభమైన నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా ఏ విధంగా చర్యలు తీసుకోవాలో ప్రజలకు తెలియజేయాలన్నారు. అగ్ని ప్రమాదలపై ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు అవగాహన కల్పించాలన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అనే మూడు అంశాలు మా నినాదం...సత్యం శ్రీరంగం

## ప్రజా ప్రభుత్వం బడ్జెట్ లో పేదల సంక్షేమానికి పెద్దపీట...




**కూకట్పల్లి (ప్రజబలం) మార్చ్ 20:** ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 2025 - 2026 ప్రజారంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కని, సహచర మంత్రివర్గ మండలిని అభినందిస్తూ గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధులు డా.సత్యం శ్రీరంగం, రవళి రెడ్డి. అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ రూ.3,04,965 కోట్లతో రాష్టాభివృద్ధి, పేదల సంక్షేమాన్ని సమన్వయం చేసుకుని రూపొందించిన బడ్జెట్ గా ఉన్నదని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంకు రూ.1,143 కోట్లు కేటాయించగా,గ్యాస్ సిలీండర్ రాయితీకి రూ.723 కోట్లు కేటాయించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంకు రూ.600 కోట్లు, విద్యుత్ రాయితీకి రూ 11,500 కోట్లు, రాజీవ్ యువ వికాసం పథకంకు రూ.6వేల కోట్లును బడ్జెట్లో కేటాయింపులు చేశారన్నారు. రూ.2 లక్షలలోపు రైతురుణాలు మాఫీ చేశామని, 25.35 లక్షల మంది రైతులకు 20,616 కోట్లు మాఫీ జరిగిందన్నారు. వ్యవసాయ చరిత్రలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం గొప్ప మైలు రాయిగా నిలిచిందన్నారు. విద్య, వైద్యం సంక్షేమానికి అధిక నిధులు కేటాయించి ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అన్నారు. ఎస్సీ సంక్షేమం కోసం రూ.40,232 కోట్లు, ఎస్టీ సంక్షేమం కోసం రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమం కోసం రూ.11,405కోట్లు, మైనారిటీ సంక్షేమం కోసం రూ.3,591 కోట్లు దాదాపు 72,397 కోట్లు కేటయించడం హర్షణీయమన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, పశు సంవర్ధక ప్రాముఖ్యత కల్పించారన్నారు. సబ్బండ వర్గాలకు అండగా ప్రజాప్రభుత్వం ఉంటుందని మరోసారి రుజువుఅయ్యిందని అన్నారు. మహిళా, శిశు సంక్షేమం కోసం రూ.2,862 కోట్లు కేటాయించడం జరిగిందని, పేదల దీర్ఘకాలిక, శాశ్వత ప్రయోజనాలు లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేసినట్టు అన్నారు. గత ప్రభుత్వం మహిళా సంక్షేమానికి వివక్ష చూపితే ఈ ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి, వారి ఆర్థికాభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించడం సంతోషదాయకం అన్నారు. కేటీఆర్..హరీష్ అవాకులు చెవాకులు ప్రజలు గమనిస్తున్నారన్నారు అని అన్నారు. గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ పార్టీ ప్రసంగం అన్నారు. గవర్నర్ ప్రసంగం ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ లైన్ లోనే మాట్లాడతారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి మీరు మంత్రిగా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పలుకులే గవర్నర్ పలుకుతారాని చిన్న విచక్షణ జ్ఞానం లేకుండా పోయిందన్నారు. మీరు చేసిన దరిద్రపు పాలనలో చేసిన అప్పులకే 15 నెలల్లోనే 90 వేల కోట్లు పోయిందన్నారు. మీ హయాంలో ఏ వర్గంకు న్యాయం చేసారు, అన్ని వర్గాలను మోసం చేసారని అన్నారు, అనేక పాఠశాలలు మూసి వేశారు, విద్యార్థులను మోసం చేసారు, విద్య రంగాన్ని భ్రష్టు పట్టించారు. ప్రజా ప్రభుత్వంలో 58 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం 11 వేల కోట్లతో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగం భృతి, ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా ఐదు సంవత్సరాలు నట్టేటా ముంచారు. నిరుద్యోగులు ఇప్పుడు ప్రజాప్రభుత్వంలో పండుగ చేసుకుంటున్నారని, దాదాపు 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. నిరుద్యోగులు న్యాయం చేకూర్చే విధంగా ప్రతి నోటిఫికేషన్ ను పకడ్బందీగా, ప్రణళికబద్దంగా ఉద్యోగాలు కల్పిస్తున్నాము అన్నారు. ఈ బడ్జెట్ లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన ఆరు గ్యారంటీలకు పెద్దపీట వేశారన్నారు. అబద్దపు విమర్శలను తిప్పి కొడుతూ వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం మా బాధ్యత. అభివృద్ధి, సంక్షేమం,సుపరిపాలన అనే మూడు అంశాలు మా నినాదం అని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2050 అనే ప్రణాళికతో సీఎం పాలనను ముందుకు నడిపిస్తున్నారు. నేడు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరిణామం 200 బిలియన్ డాలర్లు. రాబోయే ఐదేళ్లలో ఐదు రెట్లు అభివృద్ధి చేసి 1000 బిలియన్ డాలర్లు ఉండేలా కార్యాచరణ ఉంటుందన్నారు.

# మోసాలకు పాల్పడిన నిన్ను.. మోసగాడు మాధవరం కృష్ణారావు అని ఎందుకు అనకూడదు..

## కూకట్పల్లి కాంగ్రెస్ ఏ బ్లాకు ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి సూటి ప్రశ్న




**కూకట్పల్లి (ప్రజబలం) మార్చ్ 20:** ఎన్నికల సమయంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తానని చెప్పి మోసం చేసింది నీవు కాదా వంద పడకల ఆసుపత్రి కట్టిస్తానని చెప్పి మోసం చేసింది నీవు కాదా ప్రభుత్వ జూనియర్ కాలేజీ నిర్మిస్తానని చెప్పి నమ్మించి మోసం చేసింది నీవు కాదా మూతబడిన ఐడిపిఎల్ ఫ్యాక్టరీలోకి దౌర్జన్యంగా వెళ్లి గుడిసెలు వేసుకుందామని చెప్పి నమ్మించి మోసం చేసింది నీవు కాదా అమాయక ప్రజలు నీవు చెప్పిన మోసపూరితమైన మాటలు నమ్మి, ఓట్లేసి నిన్ను గెలిపించారు, ఇప్పుడు మోసపోయారు. నీ మాటలు నమ్మే కదా ఓట్లు వేసి నిన్ను బలంగా గెలిపించారు. ఇప్పుడు వీళ్లందరి పరిస్థితి ఏంది. వీళ్ళందర్నీ నువ్వు మోసగించినట్లే కదా ఇన్ని మోసాలకు పాల్పడిన నిన్ను మోసగాడు మాధవరం కృష్ణారావు అని ఎందుకు పిలవరాదు అంటూ కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పై తీవ్రంగా ఆగ్రహించారు. గురువారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నీవు పట్టుమని ఒక గంట సేపు నీ కార్యాలయంలో కూర్చున్నావా అటు పేద ప్రజలు నివసించే మురికివాడల ప్రాంతాల్లోకి వెళ్లి పట్టమని ఒక గంట పాటు వారి సమస్యలు తెలుసుకున్నావా అని ఎద్దేవా చేశారు. గత కొన్ని ఏళ్ల క్రితం మాజీ కౌన్సిలర్ గా ఉన్నప్పుడు నీ ఆర్థిక స్థితిగతుల స్థాయి ఏమిటి ప్రస్తుతం ఇప్పుడు మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచిన నీ ఆర్థిక స్థితిగతుల స్థాయి ఏమిటో ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ అధికారులకు, ఈడి అధికారులకు మాత్రమే తెలుసునని అన్నారు. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక కార్యకర్తలు, నియోజకవర్గం కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలు ఎవరొచ్చినా వారందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ఆదరిస్తూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని అన్నారు. ప్రతిరోజు ఉదయం ఒక అర్ధగంట ఉంటే చాలు, ఆ తర్వాత నువ్వు ఎక్కడ వెళ్తావో, ఏం చేస్తావో ఎవరికీ తెలియదు, కేవలం నీకు, నీ అనుచరులకు మాత్రమే తెలుసు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, కూకట్పల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మల్లిగారి లక్ష్మయ్య, కూకట్పల్లి నియోజకవర్గం ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ మధుమోహన్, గజానంద్, జెల్లా శివా, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ స్టేడియం పేరు మార్పు వైకాపా అందోళన

విశాఖపట్నం వైజాగ్ క్రికెట్ స్టేడియానికి వైఎస్ఆర్ పేరును తొలగించడం పట్ల వైసీపీ నేతలు ఆందోళనలకు పిలుపుని చ్చారు.దీంతో అప్రమత్తమైన పోలీసులు కొందరు వైసీపీ నేతలను హౌజ్ అరెస్ట్ చేశారు. అంతేగాక ఆందోళనలో పాల్గొనేందుకు వస్తు న్న మరికొందరిని అరెస్ట్ చేశారు. ఈ ఆందోళనలో భాగంగా వైసీపీ నాయ కులు, కార్యకర్తలు మధురవాడ లోని ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వద్దకు చేరుకొని, వైఎస్ఆర్ విగ్రహం ముందు నిరసనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా వైజాగ్ క్రికెట్ స్టేడియానికి తొలగించిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును తిరిగి పునరుద్దరించాలని వైసీపీ శ్రేణులు డిమాండ్ చేస్తున్నారు. అంతేగాక వైఎస్ఆర్ పేరు తిరిగి పెట్టకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరిస్తు న్నారు.

# జాతీయ స్వదేశీ భూషణ్ అవార్డుకు ఎంపికైన జామి ప్రసాద్ రావు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 20:** మంచిర్యాల జిల్లా మందమర్రి సింగరేణి ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న జామి ప్రసాదరావు హిందీ బోధన ఉపాధ్యాయులుగా సేవలు అందిస్తూనే హిందీలో రచించబడిన వందలాది రచనలకు గుర్తింపుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ లకావత్ సిల్మా నాయక్ ఉపాధ్యాయ వృత్తితో పాటు సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ప్రధాన సలహాదారుగా వ్యవహరిస్తూ పర్యావరణ పరిరక్షణ జల సంరక్షణ సహజ వనరుల సంరక్షణ ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంతున్న ఆయన చేస్తున్న కృషిని గుర్తించి సమాజ సేవలకు గుర్తింపుగా స్వదేశీ భూషణ్ అవార్డు 2025 కు ఎంపిక కావడం హర్షణీయం. ఈ సందర్భంగా వారికి ఉత్తరప్రదేశ్ లోని పవిత్ర భూక్షేత్ర ప్రాంతం అయోధ్యలో ఏప్రిల్ ఒకటి నుండి 5వ తారీఖు వరకు జరిగే అంతర్జాతీయ సదస్సులో ఈ స్వదేశీ భూషణ్ 2025 అంతర్జాతీయ అవార్డును తెలంగాణ రాష్ట్రానికి చెందిన జామి ప్రసాదరావు కు, డాక్టర్ లకావత్ సిల్మా నాయక్ కు, డాక్టర్ టి సురేందర్ కు అందజేయనున్నట్లు స్వదేశీ సంస్థాన్ ఇండియా వ్యవస్థాపకులు ఎస్ బి సాగర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# యాసంగి సీజన్ లో ధాన్యం కొనుగోలు చేసేందుకు పకడ్బందీ చర్యలు:అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

**2 లక్షల 50 వేలమెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా**

**కోనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన**

**టోకేన్ పద్దతి ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకుని రావాలి**

**ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన అదనపు కలెక్టర్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి-20: (ప్రజాబలం ప్రతినిధి)** జిల్లాలో యాసంగి మార్కెటింగ్ సీజన్ 2024-25 లో పండిన నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ తన చాంబర్ లో యాసంగి మార్కెటింగ్ సీజన్ 2024-25 ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.వరి కోతల వివరాలు, గన్ని సంచుల లభ్యత , వరి సాగు విస్తీర్ణం, రైతుల సంఖ్య, పంట దిగుబడి, వాటిని ఏ రైస్ మిల్లులకు పంపుట మొదలగు వివరాలను కొనుగోలు కేంద్రాల వారిగా అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ, జిల్లాలో 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందనే అంచనా ఉందని, వీటి కొనుగోలుకు అవసరమైన కొనుగోలు కేంద్రాల తుది జాబితా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.యాసంగి ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ మాసం ఎంత ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందో మండలాల వారిగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. హార్వెస్టర్లతో సమావేశం నిర్వహించి టోకెన్ పద్ధతి ప్రకారం క్రమ పద్ధతిలో పంట కోతలు జరిగి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రస్తుత యాసంగి కొనుగోలు సీజన్ లో వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల కేంద్రాలను తగ్గించి వాటి స్థానంలో ఐకేపి కేంద్రాలు ఎక్కువ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆకస్మిక వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.జిల్లాలో అందుబాటులో ఉన్న ఎలక్ట్రానిక్ వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు ,ప్యాడి క్లీనర్లు , టార్పాలిన్ లు కొనుగోలు కేంద్రాలకు ఎన్ని అందిస్తున్నారు పూర్తి వివరాలు నివేదిక అందజేయాలని పౌరసరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ యంత్రాలను పరీక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను కట్టుదిట్టంగా పరిశీలించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలు లేదని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందజేయాలని తెలిపారు.ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లై అధికారి రజిత, డిసిఎస్ఓ వసంత లక్ష్మి, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



**ఎల్.బీ.నగర్ ప్రజాబలం ప్రతినిధి:** బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతున్న చైతన్యపురి డివిజన్ లోని గణేష్ పురి కాలనీ నివాసి మిలన్ కు రూ. 2.25 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓసి మంజూరు చేయబడింది మరియు ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా అందజేసిన లేఖ... ఈ కార్యక్రమంలో శరత్ చంద్ర బొగ్గారపు పాల్గోన్నారు.

# ఘనంగా ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు బిజిగిరి షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 20** హుజురాబాద్ మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు ముస్లిం నేతలు ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గాలో ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు ఎండి నసీరుద్దీన్ మాట్లాడుతూ ఈటల రాజేందర్ హుజూరాబాద్ నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలంగాణ రాష్ట్రంలోనే హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధిలో ముందుంది అన్నారు. ఈటల రాజేందర్ ఎమ్మెల్యేగా హుజురాబాద్ నియోజకవర్గం లో ప్రతి పేదవానికి ఏదోరకంగా సహాయం అందించాలని ఆయన పేర్కొన్నారు ఈటల రాజేందర్ మల్కాజిగిరి ఎంపీగా గెలిచినప్పటికీ హుజురాబాద్ అంటే ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నాడని హుజురాబాద్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ఈటలతోనే సాధ్యమని అన్నారు ఈటల రాజేందర్ మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకొని ఉన్నత పదవులు వచ్చేలా చూడాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ పాషా,మహమ్మద్ యాకూబ్ తదితరులున్నారు.

# ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి సేవ చేయాలి జిల్లా పాలనాధికారి రాజర్షి షా





**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని, వాటిని సాధించి సమాజానికి సేవ చేయాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అన్నారు. జైనథ్ ఆదర్శ పాఠశాలలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన నీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశయాల మేరకు పట్టుదలతో కృషిచేసి వాటిని సాధించాలని తెలిపారు. పది సంవత్సరాల నిడివి లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని, కానీ ఎట్టి పరిస్థితుల్లో మానసికంగా ఒత్తిడికి గురి కావద్దని చెప్పారు. ఉపాధ్యాయులు జట్టు స్ఫూర్తితో పనిచేసి, విషయాలను వివరిస్తూ వారిలో జిజ్ఞాసను నెలకొల్పాలని సూచించారు. జిల్లా విద్యాధికారి ప్రణీత మాట్లాడుతూ పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణ, ఎంపీడీవో రవీందర్ నాథ్, ఆరోగ్య పాఠశాల జిల్లా సమన్వయకర్త అజయ్, ప్రిన్సిపల్ లుందే రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మార్చి 20 :** ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడంతో పాటు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచి నూతన మెనూ అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నూతన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, వంట సమయంలో తాజా కూరగాయలు,నాణ్యమైన సరుకులను వినియోగించాలని తెలిపారు. వంటశాల, మూత్రశాలలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు.అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పరిసరాలను పరిశీలించారు.పిల్లల శారీరక,మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, సమయానుసారం పిల్లల ఎత్తు,బరువు పరీక్షించాలని,పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని,పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు.అనంతరం 30 పకడల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు.పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్లోని ఈకేఏఎం కన్వెన్షన్ హాల్లో అగ్ని ప్రమాదం

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న ఈకేఏఎం కన్వెన్షన్ హాల్లో అగ్నిప్రమాదం. జరిగింది. మంటల ధాటికి పోగలు ఆకాశాన్ని అంటాయి. స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. అగ్ని మాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేసారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com